


TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 149 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 29 సెప్టెంబర్ 2026 | వెల : 4/-


# సర్ పేరుతో కేంద్రం కుట్ర

- ఇప్పుడు గుజరాత్ వర్సెస్ దేశం: రేవంత్ రెడ్డి
- కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు
- ఇది నార్త్ వర్సెస్ సౌత్ కాదు, గుజరాత్ వర్సెస్ దేశం అని వ్యాఖ్య
- ఓటర్ల జాబితా నుంచి 13 కోట్ల ఓట్లు తొలగించారని ఆరోపణ
- రాహుల్ గాంధీని కలిశాకే కాంగ్రెస్‌లో చేరా
- తెలంగాణ అభివృద్ధికి మోదీ సర్కార్ సహకరించడం లేదని విమర్శ
- తెలంగాణ రాజకీయాల్లో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదు
- రాష్ట్రంలో కాంగ్రెస్‌దే ఏకపక్ష ఆధిపత్యం



న్యూఢిల్లీ

అసెంబ్లీ కంటే జైలుకే ఎక్కువ సార్లు వెళ్లానంటూ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ వేదికగా జరిగిన 'ప్రతిదిన్ కాంక్లేవ్'లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. 'ఇండియాస్ నెక్స్ట్ చాప్టర్' అనే అంశంపై ప్రసంగించిన ఆయన తన రాజకీయ ప్రయాణం, విద్యార్థి రాజకీయాలు, జాతీయ రాజకీయాలపై అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సంచలన ఆరోపణలు చేశారు. ప్రస్తుతం దేశంలో ఉత్తర, దక్షిణ భారత్ మధ్య కాకుండా, 'గుజరాత్ వర్సెస్ దేశం' అన్నట్లుగా పరిస్థితులు నెలకొన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. అసోంకు చెందిన 'ప్రతిదిన్' దినపత్రిక "భారత్ తదుపరి అధ్యాయం" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏమాత్రం సహకరించడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) టెండర్లకు కేంద్రం ఉద్దేశపూర్వకంగానే - మిగతా3లో

## 'సర్' వివాదం
## సీఈసీ రాజీనామాకు ఖర్గే డిమాండ్.. ప్రతిపక్షంపై నడ్డా ఫైర్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు
- ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాల విమర్శలు
- ఖర్గే వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన కేంద్ర మంత్రి జేపీ నడ్డా





## నేపాల్‌లో జలవిలయం..

- 6 సెకన్లలో కళ్లముందే కుప్పకూలి నదిలో కలిసిపోయిన భారీ కొండ
- ఈ ఘోర విపత్తుకు సంబంధించిన వీడియోలు వైరల్ అయ్యాయి
- వరదలు, కొండచరియల వల్ల 24 మంది మృతి, పలువురు గల్లంతు
- హిమపాతంలో చిక్కుకుని మరో ఇద్దరు మృతి, 10 మంది గల్లంతు

## బీసీ సంక్షేమానికి ప్రాధాన్యం

- నవంబర్‌లో 'రాజీవ్ యువ వికాసం'
- రూ.60 కోట్లతో 50 వేల మందికి కాటమయ్య రక్షణ కవచాలు
- రూ.450 కోట్లతో 1.30 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు జమ



హైదరాబాద్

రాష్ట్రంలోని బీసీ నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించే లక్ష్యంతో రూపొందించిన 'రాజీవ్ యువ వికాసం'పథకాన్ని నవంబర్ నుంచి ప్రారంభించనున్నట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇప్పటికే ఈ పథకానికి సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ల సమక్షంలో పారదర్శకంగా పరిశీలించి అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక - మిగతా3లో

## భారత్‌తో మాది మంచి భాగస్వామ్యం

- కానీ ఉపయోగించుకోలేకపోయాం: ఆస్ట్రేలియా ప్రధాని
- భారత్, ఆస్ట్రేలియా భాగస్వామ్యం మరింత పెరగాల్సి ఉందన్న అల్బనీస్
- ప్రధాని మోదీతో కలిసి సంబంధాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తామన్న ఆస్ట్రేలియా ప్రధాని
- డిసెంబరులో భారత్‌కు వ్యాపార ప్రతినిధి బృందంతో పర్యటన



## తెలంగాణ సీజేకు ప్రమోషన్

- ముగ్గురు జడ్జిలను సిఫారసు చేసిన సుప్రీంకోర్టు కొలీజియం
- మూడు రాష్ట్రాల హైకోర్టు సీజేలను సుప్రీంకోర్టు జడ్జిలుగా పదోన్నతికి సిఫారసు
- తెలంగాణ, గుజరాత్, ఢిల్లీ హైకోర్టు సీజేల పదోన్నతికి సిఫారసు
- నేటి సమావేశంలో సిఫారసుకు ఆమోదం తెలిపిన కొలీజియం




## ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ..
## గెజిట్ విడుదల చేసిన అసెంబ్లీ

- దానం నాగేందర్‌పై అనర్హత వేటుతో ఖైరతాబాద్ స్థానం ఖాళీ
- అసెంబ్లీ నుంచి అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ జారీ
- హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు

## బీజేపీ చేతిలో కీలుబొమ్మలా సీఈసీ



- వరుసగా కేంద్రంలో బీజేపీ మూడు పర్యాయాలు అధికారంలోకి రావడానికి కేంద్ర ఎన్నికల సంఘం పాత్ర ఉంది
- వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నచోట్ల ఓట్ల తొలగింపునకు యత్నం
- కేంద్ర ప్రధాన ఎన్నికల సంఘంలో పని చేసే అధికారులే ఓట్ల తొలగింపునకు కారణం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

వనపర్తి

కేంద్ర ప్రధాన ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ బీజేపీ చేతిలో కీలుబోమ్మగా మారి కాంగ్రెస్ అనుబంధ ఓటర్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఓట్లను ఉద్దేశ పూర్వకంగా తొల గించే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం ఏఐసీ సీ పిలుపు మేరకు వనపర్తి జిల్లా కలెక్టరేట్ ఎదుట డీసీసీ అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి పొంగులేటితో పాటు మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు తూడి మేఘారెడ్డి, కసిరెడ్డి - మిగతా3లో



## హర్మూజ్ జలసంధి నుంచి అమెరికా దళాలను తరిమికొట్టాం

- హెజ్‌బొల్లా మాజీ నాయకుడు హసన్ నస్రల్లా వర్ధంతి సందర్భంగా మొజ్తబా ఖమేనీ ఇరాన్ పౌరులను ఉద్దేశించి ఒక ప్రత్యేక సందేశం
- అమెరికా మళ్లీ దాడులకు దిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇరాన్ విదేశాంగమంత్రి వార్నింగ్
- త్వరలోనే శత్రువులను అరేబియా సముద్రం నుంచి కూడా తరిమికొడతాం
- హర్మూజ్ జలసంధిలో శత్రుదేశాలు స్వేచ్ఛగా సంచరించకుండా తమ దళాలు అడ్డుకున్నాయి

# 1.41 కోట్ల మంది ఓటర్లు పాస్

- 2.64 కోట్ల మందికిగాను ఇప్పటివరకు 1.41 కోట్ల మంది అర్హులుగా నిర్ధారణ
- 59,51,696 మంది ఓటర్ల విచారణ పూర్తి.. విచారణకు రాని 31,01,407 మంది ఓటర్లు
- కొత్త ఓటర్ల నమోదుకు 4.43 లక్షలు.. ఓటర్ల తొలగింపునకు 30,676 దరఖాస్తులు



హైదరాబాద్

రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (సర్)–2026లో భాగంగా నవంబర్ 9న ప్రచురించే తుది ఓటర్ల జాబితా తయారీ కోసం ఎన్నికల సంఘం ముమ్మరంగా కసరత్తు చేస్తోంది. ఈ జాబితాలో చోటు పొందేందుకు సోమవారం నాటికి మొత్తం 1,41,02,982 మంది ఓటర్లు అర్హత సాధించారు. సర్––2026 ప్రక్రియకు ముందు మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా గత నెల 17న ప్రకటించిన ముసాయిదా జాబితాలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,64,87,213కు తగ్గిపోయింది. ఆచూకీ లేరు/శాశ్వతంగా నివాసం మారారు/చనిపోయారు/మరో చోట ఓటుకలిగి ఉన్నారు (ఏఎస్‌డీడీ) అనే కారణాలతో 73,39235 మంది (21.7 శాతం) ఓటర్లను ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి - మిగతా3లో

# తెలంగాణ సీజేకు ప్రమోషన్



సుప్రీం కోర్టుకు కొత్తగా ముగ్గురు న్యాయమూర్తులు రానున్నారు. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలో సోమవారం సమావేశమైన కొలీజియం మూడు రాష్ట్రాల హైకోర్టుల సీజేల పేర్లను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని నిర్ణయించింది. వీరిలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సునీతా అగర్వాల్, దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ ఉన్నారు. “2026 సెప్టెంబర్ 28న జరిగిన సమావేశంలో సుప్రీంకోర్టు కొలీజియం, కింది హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పించాలని సిఫార్సు చేసింది. జస్టిస్ సునీతా అగర్వాల్, ప్రధాన న్యాయమూర్తి, గుజరాత్ హైకోర్టు (మూల హైకోర్టు: అలహాబాద్) జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, ప్రధాన న్యాయమూర్తి, దిల్లీ హైకోర్టు (మూల హైకోర్టు: అలహాబాద్) జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (మూల హైకోర్టు: ఝార్ఖండ్)” అని సుప్రీం కోర్టు ఓ ప్రకటనలో పేర్కొంది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ పీఎస్ నరసింహ సుప్రీంకోర్టు కొలీజియంలో సభ్యులుగా ఉన్నారు. సుప్రీం కోర్టులో మంజూరైన న్యాయమూర్తుల సంఖ్య 38 కాగా, ప్రస్తుతం 34 మంది న్యాయమూర్తులు ఉన్నారు. ఈ సిఫార్సులను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోద ముద్ర వేసిన తర్వాత కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ వీరి నియామకాల ఉత్తర్వుల్ని జారీ చేస్తుంది.

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సునీతా అగర్వాల్, 2023 జూలై నుంచి గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆమె 1990లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 2011 నవంబర్?లో అలహాబాద్ హైకోర్టుకు పదోన్నతి పొందారు. పదోన్నతి పొందితే సుప్రీం కోర్టు పదవీ విరమణ వయస్సు అయిన 65 సంవత్సరాలకు చేరుకోవడానికి ఆమెకు దాదాపు ఐదు సంవత్సరాల సమయం ఉంటుంది.

జస్టిస్ ఉపాధ్యాయ 2023 జూలై నుంచి బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. ఆ తర్వాత 2025 జనవరి నుంచి దిల్లీ హైకోర్టు సీజేగా కొనసాగుతున్నారు. ఆయన 1991లో న్యాయవాదిగా నమోదు చేసుకుని, 2011 నవంబర్?లో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. పదోన్నతికి ముందు, ఆయన ఉత్తర ప్రదేశ్ ప్రధాన స్టాండింగ్ కౌన్సెల్‌గానూ పనిచేశారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఆపరేషన్ సింగ్, పట్నా, ఝార్ఖండ్ హైకోర్టుల్లో ప్రాక్టీస్ చేశారు. జస్టిస్ సింగ్ దిల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం అభ్యసించారు. ఆయన 1990 నుంచి 2000 వరకు పట్నా హైకోర్టులో, ఆ తర్వాత 2012లో ఝార్ఖండ్ హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందే వరకు అక్కడే న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2022 డిసెంబర్ 20 నుంచి 2023 ఫిబ్రవరి 19 వరకు ఆ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. అనంతరం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొంది 2023 ఏప్రిల్ 17న ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత 2025 జూలైలో తెలంగాణ హైకోర్టు బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు సుప్రీంకోర్టుకు న్యాయమూర్తులుగా కొత్తగా ఐదుగురిని నియమించింది కొలీజియం. పంజాబ్ హరియాణా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శీల్‌నాగు, బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీచంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ, జమ్మూకశ్మీర్-లద్దాఖ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుణ్‌పల్లి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వెంకిట సుబ్రమణి మోహన పేర్లను సుప్రీంకోర్టు న్యాయమూర్తి పదవులకు పదొన్నతి కల్పించింది.

## ‘సర్’ వివాదం
# సీఈసీ రాజీనామాకు ఖర్గే డిమాండ్.. ప్రతిపక్షంపై నడ్డా ఫైర్



ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ క్రమంలో ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, సర్, ఈసీ వ్యవహారంపై కాంగ్రెస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. మరోవైపు కేంద్ర మంత్రి జేపీ నడ్డా ప్రతిపక్ష ఆరోపణలను ఖండిస్తూ, ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ‘సర్’ వివాదం ఒక్క పార్టీకి సంబంధించిన అంశం కాదని, దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థకు సంబంధించిన విషయమని ఖర్గే పేర్కొన్నారు. అందుకే కాంగ్రెస్ ఈ అంశాన్ని తీవ్రంగా తీసుకుంటుందని చెప్పారు. సర్ అంశంపై చర్చించేందుకు మంగళవారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇక జ్ఞానేశ్ కుమార్ బీజేపీ సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తున్నారని, ఆ పార్టీ కార్యకర్తగా మారారని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఆయన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

### జైరాం రమేశ్ విమర్శలు

సర్ ప్రక్రియలో పౌరసత్వానికి సంబంధించిన అంశాలను పరిశీలించే విధానం రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ఉందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ జైరాం రమేశ్ ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని తిరిగి బలోపేతం చేసే సుదీర్ఘ ప్రక్రియలో తొలి అడుగు సీఈసీ రాజీనామాతోనే ప్రారంభం కావాలని ఆయన పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుధాన్సు ధూలియా ఓ ఇంటర్వ్యూలో ఇచ్చిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఓటరు దేశ పౌరుడై ఉండాల్సిందేనని, అయితే పౌరసత్వాన్ని నిర్ణయించడం ఎన్నికల సంఘం బాధ్యత కాదని చెప్పినట్లు తెలిపారు. పౌరసత్వానికి సంబంధించి విస్తృతమైన షరతులు విధించడంపైనా ఆయన ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. భారత పౌరసత్వం 1955 పౌరసత్వ చట్టం పరిధిలోకి వస్తుందని, పార్లమెంట్ కాలానుగుణంగా చేసిన సవరణలకు అనుగుణంగా ఈ చట్టం అమలులో ఉంటుందని చెప్పారు.

### ఖర్గే వ్యాఖ్యలకు నడ్డా కౌంటర్

కాంగ్రెస్ విమర్శలకు కేంద్రమంత్రి జేపీ నడ్డా స్పందించారు. ఈసీపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని పేర్కొన్నారు. ఈసీ ఇప్పటికే తమ వివరణ ఇచ్చిందని, అయినప్పటికీ ప్రతిపక్ష నేతలు అదే ఆరోపణలను కొనసాగిస్తున్నాయని విమర్శించారు. లోక్?సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తదితర ప్రతిపక్ష నేతలు ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాల కంటే ఆరోపణలు, గందరగోళానికి ప్రాధాన్యత ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. రాజ్యాంగబద్ధమైన, స్వతంత్ర సంస్థలపై ప్రశ్నలు లేవనెత్తడం ప్రతిపక్ష రాజకీయాల్లో ప్రధాన అంశంగా మారిందని ఆరోపించారు. రాహుల్ గాంధీని ఉద్దేశించి ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పినంత మాత్రాన అది నిజం కాదని తెలిపారు. ఈసీ ఇచ్చిన వివరణల తర్వాత కూడా ప్రతిపక్షాలు ఆరోపణలు కొనసాగిస్తున్నాయని విమర్శించారు.

సర్, ఓటర్ల జాబితాకు సంబంధించిన కొన్ని నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు 10 నెలల వ్యవధిలో కనీసం 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు పలు కథనాలు వెలువడ్డాయి. ఫారం-6, ఓటర్ల పేర్ల తొలగింపు, ఎలక్టోరల్ రోల్ డేటాబేస్‌కు సంబంధించిన అంశాలపై ఈ అభ్యంతరాలు ఉన్నట్లు నివేదికలు పేర్కొన్నాయి. అయితే ఎన్నికల సంఘం మాత్రం ఈ అభిప్రాయాలు నిర్ణయాత్మక దశకు ముందు జరిగే సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమని తెలిపింది. తుది నిర్ణయాలు మాత్రం ఏకగ్రీవంగానే తీసుకున్నట్లు పేర్కొంది. సీఈసీ జ్ఞానేశ్? కుమార్? రాజీనామా చేయాలని కాంగ్రెస్?తో పాటు సీపీఐ, సీపీఐ(ఎం), టీఎంసీ, శివసేన(యూబీటీ) వంటి ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఆయనపై అభిశంసనకు కూడా సిద్ధమయ్యాయి.

# ‘హర్మూజ్ జలసంధి నుంచి అమెరికా దళాలను తరిమికొట్టాం



హర్మూజ్ జలసంధి నుంచి అమెరికా దళాలను అరేబియా సముద్రం వైపు తరిమికొట్టినట్లు ఇరాన్ సుప్రీంలీడర్ మొజ్తబా ఖమేనీ తెలిపారు. త్వరలోనే శత్రువులను అరేబియా సముద్రం నుంచి కూడా తరిమికొడతామని చెప్పారు. హర్మూజ్ జలసంధిలో శత్రుదేశాలు స్వేచ్ఛగా సంచరించకుండా తమ దళాలు అడ్డుకున్నాయని ప్రశంసించారు. యుద్ధం, చర్చల్లో ఏదొకటి తేల్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఇరాన్ తేల్చిచెప్పింది. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు ఇరాన్ చేసిన ప్రతిపాదనలను ట్రంప్ తిరస్కరించిన వేళ ఇరాన్ ప్రకటన చర్చనీయాంశంగా మారింది. అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. మరో దఫా దాడులకు సిద్ధమని ఇరు దేశాలు ప్రకటించడం అంతర్జాతీయంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఈ క్రమంలోనే హెజ్‌బొల్లా మాజీ నాయకుడు హసన్ నస్రల్లా వర్ధంతి సందర్భంగా మొజ్తబా ఖమేనీ ఇరాన్ పౌరులను ఉద్దేశించి ఒక ప్రత్యేక సందేశం పంపారు. హర్మూజ్ జలసంధి నుంచి అమెరికా దళాలను అరేబియా సముద్రం వైపు తరిమికొట్టినట్లు ఖమేనీ తెలిపారు. త్వరలోనే శత్రువులను అరేబియా సముద్రం నుంచి కూడా తరిమికొడతామని చెప్పారు. హర్మూజ్ జలసంధిలో తమ సైనికుల చేతిలో చావు దెబ్బ తిన్న శత్రువులు, అరేబియా సముద్రం దాటి ముందుకు రావడానికి సాహసించడం లేదన్నారు. ఇరాన్‌పై దాడులకు దిగిన ప్రతిసారి శత్రువులు భారీ నష్టాన్ని మూటగట్టుకున్నారని పేర్కొన్నారు. “ఇరాన్?లోని రెండు దక్షిణ సముద్రాలు శత్రు బలగాలు సంచరించే ప్రదేశాలుగా ఉండేవి. అయితే, హర్మూజ్ జలసంధిలో ధైర్యవంతులైన ఇరాన్? యోధుల నుంచి వారు పొందిన ఎదురుదెబ్బల కారణంగా అరేబియా సముద్రాన్ని దాటి ముందుకు రావడం లేదు. వారు ఈ వైపునకు వచ్చి, తమకు తామే హానిని తెచ్చుకున్నారు. త్వరలోనే అరేబియా సముద్రం కూడా వారి నుంచి విముక్తి పొందుతోంది. మనల్ని బలహీనపరచడానికి శత్రువులు నిరంతరం ప్రయత్నిస్తున్నారు. కానీ ఇప్పుడు సమాజంలోని వివిధ వర్గాల మధ్య స్పష్టమైన విభేదాలు ఉన్నప్పటికీ, పవిత్రమైన హర్మూజ్ జలసంధి పరిరక్షణతో సహా తమ హక్కులను నిలబెట్టుకోవడంలో దృఢంగా నిలబడుతున్నారు.” అటు హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు తాము చేసిన ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరస్కరించగా ఇరాన్ దీటుగా స్పందించింది. అమెరికా మళ్లీ దాడులకు దిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ హెచ్చరించారు. అవసరమైతే అంతిమ యుద్ధానికి కూడా వెనుకాడమని స్పష్టం చేశారు. అదే సమయంలో శాంతి చర్చలకు సిద్ధమని ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఏది కావాలో ట్రంప్ తేల్చుకోవాలని అన్నారు. శాంతి కోసమే తాము న్యూయార్క్ వెళ్లామని కాళ్లబేరానికి కాదని అరాగ్చీ వెల్లడించారు. జప్తు చేసిన తమ ఆస్తులు, నిధులను విడుదల చేస్తే హర్మూజ్ జలసంధిని తిరిగి తెరుస్తామని పునరుద్ఘాటించారు. అయితే, ఇరాన్ ప్రతిపాదనను తిరస్కరించడానికి కొన్ని కారణాలున్నాయని ఐరాసలో అమెరికా రాయబారి మైక్ వాల్జ్ తెలిపారు. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై దాడి చేసి, అవగాహన ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘించిందని మండిపడ్డారు. అందుకే వారిపై తమకు నమ్మకం లేదని అన్నారు. ఇరాన్ అణు ముప్పు నుంచి ప్రపంచాన్ని రక్షించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చర్యలు తీసుకుంటున్నారని మైక్ వాల్జ్ వెల్లడించారు. ఇరాన్‌తో జరుగుతోన్న యుద్ధంలో అతి త్వరలోనే అమెరికా విజయం సాధిస్తుందని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. మధ్యంతర ఎన్నికలకు ముందే ఇరాన్‌పై సైనిక దాడులు జరిగే అవకాశాన్ని కొట్టిపారేయలేమని చెప్పారు. యుద్ధాన్ని తాము గెలిచిన వెంటనే ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు భారీగా పడిపోతాయన్నారు. ఇరాన్ చేతికి అణ్వాయుధాలు చిక్కకుండా చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఆపరేషన్ ఎకనామిక్ ఔట్‌కాస్ట్‌పై మాట్లాడిన ట్రంప్, సైనిక, ఆర్థిక మార్గాల ద్వారా తాము విజయం సాధిస్తామన్నారు. మిలిటరీ పరంగా తాము ఇప్పటికే గెలిచామని, ఆర్థిక ఆంక్షల వల్ల ఇరాన్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందన్నారు. వారి కరెన్సీకి విలువ లేకుండా పోయిందని ఇరాన్‌లో ద్రవ్యోల్బణం దాదాపు 300 నుంచి 318 శాతానికి చేరుకుందన్నారు. అమెరికా నేవీ దిగ్బంధనంతో పోర్టుల ద్వారా ఎగుమతులు నిలిచిపోవడంతో ఇరాన్ ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించింది. పొరుగు దేశాల నుంచి సరకులను ఎగుమతి చేస్తోంది. ముఖ్యంగా ఇరాన్- తుర్కియే సరిహద్దు వద్ద కొన్ని కిలోమీటర్ల మేర లారీలు బారులు తీరాయి. రవాణా ఆంక్షలు, తనిఖీల కారణంగా ట్రక్కులు కొన్నిసార్లు వారాలపాటు సరిహద్దులోనే నిలిచిపోవాల్సి వస్తోంది.

## నేపాల్‌లో జలవిలయం..



నేపాల్‌లో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ముస్తాంగ్ జిల్లాలో ఒక భారీ పర్వత భాగం కొద్ది సెకన్ల వ్యవధిలోనే కుప్పకూలి నదిలో కలిసిపోయిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ భయానక దృశ్యాలు ఆ దేశంలో నెలకొన్న విపత్కర పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. ముస్తాంగ్ జిల్లాలోని లేటే సమీపంలో ఒక భారీ పర్వత భాగం కేవలం ఆరు సెకన్ల వ్యవధిలోనే కాళీ గండకి నదిలోకి జారిపడింది. చార్‌ధామ్ యాత్రికులు చిత్రీకరించిన ఈ వీడియోలో, కొండచరియలు వేగంగా కిందికి దూసుకురావడంతో స్థానికులు భయాందోళనలతో కేకలు వేయడం వినిపిస్తోంది. ఈ ఘటన కారణంగా నదీ ప్రవాహానికి తాత్కాలికంగా ఆటంకం ఏర్పడింది. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న మరో వీడియోలో, కొండచరియలు విరిగిపడటంతో చెట్లతో పాటు ఒక ఇల్లు కూడా లోయలోకి కొట్టుకుపోయింది. ‘ఘర్ గయా సక్యో (ఇల్లు పోయింది) అంటూ గ్రామస్థులు భయాందోళనలతో హాహాకారాలు చేయడం, ఒక మహిళ రోదిస్తున్న దృశ్యాలు చూసేవారిని కలచివేస్తున్నాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదలు, కొండచరియల విరిగిపడిన ఘటనల్లో ఇప్పటివరకు 24 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 14 మంది గల్లంతయ్యారు. ప్రతికూల వాతావరణం కారణంగా పలు జిల్లాల్లో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. మరోవైపు, మనాంగ్ జిల్లాలోని హిమ్లుంగ్ హిమాల్ బేస్ క్యాంప్ వద్ద సంభవించిన హిమపాతంలో ఇద్దరు మరణించగా, మరో 10 మంది ఆచూకి లభ్యం కాలేదు. నెల రోజుల క్రితం సంభవించిన భోటేకోశీ వరదల విషాదం నుంచి కోలుకోకముందే నేపాల్‌ను మరో విపత్తు చుట్టుముట్టడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

## భారత్‌తో మాది మంచి భాగస్వామ్యం



భారత్‌తో తమ సంబంధాలకు మరింత విస్తరించే అవకాశం ఉందని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ తెలిపారు. ఇరు దేశాల మధ్య ఇప్పటికే మంచి భాగస్వామ్యం ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో ఉపయోగించుకోలేకపోయామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, తాను కలిసి ఆ బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని వెల్లడించారు. ఈ మేరకు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా న్యూయార్క్‌లో ఆసియా సొసైటీ నిర్వహించిన కార్యక్రమంలో అల్బనీస్ పలు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని అల్బనీస్ తెలిపారు. తాను, మోదీ ఇద్దరూ ప్రధానులుగా ఉన్న సమయంలో ఒకరి దేశాన్ని మరొకరు రెండుసార్లు సందర్శించారని గుర్తు చేశారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు అవకాశం ఉందని చెప్పారు. భారత్‌లో విద్య, భాష, విశ్వవిద్యాలయాలు, క్రీడలు వంటి రంగాల్లో ఆస్ట్రేలియాతో ఇప్పటికే సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. రెండు దేశాలు కామన్వెల్త్‌లో భాగస్వాములు కావడం కూడా ప్రత్యేక అనుబంధానికి కారణమని చెప్పారు.

### మోదీ సభలపై అల్బనీస్ ప్రశంసలు

ఆస్ట్రేలియాలో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా జరిగిన భారీ బహిరంగ కార్యక్రమాలను కూడా అల్బనీస్ ప్రస్తావించారు. మోదీ పాల్గొన్న స్టేడియం కార్యక్రమాల్లో కనిపించిన ఉత్సాహం అసాధారణమని అన్నారు. మెల్‌బోర్న్‌లో జరిగిన కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారని గుర్తు చేశారు. ఆ కార్యక్రమాల్లో తనకు కూడా ప్రజలు మద్దతుగా నినాదాలు చేశారా అని అడిగినప్పుడు, మోదీ తనను ఉత్సాహపరచాలని అక్కడి ప్రజలను కోరడంతో వారు నినాదాలు చేశారని చెప్పారు. సుమారు 40 వేల మంది ఆస్ట్రేలియన్లు తన పేరును నినదించడం సాధారణ విషయం కాదని, మోదీతో తన స్నేహం కారణంగానే అది సాధ్యమైందని పేర్కొన్నారు. ఇక ఆస్ట్రేలియా ప్రధాని డిసెంబర్?లో భారత్‌లో పర్యటించనున్నారు. జీ20 సదస్సుకు అమెరికా వెళ్లే క్రమంలో భారత్‌కు వస్తానని ఆయన తెలిపారు. అమెరికాలో డిసెంబర్ 14, 15 తేదీల్లో జీ20 సదస్సు జరగనుంది. అంతకుముందు భారత్‌లో అల్బనీస్ పర్యటన కొనసాగనుంది. ఆ పర్యటనలో వ్యాపారం, సంస్కృతి, క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ‘జీ’డే నమస్తే పేరుతో ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నారు. ఇందులో ఆస్ట్రేలియా వ్యాపార సంస్థలు, ఇతర భాగస్వాములు పాల్గొననున్నారు.

### ముంబయిలో వ్యాపార సమావేశాలు

భారత్ పర్యటనలో భాగంగా పెద్ద సంఖ్యలో ఆస్ట్రేలియా వ్యాపార ప్రతినిధులను ముంబయికి తీసుకొస్తానని అల్బనీస్ చెప్పారు. ఆస్ట్రేలియా బిజినెస్ కౌన్సిల్‌తో కలిసి వ్యాపార కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భారత్‌లో పెట్టుబడులు, వ్యాపార అవకాశాలు, ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలపై ఆ కార్యక్రమాల్లో చర్చించే అవకాశం ఉంది. భారత్- ఆస్ట్రేలియా ఆర్థిక సంబంధాల్లో ఇంకా చాలా చేయాల్సి ఉందని అల్బనీస్ చెప్పారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు మరింత పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అల్బనీస్ పర్యటనలో క్రీడలకు కూడా ప్రత్యేక స్థానం ఉండనుంది. ముంబయిలో వ్యాపార కార్యక్రమాలు ముగిసిన తర్వాత చెన్నైలో క్రికెట్ మ్యాచ్‌తో పర్యటన కొనసాగుతుందని ఆయన చెప్పారు. విక్టోరియా, వెస్టర్న్ ఆస్ట్రేలియా జట్ల మధ్య ఆ మ్యాచ్ జరగనుంది. భారత్-ఆస్ట్రేలియా మధ్య క్రికెట్‌కు ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని దృష్టిలో ఉంచుకుని ఆ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వ్యాపారం, సంస్కృతి, క్రీడలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలను మరింత పెంచే ప్రయత్నం చేస్తున్నారు. అయితే భారత్- ఆస్ట్రేలియా సంబంధాలు కేవలం వ్యాపారం, క్రీడలకే పరిమితం కావడం లేదు. రక్షణ, భద్రత, కీలక ఖనిజాలు, కొత్త సాంకేతికత, స్వచ్ఛ ఇంధనం, విద్య వంటి రంగాల్లోనూ ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయి. క్వాడ్‌లో భారత్, ఆస్ట్రేలియాతో పాటు అమెరికా, జపాన్ కూడా భాగస్వాములుగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో అల్బనీస్ డిసెంబరు పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది.

# బీసీ సంక్షేమానికి ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి

చేయాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజాభవన్‌లో బీసీ సంక్షేమ శాఖపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో భట్టి మాట్లాడారు. ఎంజేపీ (మహాత్మా జ్యోతిబా పూలే) గురుకులాల్లో ఉన్న పెండింగ్ బిల్లులను త్వరలోనే క్లియర్ చేస్తామన్నారు. గురుకుల విద్యాలయాలకు సొంత భవనాలు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేయగా, ఆ అంశాన్ని పరిశీలిస్తామని భట్టి చెప్పారు. అర్హులైన విద్యార్థులందరికీ అవకాశం కల్పించేందుకు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తు గడువును అక్టోబర్ 15 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా, బీసీ కుల సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి కూడా త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

**డీబీటీ పద్ధతిలో స్కాలర్‌షిప్‌లు**

రాష్ట్రంలో ప్రీ--మెట్రిక్, పోస్ట్--మెట్రిక్ కోర్సులు చదువుతు న్న బీసీ, ఈబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లోకే స్కాలర్‌షిప్ నిధులను నేరుగా (డీబీటీ పద్ధతిలో) జమ చేస్తు న్నట్లు భట్టి వెల్లడించారు. నూతన విధానం ద్వారా ఇప్పటివరకు బీసీ సంక్షేమ శాఖ పరిధిలోని 1.30 లక్షల



మంది విద్యార్థులకు రూ. 450 కోట్ల నిధులను వారి ఖాతాల్లో జమ చేసిన ట్లు తెలిపారు. అలాగే హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ చార్జీలను సైతం ఏ నెలకు ఆ నెల కచ్చితంగా విద్యార్థుల ఖాతాల్లోనే జమ చేయా లని అధికారులను ఆదేశించారు. గీత కారి?మకుల సంక్షేమానికి ఉద్దేశించిన కాటమయ్య రక్షణ కవచాల పథకం కింద ఇప్పటివరకు 50 వేల మందికి కిట్స్ మంజూరు చేశామని, ఇప్పటికే 40 వేల కిట్ల పంపిణీ పూర్తయిందన్నారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న మరో 10 వేల మందికీ త్వరలోనే రక్షణ కవచం కిట్లు పంపిణీ చేస్తామన్నారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాగఖ ముఖ్య కార్యదర్శి, బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

**సమీకృత గురుకుల నిర్మాణ పనుల ఆకస్మిక తనిఖీలు**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ (వైఐఐఆర్‌ఎస్) భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు కులమతాలకు అతీతంగా ఒకే ప్రాంగణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య, అన్ని సౌకర్యా లు అందించడమే ఈ ప్రాజెక్టు లక్ష్యమని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో చేపడుతున్న పాఠశాలల నిర్మాణానికి సంబంధించి జిల్లా కలెక్టర్లతో కలిసి ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక వర్క్ క్యాలెండర్ రూపొందిం చాలని ఆదేశించారు. పనుల పురోగతిని వారానికోసారి సమీక్షించి నివేదికలు తనకు పంపాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న పాఠశాలలను తాను స్వయంగా ఆకస్మికంగా తనిఖీ చేస్తా నని వెల్లడించారు. వచ్చే నెల రెండో వారం నుంచి ఈ తనిఖీలు ప్రారంభిస్తానన్నారు.

# సర్ పేరుతో కేంద్రం కుట్ర

-మొదటిపేజీ తరువాయి

అనుమతులు నిలిపివేసిందని మండిపడ్డారు. దేశం నిధులను గుజరాత్‌కు మాత్రమే తరలిస్తున్నారని, అందుకే ఇది గుజరాత్ వర్సెస్ దేశం అనే పోరాటంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) పేరుతో కేంద్ర ప్రభుత్వం పెద్ద కుట్రకు పాల్పడుతోందని రేవంత్ ఆరోపించారు. ఈ ప్రక్రియ ద్వారా పేదలు, ప్రతిపక్ష మద్దతుదారుల ఓట్లను తొలగిస్తున్నారని, ఇప్పటికే దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించారని, భవిష్యత్తులో మరిన్ని ఓట్లు తొలగించే ప్రణాళికతో ఉన్నారని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 'ఎస్‌ఐఆర్ గో బ్యాక్' ఉద్యమం రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్‌ను కేంద్రం తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని దుయ్యబట్టారు.

**రెండుసార్లు కాంగ్రెస్ అభ్యర్థులపై గెలిచా**

తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న రేవంత్ రెడ్డి, ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై రెండుసార్లు గెలిచానని, అయితే నాటి ప్రభుత్వంతో పోరాడేందుకు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీలో చేరానని తెలిపారు. 2014 తర్వాత తెలంగాణలో పోరాటం ప్రధానంగా కేసీఆర్‌కు, తనకు మధ్యనే జరిగిందని, తాను అసెంబ్లీలో కంటే జైలులోనే ఎక్కువ సమయం గడపాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. 2017లో రాహుల్ గాంధీని కలిసిన తర్వాత కాంగ్రెస్‌లో చేరానని, ఆయనే తన నాయకుడని నిర్ణయించుకున్నానని చెప్పారు. రాహుల్ గాంధీకి వ్యక్తిగత ఎజెండా లేదని, ఆయన దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తారని కొనియాడారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్‌దే ఏకపక్ష ఆధిపత్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఉత్తర, దక్షిణ భారతదేశాల్లో రాజకీయాల శైలి భిన్నంగా ఉంటుందని



సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. తెలంగాణలో విద్యార్థి సంఘాల ప్రభావం చాలా తక్కువగా ఉందని, ప్రధానంగా లెఫ్ట్, రైట్ విద్యార్థి సంఘాలే ఉన్నాయని.. ఎన్‌ఎస్‌యూఐ ప్రభావం పెద్దగా లేదన్నారు. యూనివర్సిటీ రాజకీయాలు వేరు, గ్రామ రాజకీయాలు వేరని స్పష్టం చేశారు.

స్టూడెంట్ పాలిటిక్స్‌లో ఏబీవీపీ ప్రభావం ఎక్కువగా ఉన్నప్పటికీ, సాధారణ రాజకీయాల్లో మాత్రం కాంగ్రెస్ పార్టీదే పైచేయి ఉంటుందని.. తెలంగాణలో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదని అన్నారు. ఏబీవీపీలో గెలిచిన కొందరు విద్యార్థి నాయకులు తర్వాత కాలంలో కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తున్న ఉదాహరణలను ప్రస్తావించారు.

రాహుల్ గాంధీపై ప్రశంసలు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో తన అనుబంధాన్ని సీఎం రేవంత్ గుర్తుచేసుకున్నారు. రాహుల్ గాంధీని తొలిసారి కలిసినప్పుడు ఆయనతో 15 నిమిషాలు మాట్లాడానని, ఆ రోజే రాహుల్‌ను తన నాయకుడిగా నిర్ణయించుకున్నానని తెలిపారు. రాహుల్ గాంధీకి ఎలాంటి వ్యక్తిగత అజెండాలు లేవని, దేశమే ఆయనకు ముఖ్యమని రేవంత్ ప్రశంసించారు. అలాగే రాహుల్ గాంధీ, దిగ్విజయ్ సింగ్, జైరాం రమేశ్ తన శ్రేయోభిలాషులని ఆయన వెల్లడించారు.

# గెలుపు గుర్రాల కోసం వేట

**హైదరాబాద్ :** ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక ఖాయమయింది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. అయితే ఈ ఉప ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు పోటీ పడనున్నాయి. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్యనే పోరు ఉండనుంది. త్రిముఖ పోరులో గెలుపు ఎవరిదన్న లెక్కల్లో ఇప్పుడు రాజకీయ పార్టీలు ఉన్నాయి. అభ్యర్థుల ఎంపిక కీలకం కానుంది. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో 2023 శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన దానం నాగేందర్ విజయం సాధించారు. ఆయన తన సమీప ప్రత్యర్థిపై గెలుపొందారు.అయితే, ఇటీవల దానం నాగేందర్ అనర్హత వేటుకు గురికావడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఉప ఎన్నికకు సంబంధించి ఎన్నికల సంఘం ఇంకా షెడ్యూల్ విడుదల చేయాల్సి ఉంది. ప్రస్తుతం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలలో అభ్యర్థుల ఎంపికపై చర్చలు జరుగుతున్నాయి.. ఖైరతాబాద్ నియోజకవర్గంలో దానం నాగేందర్ కు గట్టి పట్టుంది. కాంగ్రెస్ నుంచి ఒకసారి, బీఆర్ఎస్ నుంచి రెండుసార్లు ఇక్కడి నుంచి గెలిచారు. ఆయన వ్యక్తిగత బలం కొంత తోడయ్యే అవకాశముంది. అధికార కాంగ్రెస్ నుంచి దానం నాగేందర్ పోటీ చేసే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో ఒకింత కొంత అడ్వాంటేజీ అని అంటున్నారు. హైదరాబాద్ నగరంలో జరిగిన రెండు ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలిచింది. కంటోన్మెంట్, జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందడంతో ఖైరతాబాద్ లోనూ తమదే గెలుపు అన్న ధీమాలో ఉంది. మరొకవైపు బీఆర్ఎస్ రెండుసార్లు వరసగా ఖైరతాబాద్ లో గెలిచింది. అభ్యర్థి దానం నాగేందర్ అయినా 2018, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవడంతో కారు పార్టీ గెలుపుపై ధీమా కనపరుస్తుంది. మరొకవైపు 2014లో ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి చింతల రామచంద్రారెడ్డి గెలవడంతో తాము కూడా రేసులో ఉన్నామని భావిస్తున్నారు. ఇలా మూడు పార్టీలూ ఎవరికి వారే




ధీమాలో ఉన్నారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు సంబంధించి ఎన్నికల సంఘం ఇంకా షెడ్యూల్ విడుదల చేయనందున మరియు ఎన్నికలు జరగనందున, గెలుపు ఎవరిదనేది ప్రస్తుతం చెప్పలేక పోయినా ఎడ్జ్ మాత్రం కాంగ్రెస్ కే ఉంటుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. . దానం నాగేందర్ అనర్హత వేటును సమర్థించడంతో ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక మాత్రం అనివార్య మైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు రాజకీయ పార్టీల నేతలు గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఖైరతాబాద్ ఉప ఎన్నికలో బీజేపీ విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు తమ పార్టీ వైపే మొగ్గు చూపుతారని పేర్కొన్నారు సుప్రీంకోర్టు తీర్పు తర్వాత దానం నాగేందర్ స్పందిస్తూ, ఖైరతాబాద్ తనకు వ్యక్తిగతంగా బలమైన ప్రాంతమని, రాబోయే ఎన్నికల్లోనూ గెలుపు తనదేనని విశ్వాసం వ్యక్తం చేశారు. . ఈ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కూడా ప్రత్యేక వ్యూహాలతో సన్నాహాలు ప్రారంభిస్తున్నాయి. మరి చివరకు ఖైరతాబాద్ ప్రజలు ఎటువైపు నిలుస్తారన్నది చూడాలి. ఎన్నికల షెడ్యూల్ వెలువడి, అభ్యర్థులు ఖరారైన తర్వాతే అసలైన పోటీ మరియు గెలుపు సమీకరణాలు స్పష్టమవుతాయి.

## 1.41 కోట్ల మంది ఓటర్లు పాస్

-మొదటిపేజీ తరువాయి

ఈసీ తొలగించింది.

ముసాయిదా జాబితాలోని 92,88,180 మంది ఓటర్లను అన్‌మ్యాప్డ్ ఓటర్లుగా, వివరాల్లో తేడాలున్న ఓటర్లుగా గుర్తించి నోటీసులు జారీ చేస్తున్నారు. ఇప్పటివరకు 87,97,580 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న ఓటర్లలో 59,51,696 మంది విచారణకు హాజరవగా వారిలో ఇప్పటివరకు 46,10,367 మంది ఓటర్లను అర్హులుగా గుర్తించారు. మరో 4,570 మంది ఓటర్లు తుది జాబితాలో చోటు పొందడానికి అనర్హులని స్థానిక ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, అదనపు ఏఈఆర్వోలు నిర్ధారించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత తేదీకి విచారణకు హాజరు కావాల్సి ఉండగా 31,01,407 మంది ఓటర్లు హాజరు కాలేకపోయారు. వారి విచారణ గడువు ముగియడంతో మళ్లీ రీ షెడ్యూల్ చేసి మరో తేదీకి విచారణ కోసం పిలిచినప్పటికీ 47,937 మంది ఓటర్లు విచారణకు హాజరు కాలేదు. దీంతో వారికి మరోసారి అవకాశం కల్పించనున్నారు. సర్--2026 కార్యక్రమం రోజువారీ పురోగతిపై రూపొందించిన నివేదికల్లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) కార్యాలయం ఈ గణాంకాలను పొందుపరిచింది.

**విచారణకు 'గ్రేటర్' ఓటర్ల దుమ్మా..**

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా పోలింగ్‌పై పెద్దగా ఆసక్తి చూపని మేడ్చల్--మల్కాజిగిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని ఓటర్లు.. సర్ ప్రక్రియలో భాగంగా జారీ చేస్తున్న నోటీసులకు అనుగుణంగా విచారణకు హాజరయ్యేందుకు సైతం ఆసక్తి చూపించట్లేదు. అత్యధికంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో 6,06,033 మంది ఓటర్లు విచారణకు దుమ్మా కొట్టగా రంగారెడ్డి జిల్లాలో 5,17,073 మంది, హైదరాబాద్ జిల్లాలో 3,90,460 మంది గైర్హాజరయ్యారు. ఆ తర్వాత సంగారెడ్డి జిల్లాలో 1,39,653 మంది, సూర్యాపేట జిల్లాలో 1,14,705 మంది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,13,608 మంది ఓటర్లు నిర్దేశిత తేదీకి విచారణకు హాజరు కాలేదు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 32,636 మందికి నోటీసులు జారీ చేయగా 32,458 మంది విచారణకు హాజరయ్యారు.

**కొత్త ఓటర్ల నమోదుకి 4.43 లక్షల దరఖాస్తులు..**

సర్ ప్రక్రియలో భాగంగా ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలతోపాటు కొత్త ఓటర్ల నమోదుకు దరఖాస్తుల సమర్పణకు గడువు వచ్చే నెల 7తో ముగియనుంది. రాష్ట్రంలో సోమవారం నాటికి కొత్త ఓటర్ల నమోదుకు మొత్తం 4,43,705 ఫారం--6 దరఖాస్తులు రాగా ప్రవాస భారతీయ ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి మరో 6,279 మంది ఫారం--6ఏ దరఖాస్తు చేసుకున్నారు. ఇక ముసాయిదా జాబితాలోని ఓటర్ల తొలగింపునకు 30,676 ఫారం--7 దరఖాస్తులు వచ్చాయి. ఓటర్ల వివరాల్లో మార్పులు/తప్పుల దిద్దుబాటు/చిరునామా మార్పు కోసం 3,57,898 మంది ఫారం--8 కింద దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను నవంబర్ 5లోగా పరిష్కరించి ఆ మేరకు తుది ఓటర్ల జాబితాలో మార్పుచేర్పులకు ఈసీ చర్యలు తీసుకోనుంది.

## ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ..
## గెజిట్ విడుదల చేసిన అసెంబ్లీ

తెలంగాణలో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఖాళీ అయినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడటంతో ఈ స్థానాన్ని ఖాళీగా గుర్తిస్తూ తెలంగాణ శాసనసభ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. హైకోర్టు తీర్పును అనుసరించి, 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచే ఆయన సభ్యత్వం రద్దయినట్లు ఈ నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ విజయం సాధించారు. అనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరి, 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయనపై అనర్హత వేటు వేయాలని కోరతూ బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. అయితే, ఆ పిటిషన్లను స్పీకర్ తిరస్కరించడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు డివిజన్ బెంచ్ సెప్టెంబర్ 18న కీలక తీర్పు వెలువరించింది. సాంకేతికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే కాంగ్రెస్ తరఫున లోక్‌సభకు పోటీ చేసిన సమయం నుంచే ఆయనపై అనర్హత వేటు అమల్లోకి వస్తుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ, అక్కడ కూడా ఆయన పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో ఆయన శాసనసభ్యత్వం రద్దు అధికారికంగా ఖరారైంది. ప్రస్తుతం ఆయన మాజీ ఎమ్మెల్యే అయ్యారు. మరోవైపు, త్వరలో జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికలో తానే మళ్లీ విజయం సాధిస్తానని దానం నాగేందర్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## బీజేపీ చేతిలో కీలుబొమ్మలా సీఈసీ

-మొదటిపేజీ తరువాయి

నారాయణరెడ్డి, అనిరుద్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ వరుసగా కేంద్రంలో బీజేపీ మూడు పర్యాయాలు అధికారంలోకి రావడానికి కేంద్ర ఎన్నికల సంఘం



పాత్ర ఉందని, వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నచోట్ల ఓట్ల తొలగింపునకు యతి?నస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రధాన ఎన్నికల సంఘంలో పని చేసే అధికారులే ఓట్ల తొలగింపునకు కారణమని పలుమార్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చెప్పినా.. కనీసం విచారణ చేసేందుకు పూనుకోలేదని మండిపడ్డారు. అక్రమంగా ఓట్ల తొలగింపునకు కారణమైన అధికారులను సస్పెండ్ చేసి జైలుకు పంపించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంను కలెక్టర్ ఆదర్శ్ సురభికి అందజేశారు.

**రీ సర్వేతోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం**

శతాబ్దకాలం తర్వాత భూములను రీ సర్వే చేస్తూ దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని భూముల సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గం చూపిస్తున్నామని మంత్రి పొంగులేటి చెప్పారు. సోమవారం వనపర్తి కలెక్టరేట్‌లో సీసీఎల్ కమిషనర్, హౌసింగ్ ఎండీ, రాష్ట్రస్థాయి అధికారులు, ఉమ్మడి పాలమూరు జిల్లా కలెక్టర్లు, తహసీల్దార్లు, సర్వేయర్లతో నిర్వహించిన సమీక్షలో ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు. ప్రతి భారత పౌరుడికి ఆధార్ కార్డు ఇచి?చన విధంగా భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తని విధంగా ప్రతి రైతుకు భూధార్ కార్డును నక్షతో సహా అందించేందుకే భూముల రీ సర్వే ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే ఐదు ఉమ్మడి జిల్లాల్లో ఇలాంటి సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంతజిల్లాలో రీ సర్వేపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.

## సంపాదకీయం

# విద్యాసంస్థల్లో రాజకీయ కాలుష్యం

"విద్య ప్రాథమిక లక్ష్యం విజ్ఞానాన్ని అందించడం మాత్రమే కాదు; జీవితంలో ఎదురయ్యే సవాళ్లను, ఒత్తిళ్లను స్థిరచిత్తంతో ఎదుర్కొనే మానసిక దృఢత్వాన్ని, శీల నిర్మాణాన్ని పెంపొందించడం.స్వామి వివేకానంద చెప్పిన మాటలు విద్యా వ్యవస్థకు మూల స్తంభం లాంటివి. అయితే భారతీయ విద్యావ్యవస్థ నేడు ఒక విచిత్రమైన, విచారకరమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఒకవైపు అంతర్జాతీయ వేదికలపై భారతీయ మేధోసంపత్తి, ఐఐటీ , ఐఐఎమ్ గ్రాడ్యుయేట్లు ప్రపంచ మార్కెట్ ను శాసిస్తుంటే.. మరోవైపు అవే దేశీయ విద్యా సంస్థలు రాజకీయ స్వార్థానికి, మానసిక సున్నితత్వానికి , సిద్ధాంతపరమైన కుట్రలకు బలైపోతున్నాయి. విద్యాలయాలు అంటే కేవలం జ్ఞానాన్ని పంచే దేవాలయాలు మాత్రమే కాదు, విద్యార్థి భవిష్యత్తుకు అవసరమైన క్రమశిక్షణను నూరిపోసే కేంద్రాలు. కానీ, దురదృష్టవశాత్తు నేడు ప్రతి చిన్న చేదు అనుభవాన్ని, తప్పు చేసినప్పుడు పట్టుబడిన క్షణాన్ని 'కులం' కోణంలోనో, వ్యవస్థీకృత వేధింపుల రూపంలోనో రంగు పూసి రాజకీయ రొంపిలోకి లాగడం సర్వసాధారణమైపోయింది. ఐఐటీ బాంబేలో ఇటీవల చోటుచేసుకున్న ఒక విషాదకర సంఘటన ఈ రుగ్మతకు అద్దం పడుతోంది.దేశంలోనే అత్యున్నత సాంకేతిక విద్యాసంస్థగా, జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసే ప్రతి ప్రతిభావంతుడైన విద్యార్థి మొదటి కలగా భావించే ఐఐటీ బాంబే లో ఇటీవల సాహిల్ అనే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడడంగ్గ్రాంతిని కలిగించింది. అయితే, ఈ ఆత్మహత్య వెనుక ఉన్న ప్రాథమిక కారణాలను నిష్పాక్షికంగా విశ్లేషిస్తే అసలు నిజం బయటపడుతుంది. పరీక్షా హాలులో మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ ఇన్విజిలేటర్‌కు దొరికిపోవడంతో, దానికి భయపడి , ఆ క్షణంలో వచ్చిన తీవ్ర ఒత్తిడిని, అవమానాన్ని తట్టుకోలేక ఆ విద్యార్థి ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నాడు. నిబంధనల ప్రకారం మొబైల్ స్వాధీనం చేసుకుని ఉన్నతాధికారులకు రిపోర్ట్ చేయడం మినహా ఇన్విజిలేటర్ చేసింది ఏమీ లేదు. విధి నిర్వహణలో భాగమైన ఒక సాధారణ క్రమశిక్షణా చర్యను తప్పుగా అర్థం చేసుకుని విద్యార్థి తీసుకున్న తొందరపాటు నిర్ణయం విచారకరమే అయినప్పటికీ, దానికి ఇన్విజిలేటర్‌ను , సంస్థను బాధ్యులను చేయడం ఎంతమాత్రం సమర్థనీయం కాదు. కానీ, దురదృష్టవశాత్తు ఇక్కడే మన రాజకీయ రాబందులు రంగ ప్రవేశం చేశాయి. సదరు విద్యార్థి దళిత నేపథ్యం కలిగినవాడు కావడమే ఆలస్యంగా, దాన్ని ఆసరాగా చేసుకుని తప్పు చేసిన విద్యార్థిని వెనుకేసుకురావడం మాత్రమే కాకుండా.. నేరుగా కుల రాజకీయాన్ని తోడేశారు. తప్పును దిద్దాల్సిన చోట విక్టిమ్ కార్డ్ ఉపయోగిస్తూ, నిబంధనల ప్రకారం వ్యవహరించిన ఇన్విజిలేటర్లు, ప్రొఫెసర్లపై ఏకంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ వేధింపుల కేసులు నమోదు చేసేంతవరకు వ్యవహారాన్ని దిగజార్చారు. తప్పు చేసినప్పుడు పట్టుబడటాన్ని ఒక సాధారణ క్రమశిక్షణా అంశంగా చూడకుండా, దానికి కులాన్ని రుద్ది రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం విద్యా వ్యవస్థకే అతిపెద్ద విపత్తుగా మారింది. ఒకప్పుడు పాఠశాలల్లో ఉపాధ్యాయుల చేతుల్లో చింతబరికెలు, బెత్తాలు కనిపించేవి. అవి విద్యార్థులపై కక్ష సాధించడానికో, శారీరకంగా హింసించడానికో ఉపయోగించినవి కావు; కేవలం వారి భవిష్యత్తును దిద్ది తీర్చడానికి, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా నిలబెట్టడానికి వేసిన క్రమశిక్షణా అడుగులు. నాడు ఉపాధ్యాయుల చేతిలో దెబ్బలు తిన్న ఏ ఒక్కరూ ఈనాడు దాన్ని వేధింపులుగానో, ఆత్మాభిమానానికి జరిగిన భంగంగానో భావించరు. ఆ రోజు నా మాస్టారు నన్ను సరిదిద్దకపోయి ఉంటే, నాలుగు దెబ్బలు వేసి దారిలో పెట్టకపోయి ఉంటే నేను ఈ రోజు ఈ ఉన్నత స్థాయిలో ఉండేవాడిని కాదు అని నేటి సమాజంలో ఉన్నత పదవుల్లో ఉన్నవారు సగర్వంగా చెప్పుకోవడమే ఆనాటి విద్యావిధానం సాధించిన విజయానికి సాక్ష్యం. కానీ, నేడు పాఠశాలల్లో ఆనాటి విద్యా వాతావరణం పూర్తిగా రూపుమాసిపోయింది. ఉపాధ్యాయుడి చేతిలో బెత్తం ఉండటం దేవుడెరుగు, కనీసం చేతిలో ఉన్న చాక్‌పీస్‌ను కూడా గట్టిగా విసిరి కొట్టలేని, హెచ్చరించలేని పరిస్థితులు నెలకొన్నాయి. పిల్లాడిని కొట్టకూడదు, తిట్టకూడదు, చివరికి గట్టిగా అరవకూడదు అంటూ కార్పొరేట్ సంస్కృతి తెచ్చిన కఠినమైన నిబంధనలు ఉపాధ్యాయుల చేతులను, నోళ్లను కట్టేశాయి. టీచర్ తరగతి గదిలో విద్యార్థిని చిన్నగా మందలించినా సరే, మరుసటి రోజే తల్లిదండ్రులు బడిపైకి దండయాత్రకు వస్తూ రచ్చ చేస్తున్నారు. యూనివర్సిటీల్లో చోటుచేసుకునే ప్రతీ విచారకర సంఘటనను, విద్యార్థుల వ్యక్తిగత మానసిక ఒత్తిళ్లను , నైతిక లోపాలను విస్మరించి, దాని వెనుక కుల వివక్ష ఉందనే నెరేటివ్‌ను రుద్దడం నేడు రాజకీయ పక్షాలకు ఒక లాభదాయకమైన ట్రెండ్‌గా మారింది. గతంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నప్పుడు జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష నేతలు వచ్చి చేసిన రాజకీయ రచ్చ, ఆ తదనంతర పరిణామాలు దేశంలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను ఏ రీతిలో అస్థిరపరిచాయో మనమందరం చూశాం. ఈ రాజకీయ జోక్యం వల్ల విద్యాలయాల అంతర్గత వాతావరణం, విద్యా ప్రమాణాలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. మన దేశానికి చెందిన అత్యున్నత విద్యా సంస్థలపై నిరంతరం ఇటువంటి రాజకీయ బురదజల్లే ప్రచారాలు సాగడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో భారతీయ విద్యా ప్రమాణాల పట్ల ప్రతికూల సంకేతాలు వెళ్తున్నాయి. గ్లోబల్ ర్యాంకింగ్స్‌లో మన సంస్థలు పోటీపడుతున్న తరుణంలో, క్యాంపస్‌ల నిరంతర రాజకీయ అశాంతి వల్ల విదేశీ పరిశోధనలు, పెట్టుబడులు, అంతర్జాతీయ విద్యార్థుల ఆగమనం దెబ్బతింటాయి. రాజకీయ నేతలు తమ స్వల్పకాలిక ఓటు బ్యాంక్ ప్రయోజనాల కోసం స్వతంత్ర విద్యావ్యవస్థలను బలిపశువులను చేయడం తక్షణమే ఆపకపోతే, దేశీయ మేధో రంగానికి పూడ్చలేని నష్టం వాటిల్లుతుంది. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా ? సిలికాన్ వ్యాలీ నుంచి గ్లోబల్ హెల్త్‌కేర్ నెట్‌వర్క్‌ల వరకు ? ఉన్నత స్థానాల్లో ఉన్న భారతీయులు ఇదే భారతీయ విద్యా వ్యవస్థలో చదువుకుని పైకి వచ్చినవారే! మన విద్యావ్యవస్థలో ఎన్నో ప్లస్ పాయింట్లు ఉన్నాయి. అయితే, కాలానికి తగినట్లుగా విద్యార్థులకు కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా జీవితంలో ఎదురయ్యే క్లిష్ట పరిస్థితులను, పరాజయాలను, విమర్శలను ఎదుర్కొనే రెసిలియెన్స్, మానసిక పరిణతిని నేర్పేలా విద్యావిధానం మారాలి. అంతేకాకుండా, రాజకీయ నాయకులు తమ ఓటు బ్యాంకు ప్రయోజనాల కోసం విద్యాసంస్థలను వాడుకోవడం తక్షణమే ఆపాలి. రాజకీయ నాయకులు ఈ దేశానికి అంతగా ఏం మేలు చేశారో తెలియదు కానీ, క్యాంపస్‌లలో కుల, మత, సిద్ధాంత విషబీజాలు నాటి పూడ్చలేనంత నష్టం మాత్రం చేస్తున్నారు. మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే బడులను, కళాశాలలను, ఐఐటీలను ఆ రాజకీయ కాలుష్యం నుంచి విముక్తి చేస్తే చాలు.. మన విద్యావ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన మానవ వనరులను తయారు చేసి దేశానికి అంతకంటే గొప్ప సేవ చేస్తుంది!

# భారత్‌కు వీటో హక్కు లభించేనా?

విదేశీ వ్యవహారాలలో మొదటి నుంచీ గాంధీజీ ఉపదేశించిన అహింస, శాంతి, సహకారం వంటి విలువల మార్గంలో పయనించే భారత్‌కు అంతర్జాతీయంగా ఎనలేని పలుకుబడి, ప్రతిష్ఠ ఉన్నాయి. విస్తృత ప్రపంచం పట్ల అనుకూల వైఖరితో వ్యవహరించడం, జాతీయ సార్వభౌమత్వాల ప్రాదేశిక సమగ్రతపై రాజీ లేని వైఖరి అవలంబించడం మన విదేశాంగ విధాన మౌలిక స్వభావం. దేశాన్ని పాలించేది ఎవరైనా, అధికారంలో ఉన్నది ఏ పార్టీ అయినా మన విదేశాంగ విధానాన్ని ఎప్పటికప్పుడు బలోపేతం చేయడం గర్వకారణం. ఇటీవల న్యూఢిల్లీ వేదికగా భారత్ ఆతిథ్యం ఇచ్చిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో చైనా మొట్టమొదటిసారిగా భారత్‌కు అనుకూలంగా మాట్లాడి పాకిస్థాన్‌కు ఝలక్ ఇచ్చింది. కశ్మీర్‌లోని పహల్గావ్‌లో అమాయకులైన యాత్రికులపై పాకిస్థాన్ ముష్కరులు దాడిచేసి అమానుషంగా వారిని కాల్చి చంపిన ఉగ్రవాద చర్యను చైనా ఖండించడం భారత్ సాధించిన పాక్షిక దౌత్య విజయంగా చెప్పాలి. అంతేకాదు, బ్రిక్స్ న్యూఢిల్లీ సదస్సులో పాల్గొన్న ఇరాన్ తనపై యుద్ధం చేస్తున్న అమెరికా ప్రస్తావన తీసుకురాకుండా బ్రిక్స్ అజెండాకు పరిమితం కావడం కూడా భారత్ అవలంబించిన దౌత్యనీతిలో భాగమేనని చెప్పాలి. ఆధునిక యుగ ప్రపంచ చరిత్రలో భారత జాతీయోద్యమానికి ఎంతో ప్రత్యేకత ఉంది. బ్రిటిషు వలస పాలకుల అణచివేత, హింస, దోపిడీలకు వ్యతిరేకంగా అహింసా మార్గంలో భారతీయులు చేసిన పోరాటం అంతర్జాతీయ సమాజానికి గొప్ప స్ఫూర్తినిచ్చింది స్వాతంత్ర్యం లభించిన తర్వాత మనం ఏర్పాటు చేసుకున్న సుదృఢమైన రాజ్యాంగం, దాని ద్వారా దేశ పౌరులకు సంక్రమించిన ప్రాథమిక హక్కులు, రాజ్యాంగబద్ధంగా పాలన చేసే ప్రజా ప్రభుత్వాల ఏర్పాటు.. తదితర ప్రజాస్వామ్య పరిణామాలన్నీ ప్రపంచాన్ని విస్తుపోయేలా చేశాయి. ముఖ్యంగా ప్రపంచ దేశాలు రెండుగా చీలి అటు అమెరికా, ఇటు రష్యాల శిబిరాల పక్కన చేరిన సందర్భంలో భారత్ తటస్థ వైఖరి అవలంబించి అలీనోద్యమానికి అంకురార్పణ చేసింది. నాటి పండిట్ నెహ్రూ నుంచి నేటి నరేంద్ర మోదీ వరకు మన విదేశాంగ విధానం మౌలికంగా ఎటువంటి మార్పు లేకుండా కొనసాగుతూ వస్తోంది. ఈ విశిష్టతే అంతర్జాతీయ సమాజంలో భారత్‌కు ఒక ప్రత్యేక ప్రాధాన్యాన్ని సమకూర్చుతోంది.



బ్రిక్స్ న్యూఢిల్లీ సదస్సులో సాధించిన పాక్షిక విజయంతోనే భారత్ సంతృప్తి చెందకూడదు. దౌత్యపరంగా ఇంకా అనేక సవాళ్లు దేశం ముందున్నాయి. పొరుగు పాకిస్థాన్ ఇంకా పక్కలో బల్లెంగానే ఉంది. అంతర్జాతీయ వాణిజ్యంలో వెనుకబడే ఉన్నాము. ఇవన్నీ దేశ సత్వర అభివృద్ధికి అవరోధమవుతున్నాయి. ముఖ్యంగా 1991లో పీవీ నరసింహారావు ప్రభుత్వం ఆనాటి దేశ ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దే క్రమంలో జాతి ప్రయోజనాలకు దీర్ఘకాలంలో జరిగే నష్టాలను బేరీజు వేసుకోకుండా ప్రపంచీకరణ విధానాలను అనుసరించింది. అందులో భాగంగా చేసుకున్న అనేక అంతర్జాతీయ ఒప్పందాలు నేడు భారత్‌కు ప్రతికూలంగా పరిణమించాయి. ఎగుమతులు దిగుమతుల రంగంలో మన సొంత ఉత్పత్తిని పణంగా పెట్టి రాయితీలతో దిగుమతులు అనుమతించాము. దీనివల్ల వ్యవసాయంతో సహా పలు రంగాలు దెబ్బతిన్నాయి. దేశ జనాభాలో సగానికి పైగా ఆధారపడిన మన వ్యవసాయ రంగం విదేశీ సబ్సిడీ ఉత్పత్తుల పోటీని తట్టుకోలేకపోయింది. దేశీయ మార్కెట్లలో తమ ఉత్పత్తులకు సరైన మద్దతు ధర లభించక వ్యవసాయదారులు నష్టాల ఊబిలో కూరుకొని పోతున్నారు. మన రైతాంగానికి రక్షణ కల్పించేందుకు అమెరికాతో సహా వివిధ దేశాలతో కుదుర్చుకున్న వ్యవసాయ, వాణిజ్య ఒప్పందాలను ఇప్పటికైనా సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇందుకు దౌత్యపరమైన సంప్రదింపులే శరణ్యం. అలాగే తయారీ రంగంలో భారత్ అవకాశాలు కోల్పోయింది. ప్రపంచీకరణ వల్ల చైనా తన తయారీ రంగాన్ని ప్రపంచంలోనే అత్యున్నత స్థాయికి చేర్చి 'వరల్డ్ ఫ్యాక్టరీ'గా చేసుకోగలిగింది. పాక్షిక నైపుణ్యాలు కలిగిన కార్మికులకు ఉపాధి కల్పించగలిగే మన తయారీ రంగం దెబ్బ తినడంతో దేశంలో ఉపాధి లేమి ఏర్పడి ఆర్థిక అంతరాలు పెరిగిపోయాయి. ఆర్థిక వ్యవస్థల ప్రపంచీకరణతో ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు రావడంతో వాటిని వెతుక్కుంటూ మన యువ విద్యాధికులు తరలిపోయారు. అంటే దేశీయ వనరులతో చదువుకున్న విద్యావంతుల ప్రతిభ ఇతర దేశాలకు ఉపయోగపడింది! మన విద్యావంతుల ప్రతిభను ఉపయోగించుకొని ఇక్కడే గ్లోబల్ బ్రాండ్లను సృష్టించే అవకాశాన్ని భారత్ కోల్పోయింది.

మరోవైపు బహుళ జాతి సంస్థలు సువిశాల భారతీయ విపణిలో ప్రవేశించడం వల్ల మన సంప్రదాయ కుటీర పరిశ్రమలు, చేనేత కార్మికులు, చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. చిన్న తరహా పరిశ్రమలు చాలా వరకు మూతపడ్డాయి. విద్య, వైద్య రంగాల ప్రైవేటీకరణతో పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం దూరమయ్యాయి. ఆర్థికాభివృద్ధి, సాంకేతిక పురోగతి సాధించినప్పటికీ స్వయం తప్పిదాల వల్ల భారత్ కొన్ని రంగాలలో వెనుకబడి ఉంది. ఈ అంశాలను ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ పదే పదే ప్రస్తావిస్తున్నారు. ఈ అనివార్య ప్రస్తావనలను నాటి పీవీ నరసింహారావు, ఆ తర్వాత డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల వాణిజ్య విధానాలను విమర్శించడంగా చూడడం సబబు కాదు. వర్తమాన ప్రపంచ వాస్తవిక పరిస్థితులకు అనుగుణంగా వాటిని విశ్లేషించాల్సిన అవసరం ఉంది.

ప్రపంచీకరణ కొన్ని దేశాలకు వరంగా, మరికొన్ని దేశాలకు శాపంగా మారిన మాట నిజం. ప్రపంచీకరణ పేరుతో ప్రపంచ వాణిజ్య సంస్థతో భారత్ కుదుర్చుకున్న కొన్ని ఒప్పందాలు నేటికీ మన ఆర్థిక వ్యవస్థ పురోగతికి గుదిబండలుగా ఉన్నాయి. ఈ దృష్ట్యా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 40 శాతం వాటా ఉన్న బ్రిక్స్ దేశాల నడుమ దృఢమైన ఆర్థిక, వ్యాపార, వాణిజ్య సంబంధాలు వర్ధిల్లితే మన దేశానికి చాలా మేలు జరుగుతుంది. ముఖ్యంగా బ్రిక్స్ భాగస్వామ్య దేశాలైన రష్యా, చైనాలతో పటిష్ఠ వాణిజ్య బంధాలను ఏర్పరచుకుంటే అమెరికా ఏకపక్షంగా విధిస్తున్న సుంకాల బెడదను తప్పించుకోవచ్చు. అయితే ఇదంత సులభమేమీ కాదు. ముఖ్యంగా భారత్ పట్ల చైనా నిలకడలేని వైఖరి ప్రదర్శిస్తోంది. భారత్ ఆర్థికంగా బలోపేతం కావడం చైనాకు ఇష్టం లేదన్నది బహిరంగ రహస్యమే. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం లభించకుండా వీటో హక్కు గల చైనా ఎప్పటినుంచో అడ్డుకుంటోంది. భద్రతా మండలిలో సంస్కరణలు అత్యవసరమన్న భారత్ వాదనకు చైనా ఏ మాత్రం మద్దతు ఇవ్వడం లేదు. అంతర్జాతీయ వ్యవస్థను సమానత్వం వైపు నడిపించాలని బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్ పిలుపునిచ్చారు! ఇది, భారత్‌కు వ్యతిరేకంగా చైనా అనుసరిస్తున్న ద్వంద్వ నీతికి నిదర్శనం.

193 దేశాలకు సభ్యత్వమున్న వ్యవస్థగా ఐక్యరాజ్యసమితి ఉన్నప్పటికీ దానికి అనుబంధంగా ఉన్న భద్రతామండలిలో కేవలం ఐదు దేశాలకు మాత్రమే వీటో హక్కుతో కూడిన శాశ్వత సభ్యత్వం ఉంది. దీంతో భద్రతా మండలిలో ముఖ్యంగా ఆ రెండు దేశాల పెత్తనం నడుస్తోంది. ఆశ్చర్యం ఏమిటంటే, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాల నుంచి ఒక్క దేశానికి కూడా భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం లేదు. ఈ ఖండాల దేశాలకూ మండలిలో సముచిత రీతిలో ప్రాతినిధ్యం ఉండాలని భారత్ సహా పలు దేశాలు పదేపదే చేస్తున్న విజ్ఞప్తులు కంఠశోషగానే మిగిలిపోతున్నాయి. భద్రతామండలిలో ఎక్కువ దేశాలకు శాశ్వత ప్రాతినిధ్యం కల్పిస్తే నిర్ణయాలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతుందనే సాకుతో అటువంటి ప్రతిపాదనలను బుట్ట దాఖలు చేస్తున్నారు. ముఖ్యంగా ఏకపక్ష సుంకాల విధింపునకు ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలను తోసిరాజని సొంత నిర్ణయాలను కొన్ని దేశాలు అమలు చేస్తున్నాయని అమెరికా పేరును నేరుగా ప్రస్తావించకుండానే ప్రధాని మోదీ బ్రిక్స్ సదస్సులో తప్పు పట్టడం గమనార్హం. ఐక్యరాజ్యసమితిలో ప్రతి ఒక్కరికి సమాన భాగస్వామ్యం ఉండాలి. భద్రతా మండలి విస్తరణ వాయిదా పడకూడదని మోదీ విస్పష్టంగా చెప్పారు. భారత్ ప్రతిపాదనలను అమలు పరచడానికి 10 సూత్రాలతో ఒక మార్గదర్శక ప్రణాళికను వచ్చే బ్రిక్స్ సమావేశాల నాటికి ఉమ్మడిగా రూపొందించాలని కూడా ఆయన దిశానిర్దేశం చేశారు. బ్రిక్స్ వేదికపై భారత ప్రధానమంత్రి ఇంత స్పష్టంగా అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులు, ప్రయోజనాల గురించి మాట్లాడటం బహుశా ఇదే ప్రథమం. ఇది అంతర్జాతీయ సంబంధాల విషయంలో భారత్ వేసిన ఓ గొప్ప ముందడుగు.

# అత్యంత ప్రాణాంతకమైన జూనోటిక్ వ్యాధి

రేబీస్... నేటికీ నిర్దిష్టమైన చికిత్స విధానం లేని అత్యంత ప్రాణాంతకమైన జూనోటిక్ వ్యాధి. (జంతువుల నుంచి మనుషులకు, అలాగే మనుషుల నుండి జంతువులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్స్ అంటారు). లూయీ పాశ్చర్ 1885లో తొలిసారిగా రేబీస్ నిరోధక టీకాను అభివృద్ధి చేశారు.

ఆయన అందించిన ఈ ఆవిష్కరణే నేటికీ మానవాళికి రేబీస్ బారినుంచి రక్షణ కల్పించే ఏకైక ఆయుధంగా ఉపయోగపడుతోంది. లూయీ పాశ్చర్ వర్ధంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 28న 'ప్రపంచ రేబీస్ దినోత్సవం' నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం 'కలిసికట్టుగా... మరింత బలంగా' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా దాదాపు 59 వేల మంది రేబీస్‌తో మరణి స్తున్నారు. ఇందులో 95 శాతానికి పైగా మరణాలు ఆసియా, ఆఫ్రికా ఖండాల్లోనే సంభవిస్తున్నాయి. భారత దేశంలో ఏటా సుమారు 5,700 మంది మరణిస్తున్నారని జాతీయ అధ్యయ నాలు స్పష్టం చేస్తున్నాయి. బాధితుల్లో ఎక్కువ శాతం 15 ఏళ్లలోపు పిల్లలే ఉండటం విచారకరం. ఈ నేపథ్యంలో 2030 నాటికి కుక్కల కాటు వల్ల సంభ వించే రేబీస్ మరణాలను పూర్తిగా నిర్మూలించాలనేది ప్రపంచ ఆరోగ్య సంస్థ, అంతర్జాతీయ జంతు ఆరోగ్య సంస్థలు నిర్దేశించుకున్న 'జీరో బై 30' ప్రధాన లక్ష్యం.



**ఏడాది తర్వాతా బయటపడొచ్చు!**

రేబీస్ అనేది 'లైసావైరస్' అనే వైరస్ ద్వారా వ్యాప్తి చెంది కేంద్ర నాడీ వ్యవస్థపై దాడి చేసే తీవ్రమైన వ్యాధి. మానవుల్లో నమోదయ్యే రేబీస్ కేసుల్లో దాదాపు 99 శాతం కుక కాటు ద్వారానే వస్తున్నాయి. వ్యాధిగ్రస్థ కుక్కలతో పాటు పిల్లులు, నక్కలు, తోడేళ్లు, గబ్బిలాలు వంటి జంతువుల లాలాజలం ద్వారా కూడా ఈ వైరస్ శరీరంలోకి ప్రవేశిస్తుంది.

రేబీస్ సంక్రమించినప్పుడు జంతువు విపరీతమైన కోపంతో కనిపిస్తుంది. కనపడిన ప్రతి వస్తువును చివరికి చెక్కముక్కలు, రాళ్లను కూడా కొరుకుతుంది. నోటి నుంచి విపరీతంగా లాలాజలం (సొల్లు) కారుస్తుంది. మొరిగే స్వరం మారుతుంది. తన యజమానిని కూడా గుర్తించ లేని స్థితిలో దాడి చేయడానికి ప్రయత్నిస్తుంది. కొన్ని సంద ర్భాలలో వ్యాధిగ్రస్థ కుక్క లేదా జంతువు నిశ్శబ్దంగా ఉండి, అంటు దొక్కలు పడి, వెలుతురును కూడా చూడలేని స్థితిలో ఆహారం, నీరు తీసుకోకుండా ఏదైనా ఒక చీకటి లేదా మరుగు ప్రదేశంలో ఉండి దాదాపు వారంలో చనిపోతుంది. దీనినే 'డంబ్ రేబీస్' అంటారు.

అలాగే మనుషులు పిచ్చికుక్క కాటుకు గురైన తర్వాత 2--3 నెలల నుండి ఏడాది లోపు ఎప్పుడైనా రేబీస్ లక్షణాలు కనపడవచ్చు. కొన్ని అరుదైన సందర్భాల్లో సంవత్సరం తర్వాత కూడా ఈ వ్యాధి సంక్ర మిస్తుంది. మనుషులు వ్యాధిగ్రస్థులు అయినపుడు కుక్క కాటు పడిన చోట దురద, మంట, జ్వరం మొదలవుతాయి. వ్యాధి ముదిరిన తర్వాత నీటిని చూస్తే గొంతు కండరాలు బిగుసుకుపోయి భయ పడటం (హైడ్రోఫోబియా), గాలి తగిలినా వణికిపోవడం (ఏరో ఫోబియా), తీవ్రమైన ఆందోళన వంటి నాడీ సంబంధిత సమస్యలు కనిపిస్తాయి. మనిషి గొంతుక మారిపోయి కుక్క వలె అరుస్తూ దాడి చేసేందుకు ప్రయత్నిస్తారు. చివరకు కోమాలోకి వెళ్ళి మరణిస్తారు.

**నీటుగా కడగటం అతిముఖ్యం**

జంతువు కరిచిన వెంటనే గాయాన్ని ధారాళమైన నీటిధార (రన్నింగ్ వాటర్) కింద సబ్బుతో కనీసం 10 నుండి 15 నిమిషాల పాటు రుద్ది కడగాలి. సబ్బులోని క్షారగుణం వైరస్ పైపొరను నాశనం చేసి, వైరస్ తీవ్రతను దాదాపు 70--80 శాతం అక్కడే తుడిచి పెట్టేస్తుంది. అలాగే గాయంపై కారం, పసుపు, సున్నం, కాఫీ పొడి, ఆకుల పసర్లు వంటివి ఉపయోగించి తమకు తోచిన నాటువైద్యం చేయకూడదు. గాయంపై గట్టిగా కట్టుకట్టడం గానీ, వైద్యుడి సలహా లేకుండా వెంటనే కుట్లు వేయడం గానీ చేయరాదు. ప్రథమ చికిత్స అనంతరం పోవిడోన్ అయోడిన్ వంటి యాంటీ సెప్టిక్ ద్రావణాన్ని పూసి, ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి వెళ్లి టీకాలు వేయించుకోవాలి.

ఇంట్రామస్కులర్ పద్ధతిలో 0, 3, 7, 14, 28వ రోజుల్లో మొత్తం ఐదు డోసులు ఇస్తారు. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందు బాటులో ఉన్న ఇంట్రాడెర్మల్ పద్ధతిలో 0, 3, 7, 28వ రోజుల్లో... మొత్తం నాలుగు మోతాదులుగా టీకాలు వేస్తారు. టీకాలు క్రమం తప్పకుండా వేయించుకోవడం ద్వారా మాత్రమే రేబీస్ నుండి రక్షణ పొందవచ్చు.

దీని నిర్మూలన ఒక్క వైద్య, ఆరోగ్య శాఖతోనే సాధ్యం కాదు. పశు సంవర్ధక శాఖ, స్థానిక సంస్థలు, పెంపుడు జంతువుల యజమానులు, బ్లూ క్రాస్ తదితర జంతుసంక్షేమ సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలి. ఇళ్లలో పెంచు కునే కుక్కలు, పిల్లులకు వాటి యజమానులు మూడవ నెల వయసులోనే మొదటి మోతాదు రేబీస్ టీకా వేయించాలి. ఆ తర్వాత ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా బూస్టర్ డోస్ ఇప్పించి రికార్డు లను భద్రపరచాలి.

వీధి కుక్కల నియంత్రణలో భాగంగా స్థానిక సంస్థలు గ్రామ, నగర స్థాయిలలో పెద్ద ఎత్తున 'యానిమల్ బర్త్ కంట్రోల్' (ఏబీసీ), సామూహిక రేబీస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలి. వీధి కుక్కలను రాయితో కొట్టడం, వాటి ఆహారాన్ని కదిలించడం లేదా నిద్రిస్తున్నప్పుడు వాటిని భయపెట్టడం చేయకూడ దని పిల్లలకు స్పష్టంగా చెప్పాలి. జంతువుల ఆరోగ్యం, మానవ ఆరోగ్యం పరస్పరం ముడిపడి ఉన్నాయనే 'వన్ హెల్త్' విధానమే రేబీస్ రహిత సమాజానికి ఏకైక పరిష్కారం.

# రైతులకు అన్ని విధాల సహాయ సహకారలు, అందిస్తున్న చెన్నూరు సహకార బ్యాంక్

### రైతులకు తక్కువ ఖర్చుతో బంగారం భద్రపరిచే లాకర్ల సౌకర్యం

**ఖమ్మం,సెప్టెంబర్28(సూర్యరేఖ)**చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ)కార్యాలయంలో సోమవారం మహాజన సభ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు ముఖ్యఅతిథిగా హాజరై సంఘం ఆర్థిక పరిస్థితి,రైతులకు అందిస్తున్న సేవలు,ధాన్యం కొనుగోళ్లు,రుణాల వివరాలనుఆయన క్షుణ్ణంగా వెల్లడించారు.1958 మే1న స్థాపించబడిన చెన్నూరు సొసైటీలో ప్రస్తుతం 2,679మంది సభ్యులు ఉండగా,1,860మంది సభ్యులు వ్యవసాయ రుణాలు పొందుతున్నారని,సంఘం షేర్ క్యాపిటల్ రూ.98.62లక్షలు కాగా,వ్యవసాయ రుణాల బకాయిలు రూ.10.32 కోట్లుగా ఉన్నాయన్నారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సంఘం ఆదాయం రూ.54.14లక్షలుగా నమోదైందన్నారు.గత ఆరు సంవత్సరాల కాలంలో 449 మంది సభ్యులకు కొత్తగా రుణాలు మంజూరు చేయగా, మొత్తం రూ.3.88 కోట్ల రుణాలు అందించినట్లు వెల్లడించారు.ప్రస్తుతం15మంది సభ్యులు ద్విచక్ర వాహన రుణాలు పొందగా,వాటికి సంబంధించి అసలు,వడ్డీ కలిపి రూ.11.41లక్షల బకాయిలు ఉన్నట్లు తెలిపారు.అట్టి బకాయిలను తప్పకుండా వసూలు చేసి సొసైటీ అభివృద్ధి పనులకు ఉపయోగించాలని పాలెపు కోరారు.అందులో బాగంగా 2025--26ఆడిట్ నివేదిక ప్రకారం సంఘం 'బి' గ్రేడ్‌లో కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.అనంతరం సొసైటీలో రైతుల కోసం అందుబాటులో ఉన్న బీరువా లాకర్లను అధ్యక్షులు పాలెపు



రామారావు,రైతులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు,మాదల వెంకటేశ్వరరావు,డిసిఓ కార్యాలయ పర్సనల్ ఇంచార్జ్ జగదీష్ కుమార్, డిసిసిబి సూపర్వైజర్ వేల్పుల ప్రవీణ్,సంఘ సెక్రటరీ మెరుగు వెంకటేశ్వర్లు,సొసైటీ డైరెక్టర్లు దేవరపల్లి భాస్కరరావు,కోలా చిన్న వెంకటేశ్వర్లు,పాలెపు రామారావు,కాటమనేని వెంకటేశ్వరరావు,జక్కంపూడి కిషోర్,కొంగుల నాగేంద్రమ్మ,బండి శ్రీనివాసరావు,మొగిలి రాములు,గ్రామ పెద్దలు చెరుకూరి శంకర్రావు,కొడిశాన సర్వేశ్వరరావు,శీలం రామిరెడ్డి,సొసైటీ సిబ్బంది,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెంపుడు జంతువుల ఆరోగ్యంపై అప్రమత్తతే రక్షణ..

### మందమర్రిలో 45కుక్కలకు ఉచిత రేబీస్ టీకాలు..

### కుక్కలు,పిల్లులకు సకాలంలో టీకాలు వేయించాలని పశువైద్య కేంద్రం సూచన

**మందమర్రి,సెప్టెంబర్28(సూర్యరేఖ)** పెంపుడు జంతువుల ద్వారా రేబీస్ వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు మందమర్రి ప్రాథమిక పశువైద్య కేంద్రం చర్యలు చేపట్టింది.ప్రపంచ రేబీస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 45కుక్కలకు ఉచితంగా రేబీస్ వ్యాధినిరోధక టీకాలు వేశారు.రేబీస్ వ్యాధి పట్ల ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పశువైద్య సిబ్బంది పేర్కొన్నారు.1885లో లూయీ పాస్చర్ రేబీస్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేయడంతో ఈవ్యాధి నియంత్రణకు మార్గం సుగమమైందన్నారు.ఆయన జ్ఞాపకార్థం ప్రతి ఏడాది సెప్టెంబర్ 28న ప్రపంచ రేబీస్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**టీకాలతోనే రేబీస్‌కు అడ్డుకట్ట..**

కుక్కలు,పిల్లులకు సకాలంలో టీకాలు వేయించకపోవడం వల్ల రేబీస్ వ్యాధి సోకే ప్రమాదం ఉంటుందని పశువైద్యులు హెచ్చరించారు. ముఖ్యంగా కుక్కకాటుకు గురైన సందర్భాల్లో నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యుల సూచనలు పాటించాలని తెలిపారు.పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రేబీస్ టీకాలు వేయించడం ద్వారా వాటితో పాటు వాటి యజమానులు, చుట్టుపక్కల ప్రజల భద్రతను కూడా కాపాడవచ్చని




సూచించారు.మందమర్రి ప్రాథమిక పశువైద్య కేంద్రంలో రేబీస్ వ్యాధినిరోధక టీకాలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పెంపుడు జంతువులకు సకాలంలో టీకాలు వేయించాలని పశువైద్య కేంద్రం తరఫున వైద్యుడు తిరుపతి కోరారు.

# నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం..

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్28(సూర్యరేఖ)**శేరిలింగంపల్లి మండలం ఆర్యవైశ్య మహాసభ తరపున నూతన అధ్యక్షుడితో పాటు మహిళా సంఘం,యువజన సంఘం నాయకుల ప్రమాణ స్వీకారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు,రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకుల సమక్షంలో 600మంది సభ్యుల సమక్షంలో కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణతో పాటు, రేణిగుంట్ల గణేష్ కోశాధికారి,అర్థం లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు పలమట్ల ఆనంద్ బాబు,ఉప్పల్ బాగాయత్ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ తో పాటు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గందే సురేష్,బిల్లకంటి కిరణ్ గుప్తా ప్రధాన కార్యదర్శి వనపర్తి బద్రీనాథ్ హాజరవడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు సామ్రాజ్యలక్ష్మి, కోశాధికారి పలబట్ల శ్రీదేవ కూడా హాజరవడం జరిగింది.వీరందరి సమక్షంలో నూతన అధ్యక్షులుగా మాశెట్టి ప్రభాకర్,ప్రధాన కార్యదర్శిగా పోల కోటేశ్వరరావు,కోశాధికారిగా బాదం సర్వలింగం ప్రమాణ స్వీకారం చేశారు.వీరితో పాటు బస్తీ సంఘాల నుండి ఎన్నిక చేసిన నాయకులు ఉపాధ్యక్షులు,సంయుక్త కార్యదర్శి,ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ గా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.దీని తర్వాత శేరిలింగంపల్లి మండల మహిళా సంఘం తరపున శ్రీవారి రేఖగుప్తా, అధ్యక్షురాలుగా ఉప్పుగండ్ల లావణ్యగుప్తా,ప్రధాన కార్యదర్శిగా బాదం లక్ష్మీగుప్తా,కోశాధికారిగా ప్రమాణ స్వీకారం చేశారు.వీరందరితోపాటు ఏడు సంఘాల బస్తీల నుండి ఎన్నికచేసిన వివిధ నాయకులు, మహిళా మణులు ఉపాధ్యక్షులుగా,సంయుక్త కార్యదర్శిగా ఆర్గనైజింగ్ సెక్రటరీస్ గా ఎన్నిక



చేయడం,వారి ప్రమాణస్వీకారం కూడా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి మండలం ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం నాయకులు అన్నవరం హరిగుప్తా,అధ్యక్షులుగా కొత్తూరి మధుసూదన్ గుప్తా,ప్రధాన కార్యదర్శిగా చిన్నం సతీష్,కోశాధికారిగా ప్రమాణ స్వీకారం చేశారు.అలాగే ఏడు బస్తీ సంఘాల నుండి నాయకులను ఎంచుకొని సంయుక్త కార్యదర్శి ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ గా ఎన్నిక చేయడం, ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన బంధుమిత్రులు,అన్ని బస్తీ సంఘాల నాయకులు కొక్కల్ల బాలరాజు,ఉప్పుగండ్ల ఆనంద్,ఎంఎన్ బాబు ,ముక్క పృథ్వీగుప్తా,నూకల సందీప్,బాదం భాస్కర్ కలుపుకొని, వీరందరితో పాటు చేదోడు వాదోడుగా నిలిచి ప్రమాణ స్వీకారం కార్యక్రమం దిగ్విజయం చేయడానికి ముఖ్యపాత్ర పోషించిన గోలి రాజు శేరిలింగంపల్లి ఫౌండర్ ప్రెసిడెంట్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మాశెట్టి ప్రభాకర్ గుప్తా,పోలా కోటేశ్వరరావు,బాదం శర్వలింగంతో పాటు,మహిళా సంఘం నాయకులు, యువజన సంఘం నాయకులు కూడా వారి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## సర్ ప్రక్రియపై అభ్యంతరాలు..ఎన్నికల సంఘం తీరుపై కాంగ్రెస్ ఆగ్రహం..





**కామారెడ్డి,సెప్టెంబర్28(సూర్యరేఖ)** ఓటు హక్కుపరిరక్షణ,పారదర్శకమైన ఓటర్ల జాబితా కోసం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐసీసీ ,టీపీసీసీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్,జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సర్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సర్ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.సిఈసి జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని,ఆయనపై విచారణ జరిపి అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఈసి జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ..కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం,ప్రధాని నరేంద్ర మోదీ,కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎన్నికల సంఘంపై ప్రభావం చూపుతున్నారని ఆరోపించారు. తమకు అనుకూలమైన ఓట్లను కొనసాగిస్తూ, వ్యతిరేకంగా ఉన్న ఓట్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని వారు ఆరోపించారు.ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు.సర్ ప్రక్రియ అనంతరం ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో తిరిగి ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.ఓటర్ల జాబితాలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా, ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు.

## పేద కుటుంబానికి అండగా నిలిచిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### నిమ్స్ డైరెక్టర్‌తో మాట్లాడి అత్యవసర వైద్యం అందించాలని ఆదేశం..

### ఎల్‌వోసీ ద్వారా వైద్య ఖర్చులు అందిస్తామని భరోసా..





**చిలుకానగర్,సెప్టెంబర్ 28(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం చిలకనగర్ డివిజన్‌కు చెందిన పొన్నబోయిన సుధాకర్ తమ్ముడు పొన్నబోయిన లక్ష్మణ్ గత కొన్ని రోజులుగా తీవ్రమైన బ్రెయిన్ ట్యూమర్ సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం చిలుకానగర్ డివిజన్‌కు చెందిన గుడి మధుసూదన్ రెడ్డి ద్వారా తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే స్పందించారు.బాధితుడి ఆరోగ్య పరిస్థితిపై ఎమ్మెల్యే ఆరా తీసి,నిమ్స్ ఆసుపత్రి డైరెక్టర్‌తో మాట్లాడి లక్ష్మణ్‌కు తక్షణమే అత్యవసర వైద్యం అందించాలని కోరారు.వైద్య ఖర్చుల విషయంలో కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దని,ప్రభుత్వం ద్వారా ఎల్‌వోసీ అందించడంతో పాటు అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.అనంతరం ఆసుపత్రికి వెళ్లిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బాధితుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచి,వైద్యం అందించేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యేకు బాధితుడి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం..





**మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** ఉప్పల్ వార్డు కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలోని అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో 15లక్షల నూతన రేషన్ కార్డులను మంజూరు చేసిందని గుర్తు చేశారు.రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందడంతో పాటు,ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల ప్రయోజనాలు కూడా లబ్ధిదారులకు చేరుతున్నాయని తెలిపారు. రూ.500కే గ్యాస్ సిలిండర్,సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,అర్హత కలిగిన కుటుంబాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా, పారదర్శకంగా అందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు ఈగ అంజయ్య,బీరప్పగడ్డ డివిజన్ అధ్యక్షులు ఆకిటి ఆగమ్ రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ ,తుమ్మల దేవి రెడ్డి,డి.సి.సి.వైస్ ప్రెసిడెంట్ బొట్టు రాజేష్,సల్లా ప్రభాకర్ రెడ్డి,బూసం రఘునాథ్ రెడ్డి,గూడె భాస్కర్, ఏ.సూర్య యాదగిరి,షామీర్ పేట్ బలవం తరెడ్డి, రఘు,హనుమంతు,డి.శ్రీనివాస్,పల్లె రమేష్,మల్లేష్, బచ్చు రాము ,బాబూ, ఆతిఫ్,ఆదిల్,ఈగ వాసు, అఖిల్, వాహిద్ తదితరులు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,రేషన్ కార్డు లబ్ధిదారులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సేవా సంపర్క్ అభియాన్‌లో భాగంగా హబ్సిగూడలో అంగన్ మిలన్ సేవా కార్యక్రమం..





**హబ్సిగూడ,సెప్టెంబర్28(సూర్యరేఖ)**ప్రధాని నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవా సంపర్క్ అభియాన్‌లో భాగంగా హబ్సిగూడ డివిజన్‌లో అంగన్ మిలన్ సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.హబ్సిగూడ డివిజన్ మహిళా మోర్చా నాయకురాలు గీతాసాదినేని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు,తల్లిదండ్రుల సేవలను గుర్తిస్తూ వారిని ఘనంగా సన్మానించారు.కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి,రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీదేవి/శ్రీవాణి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మహిళలు,అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు,ఇతర సేవా సిబ్బంది సమాజానికి అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని అన్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమాజంలో సేవా భావాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రధాని నరేంద్రమోదీ జన్మదినోత్సవాన్ని కేవలం వేడుకలకు పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువయ్యే విధంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. సేవా సంపర్క్ అభియాన్ ద్వారా ప్రజలతో మమేకమై, అవసరమైన వారికి సహాయం అందిస్తూ సమాజ సంక్షేమానికి కృషి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలు లతారెడ్డి,శ్రావంతి,నీతూసింగ్, డివిజన్ జనరల్ సెక్రటరీ ప్రవీణ్ చింతకింది,ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షుడు అలకపురి సురేష్, కనవత్ రాజు,రంగ రవి,తదితరులు పాల్గొన్నారు.బీజేపీ నాయకులు,మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు,అంగన్‌వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు,స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సర్ అక్రమాలపై కాంగ్రెస్ భారీ నిరసన ర్యాలీ..

**పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ నుంచి భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు**




**ఉప్పల్,సెప్టెంబర్28(సూర్యరేఖ):**సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)ప్రక్రియలో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలు,అవకతవకలకు నిరసనగా కేంద్ర ఎన్నికల సంఘం తీరును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. నెక్లెస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి బషీర్‌బాగ్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ఈ నిరసన ర్యాలీ కొనసాగింది. కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అనుసరిస్తున్న ఏకపక్ష వైఖరికి వ్యతిరేకంగా నిర్వహించిన ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఉప్పల్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లి నిరసన ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు,ఉప్పల్ నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్లు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యువజన నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.సర్ ప్రక్రియలో చోటుచేసుకున్నట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై ఎన్నికల సంఘం సమగ్రంగా స్పందించాలని,ప్రజాస్వామ్య ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటరు జాబితా.. సవరణలో భాగంగా కొత్త ఓటర్లుకి ఫామ్6



**సికింద్రాబాద్ సెప్టెంబర్28(సూర్యరేఖ)**భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్షవ్ రెవిషన్ (ఎస్ఐఆర్)2026లో భాగంగా సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీర్యాల రాజేందర్ యాదవ్ ఈఫామ్ -6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.ప్రజలందరూ బిఎల్ఓలకు సహకరించి, తమ ఓటు హక్కును సరిచూసుకోవాలని,అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని కోరడమైనది.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు ర్యాల సురేఖ రాజేందర్ యాదవ్ మరియు మహిళా నాయకురాలు రూత్ క్లారి,కస్తూరి,సంతోషి కాంగ్రెస్ నాయకలు మల్లికార్జున,గడ్డం మహేందర్,టెంపుల్ శ్రీనివాస్,రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## నాచారం--హెచ్ఎంటీ నగర్ అభివృద్ధి పనులపై ఎస్.ఈ.రమేష్ బాబుతో సాయిజెన్ శేఖర్ చర్చ



**నాచారం,సెప్టెంబర్28(సూర్యరేఖ)**నాచారం,హెచ్ఎంటీ నగర్ డివిజన్లలో కొనసాగుతున్న,చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ఉప్పల్ జోన్ ఎస్ఈ రమేష్ బాబుతో సమావేశమై చర్చించారు.ఈ సందర్భంగా నాచారం రైతు బజార్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో నిర్మించనున్న మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ పనులకు సంబంధించి ఇప్పటివరకు టెండర్ ప్రక్రియ ఎందుకు పూర్తికాలేదని సాయిజెన్ శేఖర్ ప్రశ్నించారు.దీనిపై ఎస్ఈ రమేష్ బాబు స్పందిస్తూ, సాంకేతిక సమస్య కారణంగా టెండర్ ప్రక్రియలో కొంత ఆలస్యం జరిగిందని,ప్రస్తుతం ప్రతిపాదనను కమిషనర్‌కు పంపించామని, త్వరలోనే టెండర్ ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు.అలాగే జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద ముంపు సమస్య పరిష్కారానికి మంజూరైన సుమారు రూ.50లక్షల విలువైన పనులను తక్షణమే ప్రారంభించాలని సాయిజెన్ శేఖర్ కోరారు.ఎర్రగుంట హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి రూ.3 కోట్ల నిధులు మంజూరై, టెండర్ ప్రక్రియ కూడా పూర్తయినందున,ఇక ఎలాంటి జాప్యం లేకుండా పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను కోరారు.అదేవిధంగా ఇప్పటికే మంజూరైన ఇందిరానగర్ రోడ్లు, బాపూజీనగర్ రోడ్లు, సరస్వతీనగర్ మెయిన్ రోడ్డు,మిగిలిన భవానీనగర్ రోడ్లు,గాంధీనగర్ రోడ్డు,కౌండిన్యనగర్ రోడ్డు, శ్రీనగర్ కాలనీ మెయిన్ రోడ్డు,హనుమాన్‌నగర్ రోడ్లు, దుర్గానగర్ రోడ్లు,రామ్‌రెడ్డినగర్ రోడ్డు తదితర అభివృద్ధి పనులను కూడా వెంటనే ప్రారంభించాలని సాయిజెన్ శేఖర్ కోరారు.మంజూరైన అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణికి మూడు దరఖాస్తులు..



**నిజాంపేట,సెప్టెంబర్28(సూర్యరేఖ)**మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖకు సంబంధించి మూడు దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.మండల ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి,ఏపీఎం అశోక్,మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాఘవేంద్రనగర్ కాలనీలో చెత్తను తొలగించి పార్కుగా అభివృద్ధి చేయాలి..





ఆకతాయిలకు అడ్డాగా మారిన దోబీఘాట్ వెనుక ప్రాంతం..

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్

**బీరప్పగడ్డ,సెప్టెంబర్28(సూర్యరేఖ)** బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో దోబీఘాట్ వెనుక భాగంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి,ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కోరారు.రాఘవేంద్రనగర్ కాలనీలో చెత్త పేరుకుపోవడంతో పాటు వర్షాకాలంలో వర్షపు నీరు నిలిచి ఆ ప్రాంతం బురదమయంగా మారుతోందని, పందులు,కుక్కల సంచారంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. దీనివల్ల డెంగ్యూ,మలేరియా వంటి విషజ్వరాలు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ఈ సమస్యపై బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,కాలనీ వాసులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాధిక గుప్తాకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన అధికారులు సోమవారం ఎస్సీ రమేష్ బాబు,డీ.ఈ వెన్నెల్ గౌడ్,ఏఈ రాజ్ కుమార్‌లతో కలిసి రాఘవేంద్రనగర్ కాలనీలోని దోబీఘాట్ వెనుక ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ...కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు అక్కడ ఆవులు,గేదెలను కట్టివేయడంతో పాటు గడ్డి మోపులను నిల్వ చేస్తున్నారని తెలిపారు. రాత్రి వేళల్లో ఆకతాయిలు,గంజాయి సేవించే వ్యక్తుల సంచారంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ఆ ప్రాంతాన్ని వెంటనే శుభ్రపరచడంతో పాటు 9 అడుగుల ఎత్తైన ప్రహరీ గోడ నిర్మించాలని, ఇరువైపులా గేట్లు ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి,ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర నగర్ కాలనీ వాసులు దేవేందర్ రెడ్డి,శ్రీధర్,మధుసూదన్ రెడ్డి,రజనీ, సిరి వర్ధన్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రేడియేషన్ చికిత్సలో 'ఎంఆర్ లినాక్' సరికొత్త విప్లవం..

ట్యూమర్‌ను మిల్లీమీటర్ స్థాయిలో గుర్తించి కచ్చితమైన చికిత్స..

క్యాన్సర్ రోగులకు తగ్గనున్న దుష్ప్రభావాలు ..

డాక్టర్ మణిదీప్ పెద్ది




**మంచిర్యాల,సెప్టెంబర్28(సూర్యరేఖ)** క్యాన్సర్ చికిత్సలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో రేడియేషన్ థెరపీ మరింత కచ్చితత్వంతో నిర్వహించే అవకాశం ఏర్పడిందని యశోదా హాస్పిటల్స్--హైటెక్ సిటీ కన్సల్టెంట్ రేడియేషన్ అంకాలజిస్టు డాక్టర్ మణిదీప్ పెద్ది తెలిపారు.రేడియేషన్ చికిత్సలో ఎంఆర్ లినాక్ సాంకేతికత కొత్త యుగానికి నాంది పలుకుతోందని పేర్కొన్నారు.సోమవారం నార్తిన్ హోటల్ లో యశోదా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేడియేషన్ చికిత్స తీసుకునే రోగుల్లో సైడ్ ఎఫెక్ట్స్‌పై ఆందోళన సహజమన్నారు.ఈ భయాలను తగ్గించడంతో పాటు,క్యాన్సర్ కణితిపై అత్యంత కచ్చితంగా రేడియేషన్ అందించేందుకు ఎంఆర్ లినాక్ ఉపయోగపడుతుందని వివరించారు.ఎంఆర్ లినాక్‌లో ఎంఆర్ఐ స్కాన్, లీనియర్ యాక్సిలేటర్ (లినాక్)సాంకేతికతలు ఒకే వ్యవస్థలో పనిచేస్తాయని తెలిపారు.ప్రతి రోజు చికిత్స ప్రారంభానికి ముందు ఎంఆర్ఐ స్కాన్ ద్వారా ట్యూమర్ పరిమాణం, ఆకారం, స్థానం వంటి వివరాలను గుర్తించి, దానికి అనుగుణంగా చికిత్సను సర్దుబాటు చేయవచ్చన్నారు.దీంతో ఆరోగ్యకరమైన అవయవాలకు రేడియేషన్ ప్రభావాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించవచ్చని పేర్కొన్నారు. ప్రోస్టేట్, రెక్టల్,యుటరస్,సర్విక్స్,బ్లాడర్, ఊపిరితిత్తులు, ప్యాంక్రియాస్,బ్రెయిన్ ట్యూమర్ల వంటి పలు రకాల క్యాన్సర్ల చికిత్సలో ఈ సాంకేతికత ఉపయోగపడుతుందని డాక్టర్ మణిదీప్ పెద్ది తెలిపారు. ముఖ్యంగా మెదడు కణితుల విషయంలో ఎంఆర్ఐ గైడెన్స్ ద్వారా ట్యూమర్‌ను స్పష్టంగా గుర్తించి మిల్లీమీటర్ స్థాయి కచ్చితత్వంతో రేడియేషన్ అందించే అవకాశం ఉంటుందన్నారు. కొన్ని ఎంపిక చేసిన కేసుల్లో ఎంఆర్ లినాక్ ద్వారా తక్కువ వ్యవధిలోనే చికిత్స పూర్తిచేసే అవకాశం ఉంటుందని తెలిపారు.కొన్ని సందర్భాల్లో ఐదు రోజుల్లోనే చికిత్స పూర్తయ్యే ప్రోటోకాల్స్ ఉన్నాయని వివరించారు.యశోదా హాస్పిటల్స్--హైటెక్ సిటీలో రెండేళ్ల క్రితం ఎంఆర్ లినాక్ సాంకేతికతను ప్రవేశపెట్టినట్లు డాక్టర్ మణిదీప్ పెద్ది తెలిపారు. దేశ, విదేశాలకు చెందిన పలువురు రోగులకు ఈ విధానంలో చికిత్స అందించినట్లు పేర్కొన్నారు. రేడియేషన్ చికిత్సలో అధిక కచ్చితత్వంతో పాటు ఆరోగ్యకరమైన కణజాలాన్ని రక్షించడంలో ఈ సాంకేతికత ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో యశోదా హాస్పిటల్స్--హైటెక్ సిటీ మేనేజర్(ఆంకాలజీ)పత్తిపాక శ్రీకాంత్,అసిస్టెంట్ మేనేజర్ పాలకుర్తి నవీన్‌తో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా టి.వై.జె.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా.తనుగుల జితేందర్ రావు జన్మదిన వేడుకలు







**అందోల్ ప్రతినిధి,సెప్టెంబర్28(సూర్యరేఖ)** తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి.వై.జె.ఎఫ్)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. తనుగుల జితేందర్ రావు జన్మదిన వేడుకలు సోమవారం హైదరాబాద్ కాప్రాలోని టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర యూనియన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.టి.వై.జె.ఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు,యూనియన్ ప్రతినిధులు, సభ్యులు, మిత్రబృందం ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఆత్మీయ వాతావరణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా డా. జితేందర్ రావును గజమాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కేక్ కట్ చేసి,ఆయనకు ఆరోగ్యం, ఆనందం,ఆయురారోగ్యాలు,మరెన్నో విజయాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా భారతరత్న,మాజీ ప్రధానమంత్రి శ్రీపివి. నరసింహారావు కుమారుడు,టి.వై.జె.ఎఫ్ ఛాంబర్స్ కమిటీ చైర్మన్ శ్రీపి.వి.ప్రభాకర్ రావుకి తనకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నందుకు డా.తనుగుల జితేందర్ రావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం,సంస్థాగత కార్యక్రమాలు, వృత్తిపరమైన అంశాల్లో శ్రీపివి.ప్రభాకర్ రావు, సహకారం,ప్రోత్సాహం తనకు ఎప్పటికీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.టి.వై.జె.ఎఫ్ అభివృద్ధి కోసం పరస్పర సహకారంతో ముందుకు సాగుతామని డా. జితేందర్ రావు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ...జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధి,హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్ తదితర అంశాలపై డా.తనుగుల జితేందర్ రావు చేస్తున్న కృషిని అభినందించారు. జర్నలిస్టుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు,యువ జర్నలిస్టులకు మార్గనిర్దేశం చేస్తూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. టి.వై.జె.ఎఫ్‌ను రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేస్తూ జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం కోసం మరింతగా పనిచేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.జన్మదిన వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికీ డా.తనుగుల జితేందర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.జర్నలిస్టుల ఐక్యత,పరస్పర సహకారం,వృత్తి గౌరవాన్ని కాపాడేందుకు తన వంతు కృషి ఎల్లప్పుడూ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర ప్రతినిధులు, రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన జర్నలిస్టులు, యూనియన్ సభ్యులు,మిత్రులు,శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని డా.జితేందర్ రావుకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, టివైజెఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ రాష్ట్ర కోశాధికారి ఎల్ మమత,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ జగత్ కృష్ణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ షేక్ దస్తగిరి, మహమ్మద్ షకీల్ లడ్డు, మమ్మద్ ఆబిద్, లక్ష్మణ్, సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ నరేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ జెల్ల భాగయ్య,ఎగ్జిక్యూటివ్ నెంబర్ జిల్లా ప్రకాష్, అందోల్ ప్రెసిడెంట్ నాగరాజు,వైస్ ప్రెసిడెంట్ ఈ.రాజు,సంగారెడ్డి టౌన్ వైస్ ప్రెసిడెంట్ మహేందర్, ఎగ్జిక్యూటివ్ నెంబర్ చంద్రకళ,తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు కష్టాలకు ఇన్వర్టర్లను ఆశ్రయిస్తున్న వ్యాపారులు..




**నిజాంపేట,సెప్టెంబర్28(సూర్యరేఖ)**మండల కేంద్రంలో తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతుండటంతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.ఇంటర్నెట్ సెంటర్లు, ఇతర దుకాణాల నిర్వాహకులు విద్యుత్ అంతరాయంతో ఇన్వర్టర్లను ఆశ్రయిస్తున్నారు.గతంలో విద్యుత్ సరఫరా మెరుగ్గా ఉండేదని, ప్రస్తుతం తరచూ అంతరాయం ఏర్పడుతుండటంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు.తెలంగాణలో ఆనాటి రోజులు తెస్తాడు అని సీఎం రేవంత్ రెడ్డి అన్న పదానికి ఇది నిదర్శనం అని చెప్పవచ్చు..అలాగే మండల కేంద్రంలో సుమారు అరగంటకోసారి విద్యుత్ నిలిచిపోతుండటంతో విద్యుత్‌పై ఆధారపడిన వ్యాపారాలు,ప్రభుత్వ కార్యాలయాల కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోందని తెలిపారు.విద్యుత్ అంతరాయాల సమస్యను అధికారులు పరిశీలించి,తరచూ సరఫరా నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## విజ్ఞాన్ జ్యోతి గ్రామర్ హైస్కూల్‌లో సేవా సంకల్ప అభియాన్ చిత్రలేఖన పోటీలు..




**రామంతాపూర్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** భారత ప్రధాని నరేంద్రమోదీ 25ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా మేడ్చల్--మల్కాజ్‌గిరి అర్బన్ జిల్లా పరిధిలో పాఠశాల స్థాయి విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. రామంతాపూర్‌లోని వెంకటరెడ్డినగర్ డివిజన్ పరిధిలో గల విజ్ఞాన్ జ్యోతి గ్రామర్ హైస్కూల్ ఆవరణలో ఈ పోటీలు జరిగాయి.మోదీ 25ఏళ్ల ప్రజాసేవ,అంకితభావం,అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా వివిధ రంగాల్లో సాధించిన ప్రగతి,విజయాలు,సేవా కార్యక్రమాలు తదితర అంశాలపై విద్యార్థులు తమ చిత్రాల ద్వారా ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో సేవా సంకల్ప అభియాన్ ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొరిగే కృష్ణ,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్,వేములకొండ సోమశేఖర్, పాఠశాల ప్రిన్సిపల్ వేములకొండ రేణుక,స్కూల్ కోఆర్డినేటర్ నవనీత, ఉపాధ్యాయులు రాణి,అంబిక,కృష్ణవేణి, మమత,మౌనిక, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నెక్లెస్ రోడ్డు వద్ద నిరసన ర్యాలీలో పాల్గొన్న హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు

కంది శ్రవణ్ కుమార్ రెడ్డి,హబ్సీగూడ నేతలు



**హబ్సిగూడ,సెప్టెంబర్28 (సూర్యరేఖ)** ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)ప్రక్రియలో జరిగిన అక్రమాలు,అవకతవకలపై కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష ధోరణికి వ్యతిరేకంగా నెక్లెస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం నుండి ట్యాంక్ బండ్ మీదుగా బషీర్ బాగ్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.కేంద్రంలోని బీజేపీ, ప్రధాని మోదీ, కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం ముందు ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)పిలుపుమేరకు జరిగిన ఈ నిరసన ర్యాలీలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యుల శ్రీధర్ బాబు, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.శ్రవణ్ కుమార్ రెడ్డితో పాటు హబ్సీగూడ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వాసు నాయక్,ఉప్పల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మేకల శివ,ఉప్పల్ నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్లు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

## శాస్త్రీయ సాగుతో రైతుకు లాభం..

వరి రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన..

సాగు ఖర్చులు తగ్గించుకోవాలని సూచన..



**మందమర్రి,సెప్టెంబర్28(సూర్యరేఖ)**వరి సాగులో పెట్టుబడి వ్యయాన్ని తగ్గించి మెరుగైన దిగుబడులు సాధించేందుకు రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని వ్యవసాయ అధికారులు సూచించారు.పులిమడుగు గ్రామంలో ధరావత్ రాజు వరి క్షేత్రంలో సోమవారం ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన క్షేత్ర పాఠశాలలో రైతులకు పలు సూచనలు చేశారు.వరి పంటలో ఎరువుల వినియోగం నుంచి చీడపీడల నియంత్రణ వరకు సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలని చెన్నూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ తెలిపారు.నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ అవసరమైన మేరకే ఎరువులను వినియోగించాలని సూచించారు.పంటను నిరంతరం పరిశీలిస్తూ చీడపీడల ఉనికిని గుర్తించి సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని చెప్పారు.వ్యవసాయశాఖ అందించే సాంకేతిక సూచనలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని,పంట సాగులో ఎదురయ్యే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే తగిన సలహాలు అందిస్తామని తెలిపారు.శాస్త్రీయ సాగు విధానాలతో నాణ్యమైన దిగుబడులు సాధించడంతో పాటు అనవసరమైన పెట్టుబడి ఖర్చులను నియంత్రించుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారి సైండ్ల కనకరాజు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చలో సిరిసిల్ల పోస్టర్ల ఆవిష్కరణ



**కామారెడ్డి.సెప్టెంబర్28(సూర్యరేఖ)**ఈనెల 30వ తేదీన సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ రూపొందించిన "చలో సిరిసిల్ల"పోస్టర్లను సోమవారం కామారెడ్డి పట్టణంలోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విడుదలచేశారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు,ఇలియాస్ అలీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్,డీసీసీ ఉపాధ్యక్షుడు పండ్ల రాజు పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న సిరిసిల్ల బహిరంగ సభకు కామారెడ్డి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్లి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి గ్రామం నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని చలో సిరిసిల్ల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు గంపప్రసాద్, నౌసీ నాయక్,అజ్మత్,డేవిడ్,ఖదీర్,ఆనంద్ రెడ్డి, కిషన్ రావు పంతులు,లక్కపతిని గంగాధర్,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ..



**శివంపేట్ సెప్టెంబర్ 28 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా క్యాంప్ ఆఫీస్ నుండి కలెక్టర్ ఆఫీస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ టిపిసిసి కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష ధోరణికి నిరసనగా అలాగే సర్ ప్రక్రియలో జరిగిన అక్రమాలు అవకతవకలను నిరసిస్తూ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం మరియు జ్ఞానేష్ కుమార్ ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.అక్రమ ఓటు చోరీ అరికట్టాలని అలాగే కలెక్టర్ ప్రతిమ సింగ్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.దేశ వ్యాప్తంగా భారీ ర్యాలీ నిరసన వ్యక్తం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్,మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్,మెదక్ జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్,డిసిసి కార్యదర్శి స్వాతి,డిసిసి జనరల్ సెక్రెటరీ మేఘమాల,మాజీ జెడ్పిటిసి రమణ,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంటీ నగర్‌లో ఘనంగా సంకల్ప్ అభియాన్..

అంగన్వాడీ కేంద్రాల సందర్శన..చిన్నారులకు పండ్లు, బిస్కట్ల పంపిణీ చేసిన పోతగాని గోపాల్ గౌడ్





**నాచారం,సెప్టెంబర్28(సూర్యరేఖ)** ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో హెచ్ఎంటీ నగర్ డివిజన్ పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులతో ఆత్మీయంగా ముచ్చటించిన నాయకులు,వారికి పండ్లు,బిస్కట్లు పంపిణీ చేశారు.అనంతరం చిన్నారుల సంరక్షణ,బాగోగులను పర్యవేక్షిస్తున్న అంగన్వాడీ టీచర్లు,ఆయాలను శాలువాలతో సత్కరించారు. చిన్నారుల సంక్షేమం కోసం అంగన్వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలను వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు యోగేశ్వర్ రెడ్డి,రాజిరెడ్డి,ఎం.డి .అన్వర్,వేణుగోపాల్, శేఖర్ గుప్తా,క్రాంతికుమార్,మంజులవాణి,పార్వతి తదితరులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమలానగర్ అయ్యప్పస్వామి ఆలయంలో శ్రీమద్భాగవత సప్తాహయజ్ఞం ..





**కాప్రా,సెప్టెంబర్ 28(సూర్యరేఖ)** కమలానగర్‌లోని అయ్యప్పస్వామి ఆలయంలో రామధర్మ ప్రచారసభ--భాగ్యనగర్ ఆధ్వర్యంలో శ్రీమద్భాగవత సప్తాహయజ్ఞం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 3,2026వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.శ్రీమద్భాగవత ప్రవచనకర్త త్రిక్కొడితానం విశ్వనాథన్ ఆచార్యులుగా వ్యవహరించనున్నారు.సప్తాహ యజ్ఞంలో భాగంగా ప్రతిరోజూ ఉదయం గణపతి హోమం,లలితా సహస్రనామ పారాయణం,గ్రంథ పూజ,భాగవత పారాయణం ,ప్రవచనాలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా భాగవత కథా పారాయణం, వివిధ అవతారాల విశేషాలు,ధార్మిక ప్రవచనాలు భక్తులకు అందించనున్నారు.అక్టోబర్ 3న సప్తాహ యజ్ఞం ముగింపు సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు, కలశాభిషేకం,దీపారాధన తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీమద్భాగవత సప్తాహయజ్ఞాన్ని విజయవంతం చేయాలని రామధర్మ ప్రచారసభ--భాగ్యనగర్ నిర్వాహకులు కోరారు.

## కంకర పోశారు రోడ్డు మరిచారు..

అరిచేతుల్లో ప్రజల ప్రాణాలు..





**అందోల్ ప్రతినిధి,సెప్టెంబర్28(సూర్యరేఖ)** అందోల్ మండలం సంగుపేట నుండి ఇటిక్యాల వరకు రోడ్డు కంకర పోశారు మర్చిపోయారు. ఇటిక్యాల,ముది మాణిక్యం,పోతిరెడ్డిపల్లి, సంగుపేట్, గ్రామ ప్రజలు జోగిపేటకు రావాలంటే వాళ్ళ ప్రాణాలు అరి చేతిలో పెట్టుకొని వస్తున్నారు.ఎందుకంటే కంకర పోశారు కాంట్రాక్టర్ మర్చిపోయారు.ఆ రోడ్డుపైన ద్విచక్ర వాహనాలు తమ గ్రామాలకు వచ్చి వెళ్లేటప్పుడు చాలామంది కంకరలో రోడ్డులో పడిపోయారు.ఇంత జరిగిన కాంట్రాక్టర్ ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నాడో తెలియడం లేదు.పేరుకు మాత్రం లోడ్ అవుతుందని మాటలే కానీ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తెలుసుకో లేక పోతున్నారు.ఎలాగైనా తొందరగా రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డు వేయాలని గ్రామ ప్రజలు వారి ఆందోళన వ్యక్తపరుస్తున్నారు.ఈ గ్రామాల గర్భిణీలు హాస్పిటల్ వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా బాధపడుతున్నారని అంటున్నారు.ఈ గ్రామాలకు రోడ్డు శాంక్షన్ అయింది అని సంబరపడుతున్న చుట్టుపక్కల గ్రామాలు ఇప్పుడు మాత్రం నరకయాతన అనుభవిస్తున్నారు.ఈ కంకర పోసి నుండి చాలామంది ద్విచక్ర వాహనాలు,ఆటోలు, కార్లు ఈ రోడ్డుపైన బోధ చాలా పడ్డాయి.ఎలాగైనా తొందర రోడ్డు పనులు పూర్తి చేయాలని చుట్టూ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.

## పూలే అంబేద్కర్ సేవ రత్న అవార్డుల దరఖాస్తులకు ఆహ్వానం..

బహుజన సాహిత్య అకాడమీ బిఎస్ఏ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ్రాట్ గోవర్ధన్



**అందోల్ ప్రతినిధి,సెప్టెంబర్28(సూర్యరేఖ)** అత్యంత ప్రతిష్టాత్మకమైన మహాత్మా జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవ రత్న సాహిత్య రత్న ఉత్తమ సర్పంచ్ విద్యారత్న ఉమెన్ లీడర్షిప్ అవార్డుల స్వీకరణకు గాను బహుజన సాహిత్య అకాడమీ బిఎస్ఏ సంగారెడ్డి జిల్లా కమిటీ వారు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమీ 20వ నేషనల్ కాన్ఫరెన్స్లో ఈ అవార్డులను అందజేస్తారు.2026నవంబర్15వ తేదీన న్యూఢిల్లీలో నిర్వహించే ఈ కాన్ఫరెన్స్కు దేశంలోని 28రాష్ట్రాల నుండి సుమారుగా 1000 మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ కి హాజరవుతారని తెలియజేశారు. ఒకరోజు పాటు నిర్వహించే ఈ కాన్ఫరెన్స్లో మార్నింగ్ నేషనల్ లో దేశంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ మరియు మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్చిస్తారు.ఈ బహుజన సాహిత్య అకాడమీకి జాతీయ అధ్యక్షులుగా నల్లా రాధాకృష్ణ,తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్గా హెచ్ విష్ణు, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సామ్రాట్ గోవర్ధన్, స్వాధిత నిర్వహిస్తున్నారు.పైఅవార్డులకు దరఖాస్తు చేయదలచినని,వారు ఈ చిరునామాను సంప్రదించి సంగారెడ్డి టౌన్ సెల్ నెంబర్ 9848843686 -9666 848301 బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ్రాట్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# ఖరీఫ్ పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ చర్యలు






**ఎంఎస్‌పీతో రైతుల నుంచి పత్తి కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలి:**

**అదనపు కలెక్టర్ సంగీత అక్టోబర్1 నుంచి కొనుగోళ్లు ప్రారంభించేలా ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**ఆందోల్,సెప్టెంబర్28(సూర్యరేఖ):** జిల్లాలో వానాకాలం 2026-27 సీజన్‌కు సంబంధించిన పత్తి కొనుగోళ్లను పకడ్బందీగా,పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)సంగీత ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పత్తి కనీస మద్దతు ధర కొనుగోళ్లపై మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులు,జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు.రాష్ట్రంలో పత్తి సేకరణ ప్రారంభమైన వెంటనే జిల్లాలోని అన్ని అధీకృత జిన్నింగ్ మిల్లులను అందుబాటులోకి తీసుకురావాలని,దీంతో రైతులు తమకు సమీపంలోని మిల్లులకు పత్తిని తరలించుకునే అవకాశం కల్పించాలని సూచించారు.జిల్లాలో ఈ సీజన్‌లో 3,57,246 ఎకరాల్లో పత్తి సాగు కాగా,సుమారు 3,16,520 మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసిందన్నారు.2026-27 సీజన్‌కు పత్తి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.8,667గా నిర్ణయించబడిందని తెలిపారు.రైతుల నుంచి కనీస మద్దతు ధరతో పత్తి సేకరణలో భారత పత్తి సంస్థ కీలకంగా వ్యవహరించనుందని పేర్కొన్నారు.ప్రతిపాదిత కొనుగోలు కేంద్రాలకు కొనుగోలు అధికారులను కేటాయించి,నిర్ణీత షెడ్యూల్ ప్రకారం కేంద్రాలను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అన్ని జిన్నింగ్ మిల్లుల్లో అవసరమైన సాఫ్ట్‌వేర్‌తో పాటు వెబ్ కెమెరాలు,వేలిముద్ర స్కానర్లు, సక్రమమైన అంతర్జాల సౌకర్యం,అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేయాలని సూచించారు.మార్కెట్ యార్డులు,జిన్నింగ్ మిల్లుల్లోని వాహన తూకపు వంతెనలను న్యాయ కొలతల శాఖ ద్వారా ధ్రువీకరించి తూకం ఖచ్చితత్వాన్ని నిర్ధారించాలని తెలిపారు.నిబంధనల ప్రకారం నిఘా కెమెరాలను ఏర్పాటు చేసి అవి నిరంతరం పనిచేసేలా చూడాలని ఆదేశించారు.తూనిక యంత్రాల్లో ఎలాంటి తేడాలు లేకుండా న్యాయ కొలతల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సూచించారు.రైతు దిగుబడి 40 క్వింటాళ్లలోపు ఉంటే వ్యవసాయ విస్తరణ అధికారి,40 క్వింటాళ్లకు మించి ఉంటే వ్యవసాయ అధికారి ధ్రువీకరణ పత్రం జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అక్టోబర్1 నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని,అంతర్‌జిల్లా పటాల రూపకల్పనకు సంబంధించిన ప్రతిపాదనలు ఉంటే సెప్టెంబర్30లోగా ఖరారు చేసి భారత పత్తి సంస్థకు పంపించాలని ఆదేశించారు.దీనివల్ల రైతుల రవాణా భారం తగ్గడంతో పాటు కొనుగోళ్లకు సంబంధించిన సమయ కేటాయింపుల లభ్యత కూడా పెరుగుతుందని అధికారులు తెలిపారు.జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలో సదాశివపేట,రైకోడ్,నారాయణఖేడ్,జోగిపేట,వట్‌పల్లి,జహీరాబాద్‌లలో ఆరు పత్తి మార్కెట్ కమిటీలు ఉన్నాయని తెలిపారు.గత సీజన్‌లో 24 జిన్నింగ్ మిల్లులు ఉండగా,ఈ సీజన్‌లో 23 జిన్నింగ్ మిల్లులను ప్రతిపాదించినట్లు వివరించారు.పత్తి కొనుగోళ్లు ప్రారంభానికి ముందే రైతుల పేర్లను కపాస్ కిసాన్ అనువర్తనంలో నమోదు చేయడం,సమయ కేటాయింపు నమోదు,కనీస మద్దతు ధర,పత్తి నాణ్యతా ప్రమాణాలు,తేమ శాతం,పత్తిని వదులుగా తీసుకురావడం వంటి అంశాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.మండలాల వారీగా పత్తి సాగు విస్తీర్ణం,ఉత్పత్తి వివరాలతో పాటు రైతుల సమాచారాన్ని సెప్టెంబర్30లోగా జాతీయ సమాచార కేంద్రం ద్వారా కపాస్ కిసాన్ అనువర్తనానికి బదిలీ చేయాలని తెలిపారు.ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమం ద్వారా కపాస్ కిసాన్ అనువర్తనంలో నమోదు,సమయ కేటాయింపు నమోదు,కొనుగోలు కేంద్రాల వివరాలను రైతులకు తెలియజేయాలని సూచించారు.కౌలు రైతుల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు,వ్యవసాయ అధికారులు పంట నమోదు కేంద్రంలో నమోదు చేయాలని తెలిపారు.జిల్లాలో పత్తి కొనుగోళ్లు సజావుగా,పారదర్శకంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సంగీత ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీకాంత్,జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివప్రసాద్,సంబంధిత శాఖల అధికారులు,జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు,సిబ్బంది పాల్గొన్నారు.

# మూసీని కాపాడుకోవడమంటే హైదరాబాద్, ను కాపాడుకోవడం..

**మణికొండ వేదకుమార్**

**ఉస్మానియా జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలోని చారిత్రక చింతచెట్టు వద్ద 1908మూసీ వరదల బాధితులకు ఘన నివాళులు..**




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** హైదరాబాద్ భవిష్యత్ ప్రణాళికలో మూసీ నదికి, దాని సహజ ప్రవాహ మార్గాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ చైర్మన్,ఇంజనీర్ ప్రొఫెసర్ మణికొండ వేదకుమార్ అన్నారు.1908లో సంభవించిన భీకర మూసీ వరదల సమయంలో ప్రజలు ఆశ్రయం పొందిన చారిత్రక చింతచెట్టు వద్ద ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్మరణ కార్యక్రమంలో ఆయన అతిధిగా పాల్గొని ఆ విపత్తులో ప్రాణాలు కోల్పోయిన వారికి ఘన నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...1908 మూసీ వరదలు హైదరాబాద్ కు ఒక విషాదకరమైన గుణపాఠాన్ని నేర్పాయన్నారు.అనంతరం వరద నియంత్రణ,తాగునీటి సరఫరా,మురుగునీటి పారుదల,పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి కోసం అనేక ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టారని,నేడు నగరం నిరంతరం విస్తరిస్తున్న నేపథ్యంలో మూసీ నది పరీవాహక ప్రాంతాలు,చెరువులు,సహజ వర్షపు నీటి ప్రవాహ మార్గాలను పరిరక్షించడం అత్యంత అవసరం. మూసీని కాపాడుకోవడమే హైదరాబాద్ ను కాపాడుకోవడం అని ప్రొఫెసర్ వేదకుమార్ అన్నారు.మూసీ నది అధ్యయనం,పరిరక్షణ కోసం ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ అనేక సంవత్సరాలుగా కృషి చేస్తోందని ఆయన తెలిపారు.మూసీ నది ప్రయాణం కార్యక్రమంలో భాగంగా నది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను కలిసి,వారి అనుభవాలను నమోదు చేసినట్లు చెప్పారు.ఈ అధ్యయనాల ఆధారంగా రూపొందించిన నివేదికలను సంబంధిత ప్రభుత్వ శాఖలకు సమర్పించినట్లు తెలిపారు.అలాగే 'మూసీ చార్టర్' ద్వారా పట్టణ ప్రణాళిక, వరదల నివారణకు సంబంధించి పలు సిఫారసులను ఫోరం చేస్తున్నట్లు వివరించారు.హైదరాబాద్ సమగ్ర మాస్టర్ ప్లాన్తో అనుసంధానమైన సమగ్ర వర్షపు నీటి పారుదల వ్యవస్థ,1908ప్రొఫెసర్ మణికొండ వేదకుమార్,శ్రీ పరాశర్ ఆవిష్కరించారు. దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ ప్రచురించిన ఈ పుస్తకాన్ని డా.ద్యావనపల్లి సత్యనారాయణ రచించారు.ఈ పుస్తకంలో చారిత్రక ఆధారాలు,ప్రత్యక్ష సాక్షుల కథనాలు,ప్రజల జ్ఞాపకాలను సమగ్రంగా పొందుపరిచినందున 1908 మూసీ వరదల చరిత్రను అధ్యయనం చేయడానికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రొఫెసర్ వేదకుమార్ అన్నారు.1908మూసీ వరదలపై ప్రదర్శించిన లావణి కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో డాక్యుమెంట్ చేసి హైదరాబాద్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.డా.ద్యావనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ...1908 మూసీ వరదలు హైదరాబాద్ చరిత్రలోనే కాకుండా పట్టణ ప్రణాళికలో కూడా ఒక కీలక మలుపుగా నిలిచాయని అన్నారు.1908 వరదల అనంతరం హైదరాబాద్లో వరద నియంత్రణ,మురుగునీటి పారుదల,తాగునీటి సరఫరా కోసం రూపొందించిన ప్రణాళికలను అధ్యయనం చేయడం నేటి హైదరాబాద్ కు కూడా ఎంతో ప్రాసంగికమని ఆయన అన్నారు.పరాశర్ తన లావణి ప్రదర్శన ద్వారా1908 మూసీ వరదల విషాదాన్ని ప్రజల ముందుకు తీసుకువచ్చారు.తన తాతగారి గురువు హరిణామ్ 1908లో సంభవించిన భీకర మూసీ వరదలను ప్రత్యక్షంగా చూశారని,ఆ అనుభవాలను కవితా రూపంలో రచించారని పరాశర్ తెలిపారు.ఆ రచన తరతరాలుగా కొనసాగుతూ,ప్రదర్శించబడుతూ వస్తోందని, తద్వారా చారిత్రక మూసీ వరదల జ్ఞాపకాలను సజీవంగా ఉంచడంలో ఇది కీలక పాత్ర పోషిస్తోందని ఆయన వివరించారు.మూసీ నది చరిత్రను తెలుసుకోవాలనే ఆసక్తి ఉన్న పలువురు పౌరులు కూడా కార్యక్రమానికి హాజరై 1908 మూసీ వరదల చరిత్ర,ప్రజల అనుభవాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ సభ్యులు,ఉస్మానియా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్,సిబ్బంది,ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ శోభాసింగ్,సభ్యుడు ఆదర్శ్,కోఆర్డినేటర్ సయ్యద్ ఖైసర్ ప్రముఖ పౌరులు,హరికిషన్,వేణుగోపాల్, ఆర్కిటెక్ట్ రాష్ట్రాజ్, ఆర్కిటెక్చర్,ఫార్మసీ, ఇంజినీరింగ్ విభాగాల అధ్యాపకులు సోనూ కుమార్,ప్రత్యూష,సిరీష, హిమాయత్నగర్లోని ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ గౌడ్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు




**నెన్నెల,సెప్టెంబర్28(సూర్యరేఖ)** అనారోగ్యంతో బాధపడుతున్న బొమ్మెన హరీష్ గౌడ్‌ను బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు.మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్, తాండూర్ మాజీ అధ్యక్షులు ఇస్మా, పలువురు సర్పంచులు హరీష్ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.హరీష్ గౌడ్‌కు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని నాయకులు తెలిపారు.

## నిశ్శబ్దంలోంచి శబ్దిస్తూ' పుస్తక ఆవిష్కరణ..

**విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేలా సాహిత్య కార్యక్రమాలు..**





**మరిపెడ,సెప్టెంబర్28(సూర్యరేఖ)**మహబూబాబాద్ జిల్లా మరిపెడ ఆదర్శ ఉన్నత పాఠశాలలో సోమవారం నిశ్శబ్దంలోంచి శబ్దిస్తూ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.నెల్లికుదురు ఆదర్శ ఉన్నత పాఠశాల తెలుగు భాషా ఉపాధ్యాయులు యెలిశాల నాగమోహన్ సంకలనంలో వెలువడిన ఈ పుస్తకాన్ని మరిపెడ ఆదర్శ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ అక్తరుజ్మా ఖాన్,ఉపాధ్యాయులు నాగార్జున,నాగరాజు,రిసోర్స్ పర్సన్లు నందిగామ జనార్ధనాచారి,కేదారి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అక్తరుజ్మా ఖాన్ మాట్లాడుతూ...విద్యార్థుల చేత కవితలు రాయించి,వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి పుస్తక రూపంలో సంకలనం చేయడం అభినందనీయమన్నారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాహిత్యంపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు ఆలోచనా శక్తి,సృజనాత్మకతను అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు.భాషాభివృద్ధితో పాటు సామాజిక చైతన్యానికి కూడా సాహిత్య కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి,వారికి రచనా వేదిక కల్పించడం ద్వారా భవిష్యత్తులో మంచి రచయితలను తీర్చిదిద్దవచ్చని ఉపాధ్యాయులు,రిసోర్స్ పర్సన్లు పేర్కొన్నారు.అనంతరం యెలిశాల నాగమోహన్ మరిపెడ ఆదర్శ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను అందజేశారు.విద్యార్థులు పుస్తకాలను సద్వినియోగం చేసుకుని పఠనాసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్గి బిడ్డకు 'రాష్ట్రీయ సేవా రత్నా'గౌరవం

**15ఏళ్ల ప్రజా సేవకు గుర్తింపు..బిర్లా ఆడిటోరియంలో అవార్డు ప్రదానం**

**నాగలిగిద్ద,సెప్టెంబర్28(సూర్యరేఖ)**సంగారెడ్డి జిల్లా నాగలిగిద్ద మండలం ఎస్గి గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు అబ్దుల్ రహీంకు ప్రతిష్టాత్మక 'రాష్ట్రీయ సేవారత్నా అవార్డు' లభించింది.రాజ్యాంగ పరిరక్షణ,మానవ హక్కులు, బాలల హక్కులు,రైతుల సంక్షేమం కోసం గత 15 ఏళ్లుగా చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం అందించారు.హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శిరీష రెడ్డి చేతుల మీదుగా అబ్దుల్ రహీం అవార్డు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా,నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్‌గా, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా అబ్దుల్ రహీం మాట్లాడుతూ.. .పూలేఅంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా హక్కుల కోసం తన సేవా ప్రస్థానం కొనసాగిస్తున్నానన్నారు.తనకు లభించిన ఈ గౌరవం మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.కార్యక్రమంలో పలువురు సామాజిక, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.



## సింగరేణి బకాయిలపై బీజేపీ పోరుబాట..



**బెల్లంపల్లి,సెప్టెంబర్28(సూర్యరేఖ)** సింగరేణి కార్మికుల సమస్యలు, బకాయిల పరిష్కారం కోసం బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 30న ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటలకు సీసీసీ ఎక్స్‌రోడ్డు హెచ్‌పీ పెట్రోల్ పంపు వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు,శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి,ఈటల రాజేందర్,ఎంపీ గోడం నగేష్, పాల్వాయి హరీష్,ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, అంజిరెడ్డి తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారు. ధర్నాకు సంబంధించిన "సింగరేణి బకాయి బీజేపీ లడాయి"పోస్టర్‌ను సోమవారం బెల్లంపల్లి పట్టణంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి,జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకటకృష్ణ,జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్,పట్టణ అధ్యక్షురాలు దారా కళ్యాణి,మండల అధ్యక్షుడు సూరం సంపత్,గజ్జెల్లి రాజ్‌కుమార్,నగేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకరూప దుస్తుల పంపిణీ..

**శివంపేట,సెప్టెంబర్28(సూర్యరేఖ)**




శివంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరీ మరియు హైస్కూల్ విద్యార్థులకు ఉచిత స్కూల్ యూనిఫామ్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది .గ్రామ సర్పంచ్ బుర్ర మురళిగౌడ్ మరియు వివో ఏ.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మురళి గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తుకు నాణ్యమైన విద్య ఎంత ముఖ్యమో, వారికి కావాల్సిన కనీస వసతులు కల్పించడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, చక్కని యూనిఫాంతో పాఠశాలకు హాజరుకావాలనే ఉద్దేశంతో ఈ పంపిణీ చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ కార్యదర్శి నాగేష్ ,ఉప్ప సర్పంచ్ గొల్ల స్వామి,హంసాన్ పల్లి దినేష్ రెడ్డి , పెద్దపుల్లి సతీష్ ,పిల్లి మధు,పిల్లి సుధాకర్,భావీణ్ రెడ్డి, ప్రముఖులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు..

**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఘటన..**





**మరిపెడ,సెప్టెంబర్28(సూర్యరేఖ)** ట్రాలీ బైకు ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో జాతీయ రహదారి 365పై సోమవారం జరిగింది. స్థానికులు108సిబ్బంది పఠాన్ తెలిపిన వివరాల ప్రకారం..మరిపెడ గ్రామానికి చెందిన పెండెం యాకయ్య స్థానికంగా ఉంటూ చికెన్ షాప్ నిర్వహిస్తున్నాడు.కాగా సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని తన కుమార్తె ఇంటికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్నాడు.ఈ క్రమంలో మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని లక్ష్మీ థియేటర్ సమీపంలో ఓ ట్రాలీ వేగంగా ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో యాకయ్యకు తలకు బలమైన గాయం అవ్వగా కుడి చేయి ఫ్రాక్చర్ కాగా క్షతగాత్రుడిని 108లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు పఠాన్ తెలిపారు.

# పట్టభద్రుల ఓటరు జాబితాల తయారీకి శ్రీకారం

**శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పట్టభద్రులు తప్పనిసరిగా మళ్లీ ఫారం--18తో దరఖాస్తు చేసుకోవాలి**

**నవంబర్ 6 లోగా దరఖాస్తులు సమర్పించాలి:ఉప కమిషనర్**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్28(సూర్యరేఖ):** తెలంగాణ శాసన మండలి రంగారెడ్డి--శేరిలింగంపల్లి పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించిన ఓటరు జాబితాలను ఓటర్ల నమోదు నియమాలు,1960లోని నిబంధన 31(3) ప్రకారం తిరిగి కొత్తగా రూపొందించనున్నట్లు ఉప కమిషనర్ తెలిపారు.ఈ నియోజకవర్గ పరిధిలో ఓటరుగా నమోదు కావడానికి అర్హత కలిగిన పట్టభద్రులు ఫారం--18 ద్వారా తమ దరఖాస్తులను సంబంధిత ఎన్నికల నమోదు అధికారి,సహాయ ఎన్నికల నమోదు అధికారి లేదా నియమిత అధికారులకు నవంబర్6,2026లోగా సమర్పించాలని కోరారు.ఓటరుగా నమోదు కావాలంటే దరఖాస్తుదారు భారతదేశ పౌరుడై ఉండటంతో పాటు సంబంధిత పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో సాధారణ నివాసిగా ఉండాలని తెలిపారు.అలాగే 2026 నవంబర్1 నాటికి కనీసం మూడు సంవత్సరాల క్రితం పట్టభద్రుడై ఉండాలి లేదా దానికి సమానమైన విద్యార్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు.ఫారం--18తో పాటు డిగ్రీ ధ్రువపత్రం,మార్కుల మెమో లేదా ఇతర సంబంధిత విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను జతచేయాలని సూచించారు.వ్యక్తిగతంగా దరఖాస్తు సమర్పించే వారు అసలు ధ్రువపత్రాలను నియమిత అధికారికి చూపించి ధ్రువీకరణ చేయించుకోవాలని తెలిపారు.దరఖాస్తులను సంబంధిత ఎన్నికల నమోదు అధికారి,సహాయ ఎన్నికల నమోదు అధికారి లేదా నియమిత అధికారుల వద్ద సమర్పించవచ్చని,అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితాలను ప్రతి ఎన్నికకు ముందు కొత్తగా రూపొందించే విధానం ఉన్నందున ప్రస్తుతం ఓటరు జాబితాలో పేర్లు ఉన్న పట్టభద్రులు కూడా తప్పనిసరిగా మళ్లీ ఫారం--18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు.అర్హత కలిగిన పట్టభద్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువులోగా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ఉప కమిషనర్ కోరారు.

# చిన్నారుల క్యాన్సర్ అవగాహన మాసం సందర్భంగా బసవతారకం ఇండో

**అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్లో నో మోర్ కీమో పార్టీ..**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 28(సూర్యరేఖ)** ప్రపంచ చిన్నారుల క్యాన్సర్ అవగాహన మాసాన్ని పురస్కరించుకుని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ బి.ఐ.ఏ.సి.హెచ్ అండ్ ఆర్.ఐలో చిన్నారుల కోసం 'నోమోర్ కీమో పార్టీ అనే ప్రత్యేక వేడుక నిర్వహించారు.కీమోథెరపీ చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన చిన్నారులను అభినందిస్తూ నిర్వహించిన ఈ వేడుకలో ఆటలు,వినోద కార్యక్రమాలు,ఆనందకరమైన క్షణాలతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది.చికిత్స సమయంలో ఎదుర్కొన్న సవాళ్లను అధిగమించిన చిన్నారులకు ఆసుపత్రి వాతావరణానికి కొంతసేపు దూరంగా ఆనందంగా గడిపే అవకాశం కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం.ఆసుపత్రిలోని పీడియాట్రిక్ ఆంకాలజీ ఛ హెమటాలజీ విభాగం ఆధ్వర్యంలో త్రైమాసికంగా నిర్వహించే నోమోర్ కీమో పార్టీ లో కీమోథెరపీ పూర్తి చేసుకున్న చిన్నారులు,వారి తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు,వైద్యులు, నర్సులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారులు,వైద్యులు కలసి కేక్ కట్ చేసి ఆటపాటలతో గడిపారు.ఈ సందర్భంగా కన్సల్టెంట్, పీడియాట్రిక్ ఆంకాలజీ అండ్ హెమటాలజీ,బి.ఐ.ఏ.సి.హెచ్ అండ్ ఆర్.ఐ డాక్టర్ వీరేంద్ర పాటిల్ మాట్లాడుతూ..కీమోథెరపీని పూర్తి చేయడం ప్రతి చిన్నారి చికిత్సా ప్రయాణంలో ఎంతో ముఖ్యమైన మైలురాయి.ఈ విజయాన్ని వారు ఆనందంగా గుర్తుంచుకునేలా చేయాలన్న ఉద్దేశంతో 'నో మోర్ కీమో పార్టీ నిర్వహిస్తున్నాం..చికిత్స సమయంలో చిన్నారులు చూపిన ధైర్యం,పట్టుదల ఎంతో స్ఫూర్తిదాయకంఅన్నారు.వారు తమ కుటుంబాలతో కలిసి నవ్వుతూ,ఆనందంగా గడపడం చూడటం మాకు ఎంతో సంతృప్తినిస్తుందన్నారు.అసోసియేట్ డైరెక్టర్ అకడమిక్స్,బి.ఐ.ఏ.సి.హెచ్ అండ్ ఆర్.ఐ డాక్టర్ కల్పనా రఘునాథ్,మాట్లాడుతూ...చిన్నారుల క్యాన్సర్ను సకాలంలో గుర్తించడం,త్వరితగతిన నిర్ధారణ చేయడం,తగిన ప్రత్యేక చికిత్స అందించడం ఎంతో ముఖ్యం.మెడికల్ సూపరింటెండెంట్,బి.ఐ.ఏ.సి.హెచ్ అండ్ ఆర్.ఐ డాక్టర్ కె. ఫణి కోటేశ్వరరావు మాట్లాడుతూ....చిన్నారుల క్యాన్సర్ చికిత్స అంటే కేవలం వ్యాధికి చికిత్స అందించడం మాత్రమే కాదు.చికిత్స సమయంలో వారి భావోద్వేగ ఆరోగ్యాన్ని పరిరక్షించడం,సాధారణ జీవితంలోని ఆనందాన్ని అనుభవించే అవకాశాలను కల్పించడం కూడా ముఖ్యమే.ఈ వేడుక వైద్యులు,నర్సులు, మొత్తం ఆరోగ్య సేవా బృందం చేస్తున్న సమిష్టి కృషికి ప్రతీక.తల్లిదండ్రులు,కుటుంబ సభ్యుల మద్దతు కూడా ఈ ప్రయాణంలో ఎంతో కీలకం అని అన్నారు.చిన్నారుల చికిత్సా ప్రయాణంలో నిరంతరం అండగా నిలుస్తున్న తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు మరియు సంరక్షకులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.చిన్నారుల క్యాన్సర్ చికిత్స మరియు అవగాహన కార్యక్రమాల ద్వారా బి.ఐ.ఏ.సి.హెచ్ అండ్ ఆర్.ఐ క్యాన్సర్ను సకాలంలో గుర్తించడం,తగిన సమయంలో వైద్యులను సంప్రదించడం,ప్రత్యేక చికిత్స అందించడం,న్నారులకు సమగ్ర వైద్య, భావోద్వేగ సహకారం అందించడం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తోంది.ప్రతి చిన్నారికీ కోలుకునే అవకాశం,ఎదిగే అవకాశం,కలలు కనే అవకాశం అన్నింటికంటే ముఖ్యంగా,ఒక చిన్నారిగా తన బాల్యాన్ని ఆనందంగా గడిపే హక్కు ఉంది అనే ఆశాభావ సందేశంతో బి.ఐ.ఏ.సి.హెచ్ అండ్ ఆర్.ఐ ఈ చిన్నారుల క్యాన్సర్ అవగాహన మాసాన్ని గుర్తుచేసుకుందన్నారు.ఈ కార్యక్రమాలలో డా.కల్పనా రఘునాథ్,అసోసియేట్ డైరెక్టర్ అకడమిక్స్,బి.ఐ.ఏ.సి.హెచ్ అండ్ ఆర్.ఐ తో పాటూ డా.వీరేంద్ర పాటిల్,కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఆంకాలజిస్టు నేతృత్వంలో బి.ఐ.ఏ.సి.హెచ్ అండ్ ఆర్.ఐకు చెందిన పీడియాట్రిక్ ఆంకాలజీ విభాగపు వైద్యులు,డా.ఫణి కోటేశ్వరరావు,మెడికల్ సూపర్నింటెండెంట్,బి.ఐ.ఏ.సి.హెచ్ అండ్ ఆర్.ఐ,కీమోథెరపీ పూర్తి చేసుకొన్న పలువురు చిన్నారులు,వారి తల్లితండ్రులతో పాటూ హాస్పిటల్ కు చెందిన నర్సింగ్,పారా మెడికల్ సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిల్కానగర్‌లో ఘనంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి స్వాగత వేదిక



**చిల్కానగర్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** చిల్కానగర్ రోడ్ ఎక్స్ రోడ్ వద్ద భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిల్కానగర్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు, ప్రజలు తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవాల నిర్వాహకులు,మండపాల ప్రతినిధులు, ఆర్ఎస్ఎస్,వీహెచ్‌పీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,ప్రజాప్రతినిధులు,సమితి ప్రతినిధులు ,ప్రముఖులు పాల్గొన్నారు.కార్యక్రమంలో నిర్వహించిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, గణేష్ భక్తి గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.భారీ జనసందోహంతో చిల్కానగర్ రోడ్ ఎక్స్ రోడ్ భక్తి వాతావరణంతో మార్మోగింది.కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించిన గణేష్ ఉత్సవాల పెద్దలు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఆర్ఎస్ఎస్,వీహెచ్‌పీ నాయకులు, మండపాల నిర్వాహకులు,కళాకారులు,వాలంటీర్లు, భక్తులు మరియు ప్రజలకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిల్కానగర్ శాఖ కన్వీనర్ సి.శివనందు (లయన్)హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు."కార్యక్రమాన్ని ఇంత ఘనంగా విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.మీ అందరి సహకారం,ఆశీస్సులు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను"అని శివ నందు పేర్కొన్నారు.

# విచారణ పూర్తయినా... నివేదికపై నిర్లక్ష్యం ఎందుకు

**15రోజుల క్రితమే నివేదికను డిపిఒ పంపామంటున్న డీఎల్‌పీఓ..**

**మూడు రోజుల క్రితమే వచ్చిందంటున్న డీపీఓ**

**నివేదికలే ఆలస్యం అవుతుంటే జరిగిన అక్రమాలపై చర్యలు ఎప్పుడో.!**



**టేక్మల్ ప్రతినిధి,సెప్టెంబర్28(సూర్యరేఖ)** టేక్మల్ మండలం లోని బొడ్మట్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలో గత మూడు నెలల నుంచి సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ అవినీతి ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో అధికారులు తీసుకునే చర్యల తీరుపై అనుమానాలు వ్యక్తమవు తున్నాయి.ఈ ఆరోపణలపై గత జూలై 29న పంచాయతీ వార్డు మెంబర్లు డిపీఓ యాదయ్యకు ఫిర్యాదు చేయగా ఆగస్టు17న డీఎల్‌పీఓ బొడ్మట్ పల్లి గ్రామపంచాయతీలో విచారణ చేపట్టారు.అయితే విచారణ పూర్తయి నెల రోజులు దాటుతున్నా నివేదికపై స్పష్టత లేకపోవ డం చర్చనీయాంశంగా మారింది.విచారణ నివేదికను డీపీఓ కు పంపడంలో జాప్యం జరుగుతోందని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో దీనిపై సాక్ష్యం రిపోర్టర్ సెప్టెంబర్ 19తేదిన డిఎల్ పిఓను వివరణ కోరగా "నివేదికను పంపి15 రోజులు అవుతోంది" అని డీఎల్‌పీఓ సమాధానం ఇచ్చారు.ఇదే విషయంపై సాక్ష్యం రిపోర్టర్ సెప్టెంబర్ 22న డీపీఓను వివరణ కోరగా "నా వద్దకు నివేదిక వచ్చి మూడు రోజులే అవుతోంది..నివేదికను పరిశీలించాల్సి ఉంది"అని సమాధానం ఇచ్చారు.ఒకే నివేదిక విషయంలో ఇద్దరు అధికారులు చెబుతున్న సమాధానాల్లో పొంతన లేకుండా ఇంత వ్యత్యాసం ఉండటంపై ఫిర్యాదుదారులు,స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు .నిజంగా నివేదిక 15రోజుల క్రితమే పంపితే డీపీఓ కార్యాలయానికి ఎందుకు మూడు రోజుల క్రితమే చేరింది.? మధ్యలో నివేదిక ఎక్కడ ఆగిపోయింది? అనే సందేహాలు వ్యక్తమవుతు న్నాయి.ఫిర్యాదుపై విచారణ పూర్తయిన తర్వాత కూడా తదుపరి చర్యలు తీసుకోవ డంలో జాప్యం ఎందుకు జరుగుతోందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆరోపణలు నిజమా.? కాదా.? అనే విషయాన్ని పక్కనపెడితే,విచారణ నివేదిక విషయంలో అధికారుల నుంచే పరస్పర విరుద్ధ సమాధానాలు రావడం మాత్రం అధికారిక వ్యవహారశైలిపై చర్చకు దారితీస్తోంది.విచారణ నివేదికను వెంటనే పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు, నివేదిక పంపిణీ విషయం లో నెలకొన్న గందరగో ళానికి ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

# గ్రావెల్ రోడ్డు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్





**రోడ్డు పనులు బాగున్నాయన్న ఎమ్మెల్యే..**

**రాసాల బిక్షం కుటుంబానికి ఓదార్పు..అండగా ఉంటామని భరోసా**

**తొట్టి సత్యంకు పరామర్శ..**

**మరిపెడ,సెప్టెంబర్28(సూర్యరేఖ)** మరిపెడ మండలం నీలికుర్తి గ్రామపంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న గ్రావెల్ రోడ్డు పనులను సోమవారం ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పరిశీలించారు.సర్పంచ్ తొట్టి గౌతమ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే.. రోడ్డు నిర్మాణం బాగుందని పేర్కొన్నారు.పనులను నాణ్యతా ప్రమాణాలతో కొనసాగించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామంలో రోడ్డు సౌకర్యం మెరుగుపడితే ప్రజలకు,రైతులకు రాకపోకలకు మరింత సౌకర్యం కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

**రాసాల బిక్షం కుటుంబానికి ఓదార్పు..**

అదేవిధంగా నీలికుర్తి గ్రామానికి చెందిన రాసాల బిక్షం ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**తొట్టి సత్యంకు పరామర్శ..**

అనంతరం నీలికుర్తి గ్రామానికి చెందిన తొట్టి సత్యం ఇటీవల రోడ్డు ప్రమాదంలో చేతి వేళ్లకు గాయపడిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయనను పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**కష్టపడే కార్మిక కుటుంబాలకు విద్య,వైద్యం,భద్రత కల్పించాలి: టీడీపీ నాయకులు ఉసుకమూరి విజయకుమార్**

**లోడు నింపితేనే కడుపు నిండే పరిస్థితుల్లో కార్మికుల జీవనం..**

**వారి సంక్షేమంపై ప్రత్యేక దృష్టి అవసరం...**







**రాజేంద్రనగర్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** కష్టానికి ప్రతిరూపంగా నిలుస్తూ కుటుంబాలను పోషించుకునేందుకు నిత్యం శ్రమిస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం,అధికారులు గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని టీడీపీ నాయకులు యు.విజయకుమార్ కోరారు.కార్మికుల సమస్యలను తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల్లో కార్మికులను కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు.లోడు నింపితేనే కడుపు నిండుతుందనే పరిస్థితుల్లో అనేక మంది కార్మికులు కుటుంబాలను పోషించుకుంటున్నారని,వారి శ్రమకు తగిన గుర్తింపు,భద్రత,సంక్షేమం అందాల్సిన అవసరం ఉందన్నారు.రైతులు,కార్మికులు నిత్యం కష్టపడి పనిచేయడం వల్లనే రాష్ట్రానికి,దేశానికి ఆదాయం సమకూరుతోందని పేర్కొన్నారు.అయితే సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల కుటుంబాలు మాత్రం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని అన్నారు.కార్మికులకు పని ప్రదేశాల్లో సరైన భద్రతా సౌకర్యాలు లేకపోవడం,ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు తగిన వైద్యం అందకపోవడం,పిల్లల విద్యకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవడం వంటి సమస్యలను ప్రభుత్వం ప్రత్యేకంగా పరిశీలించాలని కోరారు.కార్మిక కుటుంబాల్లోని పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,కార్మికులకు మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.కార్మికులు ప్రమాదాలకు గురైన సందర్భాల్లో వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే విధంగా సంక్షేమ పథకాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.నిత్యం శ్రమించే కార్మికుడి కుటుంబంలో ఆనందం నిండాలంటే ప్రభుత్వం వారి సమస్యలను కేవలం వినడానికే పరిమితం కాకుండా వాటి పరిష్కారానికి కార్యాచరణ చేపట్టాలని యు.విజయకుమార్ కోరారు.కార్మికుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తామని తెలిపారు.కార్మికుల సంక్షేమమే సమాజ సంక్షేమమని,కార్మికుల కుటుంబాల అభివృద్ధికి ప్రభుత్వం,అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన నెల రోజుల కార్యాచరణ సంతృప్తిగా పూర్తి...

**ఠాకూర్ జీవన్ సింగ్ ప్రశంసించిన కేటీఆర్..**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు 420 హామీలను ఇచ్చి మోసం చేసినందుకు ప్రజల పక్షాన నిలబడిన తెలంగాణ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వతీరును ఎండగడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన నెల రోజుల కార్యాచరణ కార్వాన్ నియోజక వర్గంలో పూర్తి చేసిన బిఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలసి చేసిన కార్యక్రమాలను ఆయా పత్రికలల్లో ప్రచురిత మైన కట్టింగ్ లతో పాటు సమర్పించి వివరించారు.కార్యక్రమాలను పరిశీలించి,పత్రిక కట్టింగ్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.ఈ సందర్భంగా జీవన్ సింగ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన ఉద్యమ స్ఫూర్తితో పార్టీ అధిష్టాన అప్పగించిన భాద్యతలను త్రికరణ శుద్ధిగా పూర్తి చేసానని,భవిష్యత్తులో పార్టీ అప్పగించిన భాద్యతలను నెరవేరుస్తానని తెలిపారు.తెలంగాణాలో కేసీఆర్ ఆనవాళ్లను ఎవరూ ఎప్పటికీ చెరుపలేరని,తెలంగాణ ప్రజల గుండెల్లో ఆయన భద్రంగా ఉన్నారని వ్యాఖ్యానించారు.మూడేండ్లు ఆయన కనిపించకపోయినా గల్లీగల్లీలో ఆయన పాటలు వినిపిస్తున్నాయని గుర్తుచేశారు.తెలంగాణాలో రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమని ధీమా వ్యక్తం చేశారు.

## హస్తాల వీరన్న దేవాలయ కోనేరు వద్ద నిర్మాణంపై అధికారులకు ఫిర్యాదు

**కోనేరు పక్కన ప్రహరీ నిర్మాణంపై భక్తుల అభ్యంతరం..**

**స్థల పరిశీలనకు అధికారుల హామీ పోలీసు బందోబస్తు మధ్య స్థల పరిశీలన చేస్తామని తెలిపిన అధికారులు**





**రాజేంద్రనగర్,సెప్టెంబర్28(సూర్యరేఖ):** చింతల్‌మెట్ ఉప్పర్‌పల్లిలోని హస్తాల వీరన్న దేవాలయానికి చెందిన కోనేరు(గుండం)పక్కన మసీదు కమిటీ ఆధ్వర్యంలో ప్రహరీ నిర్మాణం చేపడుతున్న విషయంపై స్థానిక దేవాలయ భక్తులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.దేవాలయ భక్తులు దేశం నర్సింగ్ యాదవ్,దండుగుల శ్రీనివాస్,తండా రాజుగౌడ్,బండ కృష్ణయాదవ్,పులి కాశీనాథ్,శ్రీకాంత్ తదితరులు దేవాదాయ శాఖ అధికారులైన ఇన్‌స్పెక్టర్ మోహన్‌రెడ్డి,ఈఓ రమాదేవితో కలిసి దేవాలయాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.అనంతరం గోల్కొండ--గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వై.శ్రీధర్,మాజీ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు జి.బాబురావు దేవాలయం వద్దకు చేరుకుని సంబంధిత విషయాన్ని రాజేంద్రనగర్ తహసీల్దార్ రాములు దృష్టికి తీసుకెళ్లారు.ఈ విషయంపై తహసీల్దార్ వెంటనే స్పందించి పోలీసు రక్షణ తీసుకుని స్థల పరిశీలన నిర్వహిస్తామని,అత్తాపూర్ పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించినట్లు వారు తెలిపారు.అనంతరం అత్తాపూర్ సీఐ ఏ.సీతయ్యను కలిసి దేవాలయ కోనేరు పక్కన జరుగుతున్న నిర్మాణానికి సంబంధించిన విషయాన్ని వివరించారు.దేవాదాయ శాఖ అధికారులు కూడా తమతో ఉన్నారని,సంబంధిత స్థలాన్ని పరిశీలించి నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపినట్లు పేర్కొన్నారు.దేవాలయానికి సంబంధించిన స్థలం,కోనేరు పరిధిలో ఎలాంటి నిర్మాణాలు జరుగుతున్నాయనే అంశంపై అధికారుల స్థల పరిశీలన అనంతరం స్పష్టత వస్తుందని స్థానికులు తెలిపారు.ఈ సందర్భంగా దేవాలయ భక్తులు అధికారులు విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ బీజేపీ నాయకులు వెంకట్‌రెడ్డి,విజయ్,సులేమాన్‌నగర్ బీజేపీ అధ్యక్షుడు విక్రమ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సిబ్బందికి ఘన సన్మానం..

అత్తాపూర్ డివిజన్‌లో సేవాసంకల్ప కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లకు సన్మానం..

సమాజ సేవలో అంగన్‌వాడీ సిబ్బంది పాత్ర కీలకం: సీనియర్ నాయకులు మల్లారెడ్డి




**రాజేంద్రనగర్, సెప్టెంబర్28(సూర్యరేఖ)**అత్తాపూర్ డివిజన్‌లో సేవాసంకల్ప కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ సిబ్బందికి సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.డివిజన్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సరిత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలను సత్కరించి వారి సేవలను అభినందించారు.అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ...దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజా సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా సేవాసంకల్ప కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.సమాజంలోని మహిళలు,చిన్నారుల సంక్షేమం కోసం అంగన్‌వాడీ సిబ్బంది అందిస్తున్న సేవలు ఎంతో ముఖ్యమైనవని పేర్కొన్నారు.దచిన్నారుల సంరక్షణ,విద్య,పోషకాహారం,మహిళలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల్లో అంగన్‌వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.వారి సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు.అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని,వారి సేవలను అభినందిస్తూ సన్మాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.సేవాభావంతో పనిచేసే ప్రతి ఒక్కరినీ గుర్తించి గౌరవించే కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్,వనిత రెడ్డి,విజయ్ కుమార్,డివిజన్ ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి,జి.రాజు,విజయస్వామి,అమర్ రెడ్డి,విజయ రెడ్డి,కృష్ణవేణి,శశికళ,రూకేష్‌తో పాటు అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# గేటెడ్ కమ్యూనిటీల్లో రాత్రి చోరీలపై పోలీసుల భద్రతా హెచ్చరిక..

ఇళ్లకు నాలుగు వైపులా నిఘా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి..

రాత్రివేళ అపార్ట్‌మెంట్ల వద్ద భద్రతను పెంచాలని చందానగర్ పోలీసుల సూచన..



**రాజేంద్రనగర్, సెప్టెంబర్28(సూర్యరేఖ)**దగేటెడ్ కమ్యూనిటీలు,అపార్ట్‌మెంట్లలో రాత్రి వేళల్లో చోరీలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు,భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని చందానగర్ పోలీసులు హెచ్చరించారు.నార్సింగి,పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి సమయంలో ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలు జరిగినట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు.ఈ నెల 27న తెల్లవారుజామున 2.56 గంటల నుంచి 4.46 గంటల మధ్య నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫ్లోటిల్లా గేటెడ్ అపార్ట్‌మెంట్స్ సీ బ్లాక్‌లోని 403వ ఫ్లాట్‌లో చోరీ జరిగినట్లు తెలిపారు.గుర్తుతెలియని వ్యక్తులు అపార్ట్‌మెంట్ ప్రహరీ ఫెన్సింగ్‌ను కట్ చేసి లోపలికి ప్రవేశించి,ఫ్లాట్ తాళం పగులగొట్టి ఇంటి యజమానులు లేని సమయంలో నగదు,విలువైన వస్తువులను అపహరించినట్లు ప్రాథమిక సమాచారం ఉందని పోలీసులు తెలిపారు.ఇదే తరహాలో ఈ నెల 23న రాత్రి మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలోని పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలో కూడా ఘటన జరిగినట్లు పేర్కొన్నారు. పగటిపూట ప్రాంతాల్లో తిరుగుతూ ఇళ్లను పరిశీలించి,అర్ధరాత్రి సమయంలో గేటెడ్ కమ్యూనిటీలను లక్ష్యంగా చేసుకునే అనుమానిత ముఠా సంచరిస్తున్నట్లు సమాచారం ఉందని తెలిపారు.ఈ ముఠా మధ్యప్రదేశ్,రాజస్థాన్ ప్రాంతాలకు చెందినదిగా అనుమానం ఉన్నప్పటికీ,దీనిపై దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు స్పష్టం చేశారు.రాత్రి సమయంలో ఇంట్లో ఉన్నప్పటికీ తలుపులు,కిటికీలు, బాల్కనీ,టెర్రస్ ప్రవేశ ద్వారాలను తప్పనిసరిగా సురక్షితంగా తాళం వేసుకోవాలని సూచించారు.ఇళ్లలో అధిక మొత్తంలో నగదు,విలువైన వస్తువులను ఉంచకుండా వీలైనంత వరకు బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని కోరారు.ప్రయాణాలకు లేదా కొంతకాలం ఇంటికి దూరంగా వెళ్లే సమయంలో పొరుగువారికి,భద్రతా సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు.ఇంట్లో ఎవరూ లేని సమయంలో వార్తాపత్రిక, పాల వంటి రోజువారీ సరఫరాలను తాత్కాలికంగా నిలిపివేయాలని తెలిపారు.మొబైల్ ఫోన్‌ను అందుబాటులో ఉంచుకోవడంతో పాటు స్థానిక పోలీసు అధికారుల సంప్రదింపు నంబర్లను భద్రపరచుకోవాలని సూచించారు.ఇళ్లకు నాలుగు వైపులా పరిసరాలను కవర్ చేసే విధంగా నిఘా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు.గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్ల భద్రతా సిబ్బంది ప్రవేశ రిజిస్టర్‌ను కచ్చితంగా నిర్వహించాలని,ముఖ్యంగా రాత్రివేళ వచ్చే ప్రతి వ్యక్తి,వాహనాన్ని తప్పనిసరిగా ధ్రువీకరించాలని ఆదేశించారు.రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఒంటరి ప్రదేశాలు,చీకటి ప్రాంతాలు,పరిసర ప్రాంతాల్లో గస్తీని పెంచాలని సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.అత్యవసర పరిస్థితుల్లో 112కు సమాచారం అందించాలని సూచించారు.అనుమానాస్పద కదలికలను గమనించినప్పుడు ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలని చందానగర్ పోలీస్ స్టేషన్ అధికారులు కోరారు.చందానగర్ పోలీస్ స్టేషన్:8712663189,ఎస్ఐ శ్రీనివాస్ తేజ:8712663185,ఎస్ఐ రాధిక: 8712663183, చందానగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి :8712663180, అత్యవసర సేవలు:112 లకు సంప్రదించాలని అన్నారు.

## కొండాపూర్‌లో నూతన ఆశ్రయ్ కేంద్రం ప్రారంభం

డెలివరీ భాగస్వాముల విశ్రాంతి,సంక్షేమానికి ప్రత్యేక సదుపాయాలు

సైబరాబాద్ పరిధిలో ఆశ్రయ్ కేంద్రాల సంఖ్య 14కు చేరిక




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్28(సూర్యరేఖ):** తెలంగాణ ప్రభుత్వం,అమెజాన్ ఇండియా భాగస్వామ్యంలో కొండాపూర్‌లో ఏర్పాటు చేసిన నూతన ఆశ్రయ్ కేంద్రాన్ని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డా.జి.సృజన ఐఏఎస్,శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి ఐఏఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు.జయేష్ రంజన్ ఐఏఎస్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో డెలివరీ భాగస్వాములు,గిగ్ కార్మికుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై అధికారులు వివరించారు.ఈ ఏడాది ప్రారంభంలో తెలంగాణ ప్రభుత్వం,అమెజాన్ ఇండియా మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం మేరకు హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఆశ్రయ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.నిరంతరం రోడ్లపై ప్రయాణిస్తూ వివిధ ప్రాంతాల్లో సేవలు అందించే డెలివరీ భాగస్వాములకు కాసేపు విశ్రాంతి తీసుకునేందుకు సురక్షితమైన వాతావరణం కల్పించడమే ఈ కేంద్రాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.కొండాపూర్‌లో ఏర్పాటు చేసిన నూతన ఆశ్రయ్ కేంద్రాన్ని సకాలంలో అందుబాటులోకి తీసుకురావడంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి ప్రత్యేక చొరవ చూపారని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డా.జి.సృజన అభినందించారు .క్షేత్రస్థాయిలో ఆయన పర్యవేక్షణ,చొరవ కారణంగా కేంద్రం వేగంగా ఏర్పాటైందని పేర్కొన్నారు.ఆశ్రయ్ కేంద్రాలు కేవలం అమెజాన్ డెలివరీ భాగస్వాములకే పరిమితం కాకుండా నగరంలోని ఏ వేదికకు చెందిన డెలివరీ భాగస్వాములైనా ఉచితంగా వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు .కొండాపూర్‌తోపాటు తెల్లాపూర్,పటాన్‌చెరు, భారతీనగర్, చందానగర్ ప్రాంతాల్లో కొత్తగా ఐదు గాలి నియంత్రిత విశ్రాంతి కేంద్రాలను ఏర్పాటు చేయడంతో సైబరాబాద్ పరిధిలో ఆశ్రయ్ కేంద్రాల సంఖ్య 14కు చేరిందని వివరించారు.ఈ కేంద్రాల్లో డెలివరీ భాగస్వాములు విశ్రాంతి తీసుకునేందుకు గాలి నియంత్రిత గది,కూర్చునే సదుపాయం,మొబైల్ ఫోన్లను ఛార్జింగ్ చేసుకునేందుకు విద్యుత్ సదుపాయం,ఉచిత అంతర్జాలం, స్వచ్ఛమైన తాగునీరు,మరుగుదొడ్డి వసతి,అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించేందుకు ప్రథమ చికిత్స పెట్టె వంటి సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు.రోజంతా ఎండ,వర్షం,ట్రాఫిక్ మధ్య విధులు నిర్వహించే డెలివరీ భాగస్వాములు శారీరకంగా అలసిపోకుండా కొద్దిసేపు ప్రశాంతంగా విశ్రాంతి తీసుకొని తిరిగి తమ సేవలను కొనసాగించేందుకు ఆశ్రయ్ కేంద్రాలు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.డెలివరీ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస విశ్రాంతి,తాగునీరు,అంతర్జాలం,మరుగుదొడ్డి వంటి ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో ఉండటం వల్ల వారి రోజువారీ విధుల్లో సౌకర్యం పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శేరిలింగంపల్లి వలయ ఉప కమిషనర్‌తో పాటు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఉన్నతాధికారులు,అమెజాన్ ఇండియా ప్రతినిధులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఒక వ్యక్తి కాదు..

భారత యువతలోని శక్తి భగత్‌సింగ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్28(సూర్యరేఖ):**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ జయంతి వేడుకలను స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ సతీష్,పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇంతియాజ్ భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ భగత్‌సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యువ స్వాతంత్ర్య సమరయోధుడని తెలిపారు.దేశం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఆయన త్యాగం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.భగత్‌సింగ్ స్వాతంత్ర్య ఉద్యమంలో చూపిన ధైర్యం,దేశభక్తి,త్యాగస్ఫూర్తి కారణంగా ఆయన మరణించి ఎన్నో దశాబ్దాలు గడిచినా ప్రజల స్మృతిలో నిలిచిపోయారని తెలిపారు.చిన్ననాటి నుంచే దేశ స్వాతంత్ర్యం గురించి ఆలోచిస్తు బ్రిటిష్ పాలనను వ్యతిరేకించిన భగత్‌సింగ్ యువతలో దేశభక్తి భావాలను పెంపొందించేందుకు ప్రేరణగా నిలిచారని అన్నారు.లాలా లజపతిరాయ్‌పై జరిగిన దాడి అనంతరం భగత్‌సింగ్,రాజ్‌గురు, సుఖ్‌దేవ్ తదితరులు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేపట్టిన కార్యకలాపాలు స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో ప్రస్తావించబడుతున్నాయని తెలిపారు.జైలులో ఉన్న సమయంలో ఖైదీల హక్కులు,మెరుగైన ఆహారం,వస్త్రాలు,పుస్తకాలు వంటి అంశాల కోసం భగత్‌సింగ్ తదితరులు నిరాహార దీక్ష చేపట్టారని పేర్కొన్నారు.దేశం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడిన భగత్‌సింగ్ ధైర్యం,ఆలోచనా విధానం,దేశభక్తి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.భగత్‌సింగ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశ అభివృద్ధి,సామాజిక బాధ్యత,దేశభక్తి భావాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువత తమ శక్తిని దేశ నిర్మాణానికి వినియోగించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల కార్యకర్తలు అరుణ్,రోహిత్,రవి,తరుణ్,అజయ్,వంశీ, గణేష్, జస్వంత్, ప్రవీణ్, సాత్విక్,విష్ణు తదితరులతో పాటు స్ఫూర్తి డిగ్రీ కళాశాల కమిటీ కార్యకర్తలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతినగర్‌లో రూ.10లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం..

మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.ప్రేమ్‌గౌడ్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్28(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని శాంతినగర్‌లో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.ప్రేమ్‌గౌడ్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.స్థానిక ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రహదారులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.రోడ్డు నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకల్లో మరింత సౌకర్యం కలగడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు.అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో బాస శ్రీను,గటై సుందర్,పరమేష్, జగన్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది దాటినా పూర్తికాని ఇందిరమ్మ మోడల్ హౌస్..

**నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు..**



**నాగల్ గిద్ద,సెప్టెంబర్28(సూర్యరేఖ)** నాగల్ గిద్ద మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ పనులు ఏడాది దాటినా పూర్తికాకపోవడంపై కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గణపతి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. నిర్మాణ పనులు ఆలస్యమవుతుండటంతో మోడల్ హౌస్ ఏర్పాటు లక్ష్యం నెరవేరడం లేదని ఆయన పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ విధానం,గదుల నమూనా,ఇతర అంశాలపై అవగాహన కల్పించేందుకు మోడల్ హౌస్‌ను ఏర్పాటు చేస్తున్నప్పటికీ,పనులు అసంపూర్తిగా ఉండటంతో లబ్ధిదారులకు ఉపయోగం లేకుండా పోతోందని తెలిపారు.నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. మోడల్ హౌస్ నిర్మాణంలో జాప్యానికి గల కారణాలను పరిశీలించి,పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని గణపతి సంబంధిత అధికారులను కోరారు.

## తెలంగాణ రక్షణ సేన పార్టీలో కామన్‌గేరి ఆంజనేయులు చేరిక

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన అధినేత కల్వకుంట్ల కవిత**

**ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆంజనేయులు**



**నారాయణపేట,సెప్టెంబర్28(సూర్యరేఖ):** నారాయణపేట జిల్లా, నారాయణ పేట మండలం పెరపల్ల గ్రామానికి చెందిన కామన్‌గేరి ఆంజనేయులు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీ అధినేత కల్వకుంట్ల కవిత ఆంజనేయులకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆంజనేయులు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఆంజనేయులు పార్టీలో చేరడంపై నాయకులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారానికి కలిసి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు,బాపన్‌పల్లి సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్,దామర్‌గిద్ద మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి,పల్లెబండ నర్సిములు,నర్సాపూర్ లాలప్ప,కుర్మయ్య,అశోక్,నర్సింహా( ఆశన్‌పల్లి) తదితరులు పాల్గొన్నారు.

## దర్గాగా కాల్వల కబ్జా..పట్టించుకోని మున్సిపల్ అధికారులు..

**కామారెడ్డి,సెప్టెంబర్28(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా కేంద్రంలో దర్గాగా కాలువల కబ్జా చేసి మడిగెలు షెడ్లు వేసివ్యాపారాలు కొనసాగిస్తున్నారు. మున్సిపల్ అధికారులు మాత్రం అటువైపు చూడడం లేదు నిజాంసాగర్ చౌరస్తాలో కాలువకబ్జా చేసి కంటైనర్ పెట్టి దాంట్లో స్క్రాప్ స్టోరేజ్ పెట్టి వ్యాపారం కొనసాగిస్తున్నారు.నిజంసార్ చౌరస్తాలో బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ముందు ఉన్న కాల్వ కబ్జా చేసి పండ్ల దుకాణం పెట్టి వ్యాపారం కొనసాగిస్తున్నారు మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.కాల్వల కబ్జా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 12,35వ వార్డులో ఇష్టానుసారంగా డ్రైనేజీపై భవన నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.దీనికి తోడు ఇంటి యజమానులు ర్యాంపును రోడ్డు మీద కట్టడంతో ఉదయాన్నే స్కూల్ బస్సులు తిరిగే సమయంలో ప్రజలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.మునిసిపల్ అధికారులు వెంటనే రోడ్డుపై నిర్మించిన రాంపులను తొలగించి వాహనదారులకు ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు



# సంక్షేమాన్ని పంచుతూ అభివృద్ధిని పెంచుతూ..





**కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సకాలంలో అర్హులకు న్యాయం..**

**మహిళా శక్తిని ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..**

**కళ్యాణ లక్ష్మి పేదింటి బిడ్డలకు ఆసరా..**

**ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రు నాయక్**

**మరిపెడ,సెప్టెంబర్28(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటుగా,పేద ప్రజలకు సకాలంలో సంక్షేమాలు పథకాలు అందుతున్నాయని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు.సోమవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో తహసీల్దార్ కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.మరిపెడ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి 59,షాదీముబారక్ 5మొత్తం 64చెక్కులను లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గడచిన రెండున్నర ఏళ్ళుగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు సకాలంలో సంక్షేమాలు అందిస్తూ,గ్రామాల అభివృద్ధికి తోడ్పాటున అందిస్తుందన్నారు.గత ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు చేసిన,రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్న పేద ప్రజలకు అన్యాయం జరగకూడదు అన్న సంకల్పంతో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు,ఉచిత బస్సు,200 యూనిట్ల కరెంటు,వడ్డీ లేని రుణాలు ఇలా పేద ప్రజలకు ఎన్నో విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఇప్పటివరకు మరిపెడ మండలంలో సుమారు రూ.6.36కోట్ల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించడం జరిగిందని,భవిష్యత్తులో నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది అన్నారు.మహిళలకు సమాజంలో సముచిత ప్రాధాన్యత్వం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని,అందులో భాగంగానే వడ్డీ లేని రుణాలు,సోలార్ ప్లాంట్లు,ఉపాధి రంగాల్లో ప్రోత్సాహాన్ని అందిస్తూ వారికి తోడ్పడునందిస్తున్నామన్నారు. అంతేకాకుండా సుమారు పది లక్షల కొత్త రేషన్ కార్డులు అందించామని,రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక డోర్నకల్ నియోజకవర్గానికి రూ.800 కోట్ల అభివృద్ధి పనులను మంజూరు చేయించుకోవడం జరిగిందన్నారు.రాష్ట్రం అప్పుల్లో ఉన్నా కూడా అభివృద్ధి పనులను చేసుకుంటూ సంక్షేమాన్ని అందిస్తున్న ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు పెండ్లి రఘువీరారెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,వైస్ చైర్ పర్సన్ కాలం సునీతా రవీందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు గుగులోతు రవి నాయక్,కౌన్సిలర్లు ఇస్లావత్ తిరుపతి,మెరుగు రాము, రాములు,జాటోతు సురేష్, కో ఆప్షన్ సభ్యులు షేక్ అజీజ్,ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి,ఆర్ఐ సాయివర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవకారుడు గుర్రం జాషువా..

**కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య**



**మరిపెడ,సెప్టెంబర్ 28(సూర్యరేఖ)** సామాజిక విప్లవకారుడు,నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా అని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య అన్నారు.మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో సోమవారం జాషువా 131వ జయంతిని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జాషువా తన రచనల ద్వారా కుల వివక్ష,సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచారని లచ్చయ్య పేర్కొన్నారు.ఆయన స్ఫూర్తితో సమానత్వం కోసం యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కొండ ఉప్పలయ్య,కొండ వెంకన్న,జినక సైదులు,కెవిపిఎస్ నాయకులు జిన్నా రాము,జినక ఉదయ్,ఉపేందర్,యాకన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సికింద్లాపూర్ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో చోరీ..

**పోలీసులకు సవాల్ గా మారిన దేవాలయాల చోరీ....**

**శివంపేట,సెప్టెంబర్28 (సూర్యరేఖ)** శివంపేట మండలంలోని సికింద్లాపూర్ గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహ ఆలయంలో గుర్తు తెలియని దుండగులు ఆదివారం అర్ధరాత్రి చోరీకి పాల్పడడం జరిగింది.ఆలయంలోకి చొరబడిన దుండగులు స్వామివారికి సంబంధించిన విలువైన వెండి ఆభరణాలు అపహరించినట్లు తెలుస్తుంది. ఆలయంలోని మకరతోరణం, కిరీటం,పాదాలు తదితర వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.మొత్తం సుమారుగా 4.5 కిలోల వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు తెలుస్తుంది.ఆలయంలో చోరీ జరిగిన విషయం వేలుగులోకి రావడంతో స్థానికులు,భక్తులు ఆందోళనకు గురయ్యారు సమాచారం అందుకున్న శివంపేట్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని చోరీ జరిగిన తీరును పోలీసులు పరిశీలించారు.తరచుగా దేవాలయాలలో చోరీ జరగడం వల్ల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. వెంటనే దుండగులు పట్టుకొని శిక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు..



## సురక్షిత అనస్థీషియా విధానాలపై నైపుణ్య శిక్షణకు సేఫకాన్ 026వేదిక..




**హైదరాబాద్,సెప్టెంబర్28(సూర్యరేఖ)** హైదరాబాద్‌లో సెప్టెంబర్ 25,26 తేదీల్లో నిర్వహించిన సేఫకాన్2026--"అందరికీ సురక్షిత అనస్థీషియా' 'కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.అనస్థీషియా పీజీ విద్యార్థులు,ఫ్రీలాన్స్ అనస్థీషియాలజిస్టులు,కన్సల్టెంట్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ రెండు రోజుల కార్యక్రమంలో ఆధునిక అనస్థీషియా విధానాలు,శ్వాసనాళ నిర్వహణ,ప్రాంతీయ అనస్థీషియా,పోకస్ , అత్యవసర పరిస్థితుల నిర్వహణ తదితర అంశాలపై నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణ అందించారు.

**ప్రాక్టికల్ శిక్షణకు ప్రాధాన్యం:**

మొదటి రోజు గాంధీ మెడికల్ కాలేజ్ అలుమ్ని భవన్‌లో రాధర్ వర్క్‌షాప్,రెండో రోజు హోటల్ మినర్వా గ్రాండ్‌లో సేఫపాక్ వర్క్‌షాప్ నిర్వహించారు.లైవ్ డెమోన్స్ట్రేషన్లు,సిమ్యులేషన్ ఆధారిత శిక్షణ,అడల్ట్--పీడియాట్రిక్ బ్లాక్స్,డిఫికల్ట్ ఎయిర్‌వే,పోకస్,క్రైసిస్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించారు.నిపుణుల మార్గదర్శకత్వంలో పాల్గొన్నవారు.తమ క్లినికల్ నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశం పొందారు.అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతంగా స్పందించేందుకు అవసరమైన ప్రాక్టికల్ నైపుణ్యాలను అందించడమే సేఫకాన్ 2026 ప్రధాన లక్ష్యంగా నిలిచింది.

## మర్చిపోయిన బ్యాగును అందజేసిన బ్లూకోర్ట్ కానిస్టేబుల్



**జన్నారం,సెప్టెంబర్28(సూర్యరేఖ)** జన్నారం బస్టాండ్‌లో మర్చిపోయిన విలువైన బ్యాగును గుర్తించి బాధితుడికి అందజేసి జన్నారం బ్లూకోర్ట్ కానిస్టేబుల్ చంద్రమౌళి మానవత్వాన్ని చాటుకున్నారు. మందమర్రి పట్టణానికి చెందిన స్పోర్ట్స్ మాస్టర్ అభిషేక్ నిర్మల్‌లో జరిగిన స్పోర్ట్స్ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తున్న సమయంలో సోమవారం జన్నారం బస్టాండ్‌లో తన బ్యాగును మర్చిపోయి బస్సు ఎక్కారు.దండేపల్లి మండలం ముత్యంపేటకు చేరుకున్న తర్వాత బ్యాగు బస్టాండ్‌లోనే మర్చిపోయిన విషయం గుర్తుకు వచ్చింది.వెంటనే ముత్యంపేటలో బస్సు దిగి జన్నారం బ్లూకోర్ట్ కానిస్టేబుల్ చంద్రమౌళికి సమాచారం అందించారు.స్పందించిన కానిస్టేబుల్ చంద్రమౌళి వెంటనే జన్నారం బస్టాండ్‌కు చేరుకుని అక్కడ ఉన్న బ్యాగును స్వాధీనం చేసుకున్నారు.బ్యాగులో విద్యార్థులకు సంబంధించిన విలువైన స్పోర్ట్స్ సర్టిఫికెట్లతో పాటు అభిషేక్‌కు సంబంధించిన ముఖ్యమైన సర్టిఫికెట్లు ఉన్నట్లు తెలిపారు. అనంతరం బ్యాగును సురక్షితంగా అభిషేక్‌కు అందజేశారు.ఈ సందర్భంగా తన బ్యాగును గుర్తించి సురక్షితంగా అందజేసిన జన్నారం బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ చంద్రమౌళికి అభిషేక్ కృతజ్ఞతలు తెలిపారు.

## మూడో ఉపఎన్నిక తప్పదా...

**హైదరాబాద్ :** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలలో తొలి వికెట్ కింద ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మీద అనర్హత వేటు పడింది. దీంతో దీని ఉప ఎన్నిక ఎప్పుడు ప్రకటిస్తారో అన్న ఉత్కంఠ నెలకొన్నది. నిబంధనల ప్రకారం ఖాళీ అయిన ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాలి. ఈ లెక్కన 2027 మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో ఉప ఎన్నికలు జరగవచ్చని భావిస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో స్పీకర్ ఖైరతాబాద్ సీటు ఖాళీ అయిందని ఎన్నికల సంఘానికి త్వరలో సమాచారం అందించనున్నారు. ఆ తర్వాత ఎన్నికల కమిషన్ ఉప ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తుందని తెలుస్తోంది! ఈ ఏడాది డిసెంబరులో గుజరాత్, వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చిలో గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గుజరాత్ ఎన్నికలతో పాటు, లేదా మిగతా రాష్ట్రాల ఎన్నికలతో పాటు ఖైరతాబాద్ ఎన్నిక నిర్వహిస్తారని భావిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంతో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్ విజయం సాధించారు. ఆ తర్వాత జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించాడు. ఇప్పుడు పార్టీ ఫిరాయింపుల నేపథ్యంలో ఖైరతాబాద్ ఉప ఎన్నిక రావడంతో ఎవరు గెలుస్తారు అన్న ఉత్కంఠ మొదలైంది. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఎన్నికలకు సిద్ధం అని అనర్హత వేటు పడిన దానం నాగేందర్ ప్రకటించారు. ఎన్నికలు నాకు కొత్త కాదు. ఖైరతాబాద్ నా కోట. ప్రజల మద్దతు ఉంది అని దానం అంటున్నారు. అనర్హత వేటు పడిన స్థానం, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడేళ్ల తర్వాత వస్తున్న ఎన్నిక కాబట్టి బీఆర్ఎస్ ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. 2028 ఎన్నికల్లో వచ్చేది తమ ప్రభుత్వమేనని అంటున్న బీజేపీ కూడా దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ఉప ఎన్నికల షెడ్యూల్ వెలువడితే తప్ప అభ్యర్థులు ఎవరు అన్నది తేలుతుంది.

## మేడారం జాతర తేదీల ఖరారు



**వరంగల్ :** వన దేవతలు మేడారం సమ్మక్క సారక్క భక్తులకు వడ్డెర పూజారుల సంఘం శుభవార్త అందించింది. మినీ మేడారం జాతర నిర్వహణ తేదీలు అధికారికంగా ఖరారయ్యాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మేడారంలో జరిగే శ్రీ సమ్మక్క-సారలమ్మ మినీ జాతర ఫిబ్రవరి 17న ప్రారంభం కానుందని "మేడారంలోని పూజారుల (వడ్డెలు) సంఘం తెలిపింది. ప్రతినిధులు, నాయకులు మేడారం మినీ జాతర తేదీలను నిర్ణయించి అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు 4 రోజులపాటు జరగనున్న మినీ జాతర ఏర్పాట్లు, నిర్వహణ వివరాలను తెలియజేస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు లేఖ ద్వారా సమాచారాన్ని అందించారు.

మినీ జాతర తేదీలు (ఫిబ్రవరి 2027) ఖరారు

17.02.2027 (బుధవారం): మేడారం మినీ జాతర ప్రారంభం, ప్రత్యేక పూజలు.

18.02.2027 (గురువారం): అమ్మవార్ల ఉత్సవాలు, భక్తులకు దర్శనాలు.

19.02.2027 (శుక్రవారం): భక్తుల రద్దీ, జాతరలో ప్రధాన పూజా కార్యక్రమాలు.

20.02.2027 (శనివారం): మినీ జాతర ముగింపు వేడుకలు నిర్వహించున్నారు

ఈ 4 రోజుల పాటు మేడారంలో వనదేవతలైన సమ్మక్క-సారలమ్మల ఉత్సవాలు, వైదిక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. జాతరకు తరలి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు పూజారుల సంఘం ప్రతినిధులు, వడ్డెరలు ఈ వివరాలను లేఖపై సంతకాలు చేసి ప్రభుత్వానికి పంపించారు. దాంతో మేడారం మినీ జాతర షెడ్యూల్ ఖరారు చేసినట్లు అయింది.

## అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు

**హైదరాబాద్ :** తెలంగాణలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అర్బన్ ల్యాండ్ సీలింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జీవో నెం.455, 456, 747, 92 కింద ఉన్న దరఖాస్తులను పరిశీలించి అర్హమైన కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మరోవైపు 22ఎ భూముల సమస్యల పరిష్కారంపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. జీవో 118, 76కు అనుగుణంగా చర్యలు చేపట్టామని, మిగిలిన సమస్యలను కూడా వేగంగా పరిష్కరిస్తామని వెల్లడించింది.రాష్ట్రంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న దరఖాస్తులను పరిశీలించి, అర్హమైన కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన విడుదల చేశారు. దశాబ్దాలుగా పరిష్కారం కాకుండా ఉన్న భూ వివాదాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వెల్లడించారు. ఐఐఅ పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి గతంలో జారీ చేసిన ఉత్తర్వుల అమలులో జాప్యం జరిగిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. 2016లో జీవోలు జారీ చేసినప్పటికీ అప్పట్లో వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉండిపోయాయని తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం తాజాగా మెమో నెం.48062 జారీ చేసినట్లు వెల్లడించారు. జీవో నెం.455, 456, 747, 92 కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అర్హత కలిగిన ప్రతి కేసును సంబంధిత నిబంధనలు, అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల పరిశీలనలో భూమికి సంబంధించిన పత్రాలు, గతంలో జారీ చేసిన ఉత్తర్వులు, చట్టపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అర్హులైన భూ యజమానులకు నిబంధనల ప్రకారం పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.రాష్ట్రంలో భూములు 22ఎ నిషేధిత జాబితాలో ఉండటంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన హామీల మేరకు ఈ అంశాన్ని దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే 22ఎ సమస్యలకు సంబంధించి మూడు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. జీవో నెం.118, జీవో నెం.76కు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొంది. భూములు 22ఎ జాబితాలో ఉన్నప్పటికీ చట్టబద్ధమైన అనుమతులు కలిగిన కొన్ని ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు ఉన్న అడ్డంకులను తొలగించే చర్యలు చేపట్టినట్లు తెలిపింది. అయితే 22ఎ జాబితాలో ఉన్న ప్రతి భూమికి ఒకే విధమైన పరిష్కారం వర్తించదు. భూమి స్వభావం, యాజమాన్య పత్రాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, చట్టపరమైన అర్హతలను పరిశీలించిన తర్వాతే సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు అర్హులైన వ్యక్తుల సమస్యలను పరిష్కరించడం ఈ ప్రక్రియలో కీలకమని ప్రభుత్వం పేర్కొంటోంది.ఇప్పటికే తీసుకున్న నిర్ణయాలకు అదనంగా.. మిగిలిన 22ఎ భూ సమస్యలను కూడా వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఒక్కో కేసును పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు సూచించింది. ఐఐఅ, 22ఎ సమస్యల పరిష్కారంతో భూ యజమానులకు ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గడంతో పాటు, అర్హత ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం కానుంది. అయితే.. తాజా మెమో అమలు, దరఖాస్తుల పరిశీలన, సంబంధిత ఉత్తర్వుల ఆధారంగా కేసుల పరిష్కారం ఎలా సాగుతుందన్నది కీలకంగా మారింది.

## రామ్ తాళ్లూరిని సన్మానం చేసిన కోటిపల్లి వెంకట సాయి ప్రసాద్..



**కామారెడ్డి,సెప్టెంబర్28(సూర్యరేఖ)** వ్యాపారవేత్త, ప్రముఖ చలనచిత్ర నిర్మాత ,జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తెలుగు చలన చిత్రానికి నిర్మాత )నేనంటే గౌరవమర్యాదలు చూపించే మంచి స్వభావి,మృదుమధురమైన శ్రీరామ్ తాళ్లూరి స్వగృహంలో కోటిపల్లి వెంకటసాయిప్రసాద్ సన్మానించారు .జనసేన పార్టీ అధినేత శ్రీపవన్ కళ్యాణ్,పార్టీ అధిష్టానానికి,పార్టీ శ్రేణులకు సంధానకర్తగా అందుబాటులో ఉంటూ పార్టీ పురోభివృద్ధికి తోడ్పడతా రని ఆశిస్తూ (శ్రీరామ్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వెంటనే ప్రజాక్షేత్రంలో వుంటూ పార్టీ బలోపేతానికి ఎంతో శ్రమించి,కృషి చేస్తున్నారు.ప్రజలు నాయకుల చేరికలతో శ్రీరామ్ సారధ్యంలో పార్టీ బలోపేతానికి కృషి జరుగుతోంది.పార్టీకి పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటున్నారు.వారు ఆరోగ్యంగా జీవించాలని,ఉత్సాహంగా సిరి సంపదలుతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామిని కోరుకుంటూ వారి ఇష్ట దైవాన్ని ప్రార్ధిస్తున్నాను సర్వేజనా సుఖినోభవంతు కోటిపల్లి వెంకట సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామకంఠం భూములపై సీఆర్డీఏ క్లారిటీ.. మినహాయింపులకు కటాఫ్ తేదీ ఇదే

**విజయవాడ :** ఏపీ రాజధాని అమరావతి పరిధిలోని గ్రామకంఠం మినహాయింపులపై సీఆర్డీఏ శనివారం స్పష్టత ఇచ్చింది. 08-12-2014ను కటాఫ్ తేదీగా నిర్ణయించి.. ఆ తేదీకి ముందే నిర్మాణాలు ఉన్న భూములు, చదరపు గజాల ప్రాతిపదికన రిజిస్ట్రేషన్లు చేసుకున్న ప్లాట్లను నిబంధనల ప్రకారం మినహాయింపునకు పరిశీలన చేసినట్లు తెలిపింది. గ్రామ నివాస ప్రాంతానికి దూరంగా ఉన్న ఖాళీ వ్యవసాయ భూములు, కటాఫ్ తర్వాత రిజిస్ట్రేషన్లు జరిగిన భూములకు మినహాయింపు వర్తించదని సీఆర్డీఏ తెలిపింది. ఇప్పటికే 6,473.72 ఎకరాలను ఎల్‌పీఎస్ నుంచి మినహాయించినట్లు సీఆర్డీఏ తెలిపింది. కమిటీకి వచ్చిన 685 దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లు పేర్కొంది. రికార్డులు, శాటిలైట్ చిత్రాలు, రిజిస్ట్రేషన్ ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. తాజా అప్లికేషన్లు, అభ్యంతరాలను జేసీ ఆధ్వర్యంలోని కమిటీ పరిశీలించి ఖరారు చేస్తుందని సీఆర్డీఏ ఓ ప్రకటనలో తెలిపింది. అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం అన్ని ప్రయోజనాలు అందిస్తామని తెలిపింది. విజయవాడలో దశాబ్దాల నాటి ఇళ్ల పట్టాల సమస్యకు ఏపీ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించింది. పేదల సొంతింటి కలకు భరోసా కల్పించేందుకు రెడీ అయింది. విశాఖలో 28,445 కుటుంబాలకు పట్టాలిచ్చిన తరహాలో ఈనెల 30న విజయవాడలో మరో భారీ కార్యక్రమం చేపట్టనుంది. 24,057 కుటుంబాలకు రూ.9,800 కోట్ల విలువైన భూమిపై క్రమబద్ధీకరణ పట్టాలను సీఎం చంద్రబాబు అందించనున్నారు. ఎన్టీఆర్ హయాంలో ఇచ్చిన పట్టాలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ పేదల సొంతింటి కలను నెరవేర్చనున్నారు. ఇళ్ల పట్టాల పంపిణీతో ఒక్కో కుటుంబానికి సుమారు రూ.40 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు ప్రయోజనం చేకూరనుంది. తమ ఇళ్లకు శాశ్వత హక్కులు కల్పించాలని ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు కోరుతున్నారు. వారి కల సాకారం నేడు సాకారం కానుంది. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలో ఇళ్ల పట్టాల పంపిణీ జరగనుంది. మొత్తం 15 మండలాల్లోని 617 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 29.86 లక్షల చదరపు గజాల స్థలాలపై లబ్ధిదారులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయనుంది.

## ఎన్ఆర్ఐల భూములే టార్గెట్

**విజయవాడ :** కృష్ణా జిల్లా పెనమలూరులో మోసం బయటపడింది. ఎన్ఆర్ఐల భూములే టార్గెట్ చేస్తూ వాటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్న గ్యాంగ్‌ని పోలీసులు అరెస్ట్ చేశారు. మొత్తం ఐదుగురుని అదుపులోకి తీసుకున్నారు. రీసెంట్‌గా విజయవాడ కేదారేశ్వరపేటకు చెందిన బిక్కిన సుబ్బారావుకు సంబంధించిన 800 గజాల భూమిని కొట్టేయడానికి ప్లాన్ చేసుకున్నారు. అయితే ఈ విషయం తెలుసుకున్న సుబ్బారావు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు దర్యాప్తు చేసి ముఠాను అరెస్ట్ చేశారు. ఈ గ్యాంగ్‌లో ఇంకొందరు పరారీలో ఉన్నారని, వారిని అరెస్టు చేసే అవకాశం ఉందని పోలీసులు వెల్లడించారు.కృష్ణా జిల్లా పెనమలూరులో ఘరానా మోసగాళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఔఖీఎల పొలాలను, భూములను టార్గెట్ చేస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. బతికి ఉన్నవారు మరణించినట్టు సర్టిఫికెట్లను సృష్టించి, వారికి నకిలీ వారసులను కూడా సిద్ధం చేసి భూములను కొట్టేయడం వీరి పని. అరెస్టైన వారిలో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలకు చెందిన ఎం.ఆదిరెడ్డి, ఎం.వెంకట రమణ ఫణి కుమార్, సాంబశివ ఉదయ భాస్కర్, శివ ఆంజనేయులు, అమలేశ్వర రావు ఉన్నారని గన్నవరం డీఎస్పీ ధర్మేంద్ర తెలిపారు.విజయవాడ కేదారేశ్వరపేటకు చెందిన బిక్కిన సుబ్బారావు దంపతులకు కానూరులో స్థలం ఉంది. వారి కుమార్తె హిమబిందు అమెరికాలో ఉంటున్నారు. ఈ ఫ్యామిలీ విషయం తెలుసుకున్న నిందితులు వారి 833 గజాల స్థలాన్ని స్వాహా చేసేందుకు ప్లాన్ చేశారు. ఇందులోభాగంగా నిందితులు బాధితుడి డాక్యుమెంట్ జెరాక్స్ కాపీని సంపాదించి బతికున్న సుబ్బారావు దంపతులు చనిపోయినట్టు ఫేక్ డెత్ సర్టిఫికెట్‌ను క్రియేట్ చేశారు. అమెరికాలో ఉన్న అసలు కుమార్తె స్థానంలో ప్రకాశం జిల్లాకు చెందిన మరో మహిళను తీసుకొచ్చి ఆమె పేరుతోనే నకిలీ కుటుంబ సభ్యుల సర్టిఫికెట్‌ను క్రియేట్ చేశారు. దాంతో ఆదిరెడ్డి పేరుతో జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ చేయించారు. అనంతరం ఆదిరెడ్డి తన గ్యాంగ్‌లోని మరో వ్యక్తికి ఈ స్థలాన్ని రిజిస్టర్ చేశారు. అయితే ఇక్కడే నిందితులకు ఊహించని ట్విస్ట్ ఎదురైంది. ఆ స్థలాన్ని ఓ వ్యక్తికి అమ్మేందుకు ప్రయత్నించగా అతను స్థలం పూర్వాపరాలను తెలుసుకున్నారు. దీంతో ఆ భూమి అసలు యజమాని బతికే ఉన్నట్టు తెలిసిపోయింది. తన భూమిపై అక్రమ లావాదేవీలు జరుగుతున్న తెలుసుకున్న అసలు ఓనర్ సుబ్బారావు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ఈ దొంగ వ్యవహారాన్ని మొత్తం బయటకు తీశారుఈ గ్యాంగ్‌లో ఇంకొందరు పరారీలో ఉన్నారని, వారిని అరెస్టు చేసే అవకాశం ఉందని పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా విదేశాల్లో ఉన్నవాళ్లు తమ భూముల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వాటికి సంబంధించిన ధ్రువపత్రాలను ఎవరికీ ఇవ్వొద్దని సూచించారు. దూరంగా ఉన్న తమ భూములను పర్యవేక్షించాలని సలహా ఇచ్చారు.

## వైసీపీకీ గడ్డుకాలం - రాజీనామాల పర్వం

**విజయనగరం :** స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట వైసీపీకి వరస దెబ్బలు తగులుతున్నాయి. ఆ పార్టీలో రాజీనామాల పర్వం కొనసాగుతోంది. తాజాగా వైసీపీ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సొంత నియోజకవర్గమైన చీపురుపల్లిలో మెరకముడిదాం వైసీపీ మండల అధ్యక్షుడుతో పాటు.. 13 గ్రామాలకు చెందిన పలువురు మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ముఖ్య నేతలు పార్టీని వీడారు. పైగా వీరంతా చిన్న శ్రీను అడుగుజాడల్లోనే నడుస్తామని చెప్పారు. త్వరలోనే వారంతా తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వరస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఈ మధ్య కాలంలో చాలామంది నేతలు ఆ పార్టీ నుంచి దూరమవుతున్నారు.

## డ్రగ్స్ నిర్మూలనపై కళాకారుల ఆటపాటలతో అవగాహన



**జన్నారం,సెప్టెంబర్28(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా సమాచార పౌర సంబంధాలశాఖ ఆధ్వర్యంలో,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, డీపీఆర్ఓ పర్యవేక్షణలో సోమవారం జన్నారం మండల కేంద్రంలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం ఆటపాటలు,సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించింది.ముఖ్యంగా "డ్రగ్స్ మాదక ద్రవ్య నిర్మూలన--1000 రోజుల్లో" కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు.అలాగే ప్రస్తుతం సీజన్‌లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కళాకారులు తమ ప్రదర్శనల ద్వారా వివరించారు.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి,సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు చేరేలా ప్రజా పాలన కొనసాగుతోందని కళాకారులు ఆటపాటల ద్వారా వివరించారు. మధ్యవర్తులు,దళారుల ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలు ప్రజల గడపగడపకు చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు కార్యక్రమంలో వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ముల్కల్ల మురళి, లావుడ్యా రమేష్,మామిండ్ల లచ్చన్న,వెల్తూరు పోశం, గొడిసెల కృష్ణ,మిట్టపల్లి సంధ్య,చేగొండ నిరోష, తస్లీమా,కుదాది సోమశేఖర్,కొప్పర్తి సురేందర్, నాగలక్ష్మి శ్రీనివాస్తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కామారెడ్డిలో ట్రాఫిక్ సమస్య..




**కామారెడ్డి,సెప్టెంబర్28(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రధాన ప్రాంతాల్లో ట్రాఫిక్ జటిలంగా మారుతుంది.వాహనాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న అందుకు అనుగుణంగా రోడ్లు విస్తరించకపోవడంతో తరచూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి.దీనికి తోడు అక్రమానాలు పార్కింగ్ సమస్య కారణంగా వాహనాల రాకపోకలకు నియంత్రించడం కష్టమవుతుంది.రోడ్లపైకి రావాలంటే నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు.అక్రమానాలు ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవుతుంది.ఉదయం సాయంత్రం వేళ వాహనాల రాకపోకలకు అవస్థలు తప్పేట్లేయటం లేదు.పురపాలక సంస్థ ట్రాఫిక్ పోలీసుల మధ్య సమన్వయం కొరవడి సిగ్నల్ వ్యవస్థ అమలు కావట్లేదు ప్రధాన రహదారి రోడ్లపైనే కాలిబాటలను ఆక్రమించి దుకాణాలు పెట్టడంతో సమస్య తలెత్తుతుంది.పార్కింగ్ సైతం స్థలం లేకపోవడంతో వాహనాన్ని రోడ్లపైనే నిలిపివేస్తున్నారు.దీనికి తోడు పట్టణ ప్రధాన రహదారిలో ఫుట్పాత్తులు ప్రధాన కాలువలు ఆక్రమణ చేసి దుకాణాలు ఏర్పాటు చేయడంతో దారి ఇరుకుగా మారి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.సిరిసిల్ల రోడ్డులో నాలాల నాక్రమించి వెల్డింగ్ షాపులు పెట్టి వ్యాపారం కొనసాగిస్తున్నారు.మున్సిపల్ అధికారులు ఒకసారి పూర్తిస్థాయిలో పరిశీలిస్తే పరిస్థితి స్పష్టమయ్యే అవకాశం ఉందని ప్రజలు కోరుతున్నారు

## రామ్ తాళ్లూరిని సన్మానం చేసిన కోటిపల్లి వెంకట సాయి ప్రసాద్..



**కామారెడ్డి,సెప్టెంబర్28(సూర్యరేఖ)** వ్యాపారవేత్త, ప్రముఖ చలనచిత్ర నిర్మాత ,జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తెలుగు చలన చిత్రానికి నిర్మాత )నేనంటే గౌరవమర్యాదలు చూపించే మంచి స్వభావి,మృదుమధురమైన శ్రీరామ్ తాళ్లూరి స్వగృహంలో కోటిపల్లి వెంకటసాయిప్రసాద్ సన్మాని ంచారు. జనసేన పార్టీ అధినేత శ్రీపవన్ కళ్యాణ్,పార్టీ అధిష్టానానికి,పార్టీ శ్రేణులకు సంధానకర్తగా అందుబాటులో ఉంటూ పార్టీ పురోభివృద్ధికి తోడ్పడతా రని ఆశిస్తూ (శ్రీరామ్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వెంటనే ప్రజాక్షేత్రంలో వుంటూ పార్టీ బలోపేతానికి ఎంతో శ్రమించి,కృషి చేస్తున్నారు.ప్రజలు నాయకుల చేరికలతో శ్రీరామ్ సారధ్యంలో పార్టీ బలోపేతానికి కృషి జరుగుతోంది.పార్టీకి పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటున్నారు.వారు ఆరోగ్యంగా జీవించాలని,ఉత్సాహంగా సిరి సంపదలుతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామిని కోరుకుంటూ వారి ఇష్ట దైవాన్ని ప్రార్ధిస్తున్నాను సర్వేజనా సుఖినోభవంతు కోటిపల్లి వెంకట సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713